NIHIL OBSTAT

Very Rev. D. GRASSI

IMPRIMATUR

+ D. VISMARA

BISHOP OF HYDERABAD (Dn.)

# అవతారిక.

చదువరులారా! ఈజూలియాను నాటకమును 1913 సం॥ రచియించి ప్రచురించితిని. వెంటనే ప్రతులన్నియు నెగిరిపోవుటచే కథోలికులోకమంతయును దాని నామోదించినట్లు కనబడి యిప్పుడు దీనిని గొన్ని సంస్కరణములతోఁ (బంధువుల) యభిప్రాయము ననుసరించి దీనిని బ్రచురించితిని. కావున దీనియందలి లోపములఁ జేరు వకుండ నేక కర్తానాటకమున కానందింపవలయునని ప్రార్థించుచున్నాను.

వెలమకన్న,
3—12—31.

ఇట్లు బుధజనవిధేయుడు,
గంజి బాలశౌరిరెడ్డి.

# ఈనాటకమున వచ్చు ముఖ్యపాత్రలు

పురుషులు.

1 సూత్రధారుఁడు
2 జయంతుఁడు
3 సుగుణాఢ్యుఁడు (జూలియానుని తండ్రి)
4 ఉపాధ్యాయుఁడు
5 శ్రీ జేసునాథుఁడు
6 నాజరానుఁడు (బాలిసమ్మ తండ్రి)
7 అగడువిగడ శాస్త్రులు } జూలియానుని వివాహమును
8 సుభాక్రాంప } ప్రకటించినవారు
9 భానమతి (జూలియానుని సుగుణముల వర్ణించువాఁడు)
10 మేశాల్యసుఁడు (సిరియాదేశపు రాజప్రతినిధి)
11 దియోన్సాయార్కు ([illegible])
12 జూలియానుఁడు (కథానాయకుఁడు)
13 కెల్లసుఁడు (మేశాల్యసుని కుమారుఁడు)

స్త్రీలు.

1 సాలెం (జూలియానుని తల్లి)
2 సుశీల (బాలిసమ్మ తల్లి)
3 బాలిసమ్మ (కథానాయకి)
4 రాణి (మేశాల్యసుని భార్య)



# శ్రీ జూలియాను నాటకము.

(సూత్రధారు ప్రవేశము)

ఇష్టదేవతా ప్రార్థన.

శ్రీసర్వేశు నమేయు నాద్యు నెదమున్ • సేవించి తత్పుత్రుఁడౌ
జేసున్నాత్మ నుతించి యాస్పిరితుకై • జేయొగ్గి మర్యాంబ నెం
తో సమ్మోదమునన్ భజించి సుజన • స్తోమంబులెక్కింప నే
నీ సన్నాటక సృష్టిఁ జేసెద మనం • బింపొంద మోక్షార్థినై॥

నాంది ప్రస్తావన.

గీ॥ ప్రాణికోటుల నెల్లఁ • బాత్రములఁ జేసి
జగమనెడి మహారంగ దే • శంబునందు
నావలెనె నాటకంబుల • నడుపునట్టి
సూత్రధారుండు మిముఁ బ్రోచు • శుభములొసఁగి॥

(నాద్యంతము సూత్రధారుఁడు తెరవంకఁ జూచి)

జయంతా! ఒకసారి యిటు రాఁగలవా?

**జయంతుఁడు**—ఇదిగో వచ్చియున్నాను. నేనేమి సేయవలసియున్నది?

**సూత్ర**—నేఁడు వీరిని మనమేమో వినోదపెట్టుదమను యాశచేత మన నాటకశాలకు విజయముచేసి వీరందరు మనవంక నెట్లు చూచుచున్నారో చూడు. కావున మనమీరాత్రి యపూర్వమైన నొక నాటకమునుఁ బ్రదర్శించి పురజనులందరిని సంతోషపెట్టవలెను.

**జయ**—సరి! సరి!! చక్కఁగాఁ జెప్పితిరి. నాటక ప్రయోగమునందు బాలురమైన మనమెక్కడ? స్తనశల్య పరీక్షఁ జేసెడి యీమహాసభ్యుల హృదయరంజనమెక్కడ! ఈ మహాసభ నలంకరింప నెంతటి శక్తిమంతులు కావలెను?

సూత్ర—నైసర్గిక సుగుణ సంపన్నులయిన వీరికడ మన మెంతమా త్రము భయపడవలసినంత పనిలేదు. ఆటపాటలయందు మన యొద్ద నెన్నిలోపములున్నను; గుణగ్రహణపరీణులగు వీరు మన యందలి వాత్సల్యాధిక్యతచేత మన గుణలేశములే మెచ్చి సంత సింతురు సుమా? అట్లుగాక వేరొకవేళ మనలోపము జూపినను మనకది శ్రేయస్కరమగును.

జయ—చిత్తము సకలశాస్త్రపండిత శ్రేష్ఠులయిన మీరుండ మా కేమిభయము? నాటక నిర్దేశ మొనరింపుఁడు.

సూత్ర—ఈ సభాసదు లానంద మొందుటకై శ్రీ జూలియనుని నాటకమును బ్రదర్శింతము.

జయ—అందలి విషయము లెవ్వి?

సూత్ర—ఎరుంగవా?

గీ॥ సుగుణు జేసుని భక్తుఁడై • జూలియానుఁ
జూచి యోర్వక • జంపింప సారదినెంచి
చేడెఁ బుత్రునిఁ గోల్పోయి • చెడడె వేగ
ధరణిలోవల మేశ్యాసు • ధాత్రిధవుఁడు॥

జయ—మేశ్యాసుడనఁగా జేసునాథుఁడుగదా! అతనికిఁ బుత్రులు గలరా?

సూత్ర—ఏమీ! ఇది నీబుద్ధిప్రమాదమా లేక పరిహాసమా?

సీ॥ వసుధలో శ్రీబవర్ • వంశాబ్ధిచంద్రుడై
భక్తిమించిన యను • రక్తుఁడెవరు?
శ్రీజేసు వ్రతమునుఁ • జేబట్టిసద్గురు
పట్టంబు నొందిన • భవ్యుఁడెవరు?
సకల శిష్యులనెల్ల • సమభావ మునఁజూచి
యాదరించినయట్టి • యార్యుఁ డెవరు?
క్రమము దప్పక విధులఁ • గాపాడిదైవాను
గ్రహము నొందినయట్టి • ఘనుఁడుయెవరు?

గీ॥ ధరణి శ్రీరెంటచింత • ల పురిని దేవ
తాలయమున విచారణ • కర్తృడగుచు
శ్వేతకీర్తినిఁ గాంచిన • శ్రేష్ఠులెవరు?
అట్టి యజ్ఞాశి స్వామి • నెయ్యమున గోర॥

గీ॥ గంజి వంశాబ్ధి చంద్రుఁడై • ఘనతఁ గాంచు
బాల శౌరెడ్డి సత్కవి • భాసమాన
నాటకంబుగ రచియింప • నవ్యముగను
మనము పఠన మొనర్చుట • మఱచినావ॥

జయం—ఇస్సీ! ఆకథ నిప్పుఁడు గ్రాహ్యమైనది కాని యిది నవీన నాటకమగుటచేత రంగస్థలమున రక్తిగట్టింపఁగలమా యని నా మనమున సందియము గలుగుచున్నది.

సూత్ర—ఇంద లివిషయమై నీవు సందేహించుట సమంజసము గాదు. ఈ నాటకము నవీనమగుటచే రసభంగమగు నేమోయను భీతిచేఁ బాత్రములన్నియుభయభక్తులతోనటించి రసపోషణగావించును. జయంతా! మనమిట్లు కాలయాపనము జేయుటచే సుగుణాఢ్య ప్రభువరేణ్యుఁడు కొలువుదీరినట్లున్నది. నీవు త్వరఁగా వెళ్ళి తక్కువ విషయములఁ జక్కపరచుము.

జయం—ఇదిగో వెళ్ళుచున్నాను. (నిష్క్రమించుట)

సూత్రధారుఁడు—సభాసదులారా! శ్రీసుగుణాఢ్యప్రభువుగారు జూలియానునిఁ బాఠశాలకు నేఁడు బంపుచున్నారు. అక్కడ నేను లేని కార్యమొక్కటి కొనసాగదు. కావున నేను వెళ్ళవలసిన యవసర మున్నది కావున వెళ్లుచున్నాను. మన్నించుఁడు.

# శ్రీ జూలియానునాటకము.

## ప్రథమాంకము.

### మొదటిరంగము.

(సుగుణాఢ్యుఁడు ప్రవేశించుట.)

సుగుణాఢ్యుఁడు—నాసుకుమారుఁడైన జూలియానునిఁ దగినయుపాధ్యాయులవారికి నొప్పగించి విద్యాభ్యాసము జేయించుట యవసరమైయున్నది. ఇందువిషయమై యాలోచింప వర్తమానము నా జీవితేశ్వరి కనిపియుంటిని. ఆమె త్వరఁగా రాఁగలదు.

సుశీల—(ప్రవేశించి)

కం॥ వందనము ప్రాణనాయక
వందనములు నీకు నూరు ♦ వైభవతిలకా
వందనము సత్యపాలక
వందన మర్పింతుసుజన వందితమీాకున్ ॥

జీవితేశ్వరా! నన్ను తమసన్నిధికి విచ్చేయఁ మన్న ముచ్చటలేమో నచ్చుపరుచుము.

సుగుణ—

చం॥ వినుము సుశీల! పుత్రునకు ♦ విద్య లభింపఁగఁ జేయ వేడుకల్
మనమునఁ దోఁచెఁగాన ముద ♦ మందగ నీమది నేమియున్నదో
కనియొక పండితాగ్రణునిఁ ♦ గాంచియు మేలుగ జూలియానునిన్,
ఘనతర నీతిపారగునిఁ ♦ గా నొనరింతు శుభంబుమీారగన్ ॥

మన కుమారునకు బండితశ్రేష్ఠునివల్ల విద్యాభ్యాసము జేయింపఁ దలంచితిని నీ యభిప్రాయమేమి?

సుశీల—

కం॥ మీకే యిష్టము గలదో
నాకు న్నదె కోర్కె ప్రాడమె • నయగుణ తిలకా
మీ కృపకుఁ బాత్రురాలను
చేకొని పుత్రునకు విద్యఁ • జెప్పింపుడిఁకన్॥

ప్రాణనాయకా! మీయభిప్రాయమునకు వ్యతిరేకమేమున్నది. మీమనస్సు కుదిరిన యుపాధ్యాయులవారిని రప్పించి కుమార రత్నము నొప్పగించుము.

సుగుణ—మంచిది సేవకా! మన పురమునఁగల సరసంభొట్లు శాస్త్ర్లను బిలుచుకొనిరమ్ము.

సేవకు—చిత్తము (అని నిష్క్రమించి సరసంభొట్లు శాస్త్ర్లనుబిలుచుకొని వచ్చుట)

సరసంభొట్లు—(ప్రవేశించుట)

సుగుణ—శాస్త్ర్లవారా! నమస్కారములు. ఈయాసనమున వేంచేయుఁడు.

సరస—శుభమగుగాక. (ఆసనాసీనుఁడై) ప్రభువర్యా! నన్ను మీ సన్నిధానమునకుఁ బిలిపించిన విషయము తెలిగించి నన్ను సంతృప్తిఁ జేయుఁడు.

సుగుణ—

కం॥ గురువర మీకృపఁ జెలఁగగ
బరువడి నాముద్దు సుతుని • పసలు వెలుంగన్
వరవిద్యా నిపుణునిగా
సరగునఁ జదివింపుమయ్య • సభికులు మెచ్చన్॥

సరస—చిత్తము. మీసుకుమారుని సకలవిద్యా సంపన్నునిఁగావించి మీ బహుమతులకుఁ బాత్రుఁడ నయ్యెదను.

సుగుణ—మంచిది.

సుశీల—గురువర్యా!

ఉ॥ ఎన్ని తపంబులో సలిపి • యీసుకుమారునిఁ గాంచినాఁడ మీ
పిన్నఁడు సేయు లోపములు • పేర్కొన కెట్లొ దయారసంబుతో
డన్నఁగ నన్ని విద్యలను • దీర్చియుఁ గీర్తి వెలుంగఁ జేయవే
సన్నుతిఁ జేయుదుర్ విబుధ • సత్త్వవిభూషణ శిష్యపోషణా॥

పండితశ్రేష్ఠా! మాకు లేక లేక నీ యొక్క కుమారుఁడే జనించె గా
వున వానిఁ గొట్టకఁ దిట్టకఁ గన్నుల బెదరించి విద్యాభ్యాస మొ
నరించుఁడు.

సరస—మంచిది. మీ యిష్టము ననుసరించెదఁ జింతింపకుఁడు.

(అందరు నిష్క్రమింతురు)

రెండవ రంగము.

(మేశ్యా సుకుమారుఁడు, శెల్వసుఁడు, మంత్రి కుమారుఁడు ప్రవేశము)

శెల్వసుఁడు—మిత్రమా! జూలియానుఁడు సకల శాస్త్రములయం
దు తీర్ణత గాంచినందుల కానందించుచున్నాను.

మంత్రి కు—అవస్య మానందింప వలసియున్నది. పసిడికి పరిమళ
మబ్బినట్లు పాండిత్యమునకుఁ దగిన సుగుణము లతనియం దపార
ముగానున్నవి. అతని సాంగత్య మనుకరిణీయము కాని, ఇంత
లోపల నతఁడు దూరమగుటవల్ల చింతింపవలసియున్నది.

శెల్వసుఁడు—అవును, మన ఉపాధ్యాయుల వారెప్పుడు జూలియానుని
శ్లాఘించుచుందురు. ఈ చిఱుత ప్రాయమున నీతనికీ సుగుణగణో
విలాసము లమరుట యాశ్చర్యము.

మంత్రి కు—జూలియానుని బుద్ధి విశేషముల నవలోకింప నతఁడు
ప్రపంచమునే త్యజించినట్లు కనుబడుచున్నది.

శెల్వసుఁడు—కనుబడుట యేమి? నిశ్చయముగా నతఁడు ప్రపంచసౌఖ్య
ములఁ దృణప్రాయముగా నెంచి యోగమార్గమభ్యాసమొనర్చెను.

మంత్రి కు—నెయ్యమా! అతఁడు ఈలేతప్రాయమున నిట్టి యుత్కృష్ట
ధర్మముల గ్రహించి యోగమార్గ మభ్యసించినందులకై యతి
శయింపవలసియున్నది.

శెల్వ—ఇందులో నతిశయ మేమున్నది. అతఁడు కేవలము దైవ హాంశ సంభూతుఁడు.

జూలి—(ప్రవేశించి) మిత్ర సత్తములారా! నమస్కారములు.

శెల్వాసు—స్నేహితుని కభివందనము లాచరించుచున్నాము.

జూలి—హితులారా! నావిద్య సమాప్తమైనది. ఇంటికి వెళ్ళుచున్నాను.

శెల్వాసు—

కం॥ దొరకుకునె నిను బోలెడు హితు
డొరుడొక డిలపైనఁజూడ • యుజ్వలకార
మరువకుము మమ్ము నీ యెడ
స్థిరముగ నీ స్నేహమెప్పుఁడు • స్నేహింతు మిలన్॥

జూలి— ప్రభువర్యా! మీస్నేహము నాకవశ్యము గావలె.

మంత్రి కు—మిత్రమా! నీవంటిసుగుణగణోపేతుఁడును, నీవంటి దైవ భక్తుఁడును, నీవంటి విరాగ యోగాభ్యాసుఁడును నాబోటివారికి లభ్యమగునా! దైవానుగ్రహమున సంభవించినదిగాని యది స్థిర ముగా నెలకొననందులకై నామనస్సున కారాటము జనించినది.

జూలి—మిత్రమా! నేను మీశ్లాఘమున కపాత్రుఁడను. నన్ను కనిక రించుఁడు. నాకు సెలవొసంగుఁడు.

శెల్వాసుఁడు—మంచిది, దైవానుగ్రహము స్థిరముగా నీపై నెలకొని యుండునుగాక. (అందరు నిష్క్రమించుదురు).

మూడవ రంగము.

సుగుణాఢ్యుఁడు, సుశీల ప్రవేశము.

సుశీల—

చం॥ వినుమికఁ ప్రాణనాథ మది • వేడుకలూరఁగ జూలియానుడే
ఘనతర నీతిశాస్త్రములఁ • గాంచెనొ చూచినవారు కారు యౌ
వన దశమూరె; వానికి వి • వాహ ప్రయత్నము లేమిలేవు; యే
మని శలవిచ్చినారు సుకు • మారుని విద్దెలఁగాంచ వేడెదన్॥

ప్రియమా! మన ముద్దుల పుత్రుఁడగు జూలియానునికి విద్యా భ్యాసమునకై వేదమూర్తులగు సరసంభొట్లు శాస్త్రుల్ల సదనమున

కనిపి దశవర్షములయ్యెను. ఇంతవఱకు వానిశాస్త్రముల బరిశీలిఁచినవారు కారు. కారణమేమి?

సుగుణా—

కం॥ సుందరి! నీమది నలరఁగ
నందముచే మించుసుతుని • నతికోరికతో
బొందుగ రప్పించియు నా
నందముతోఁ బెండ్లిసేతు • నాహాయనగఁ॥

జీవితేశ్వరి! మన సుకుమారు నిప్పుడే నిచటికి రప్పించి సకలశాస్త్రములఁ బరీక్షఁజేసి యతనికి వివాహము నొనర్చెద కావున సంతసింపుము. (తలనెత్తిచూచి) అదిగో! జూలియాను డరుదెంచుచున్నాఁడు.

జూలి—(ప్రవేశించి) జననీ! జనకులారా! నమస్కారములు. (అని కౌగలించుకొనుట)

సుగుణా—మనోవాంఛాఫల సిద్ధిరస్తు. (అని ముద్దుబెట్టుకొనుట)

ఉ॥ ముద్దుకుమార నీవరిగి • మోదముతో గురుచెంతఁజేరి బల్
యొద్దిక నేర్చియున్న కథ • లొప్పుగఁ బల్కుము కొల్వులోన నా
బుద్ధియుదీరు, లోకమునఁ • బూర్తిగ కీర్తిఘటించు నావలఁ
పెద్దలుమెచ్చునట్లుగను• పెండ్లియొనర్చెద సంతసింపుమీ॥

జూలి—నాయనా!

చం॥ చదివితి పంచకావ్యములు•శాస్త్రపురాణ విలాసగ్రంథముల్
చదివితి నీతిమార్గములు•చక్రనియర్థము లన్ని యెన్నియో
చదివితి ధర్మవర్తనలు • చందములాదిగ లక్షణంబులన్
జదివితి నాటకంబులను • సాధువరా! గురునాజ్ఞమీరకఁ॥

(అని కొన్ని శ్లోకములఁజదివి టీక తాత్పర్యముతో వక్కాణింపగా తలిదండ్రులు సంతసించుట, సుశీల వెళ్ళుట.)

సుగు—కుమారా! నీ శాస్త్రములందలి శ్లోకము నాకర్ణించుటచే పరమానంద భరితుఁడనైతిని. జగద్రక్షకుండును, కరుణాసముద్రుండునైన జేసునాథుండు నీ కిష్టసిద్ధులొసంగుగాక.

ఉ॥ బాలక! సత్యమార్గ! మన • పాలకుడై మరియాంబపుత్రుఁడై
చాలఁగ బోధజేసి ధర • సాధులపాపులఁ బ్రోవకర్తుఁడై
వీలుగ దివ్యరూపమున • వెల్గిన జేసువు యెల్లకాలముణ్
మేలొనఁగుణ్ శుభంబలర • మిక్కిలి తెల్విపఠించులాగునణ్॥

జూలి—చిత్తము మీ ఆశీర్వాదఫలము నా కందునుగాక.

సు:గు—

ఉ॥ ఔర సుపుత్ర! నీకిపుడు • యౌవన తేజమలంకరించె నీ
ధారుణీయందు నొక్కగరి • తణ్ వరియింపుము, పెక్కువేడుకణ్
మీరఁగఁ బెండ్లిఁజేసెదను • మిక్కిలివైభవ మెచ్చునట్లు, నీ
కోరిక దెల్పవయ్య మన • కొల్వునఁ బెద్దలు సంతసింపగణ్.

జూలీ—(తనలో) మానాయన యభిప్రాయమునకు నాయభిప్రాయము కేవలము విరుద్ధముగా నున్నది. నేను యోగాభ్యాసినై లోక సౌఖ్యములఁ ద్యజించితిని. ఇప్పుడేమిచేయవలెను. (ప్రకాశముగా)

మ॥ జనకా! నాకు వివాహమేల; నిలలో • సంసారనిర్మగ్నులై
ఘనమోహాబ్ధి మునింగియెప్డు జవలో • గర్వాంధదుశ్శీలురై
చని రౌద్రాగ్నిని జేరి కాలయముడుణ్ • శాశింపగా మంచిదే
ననఘా యోచన జేయుమయ్య మనకే • యాయాసమార్గంబిదా॥

నాయనా! మన దేహములు బుద్బుదప్రతిమంబులు, అలంకారములు, భిత్తిచిత్రింబులు, దారాపుత్రాదు లాస్మశానగమనులేగాని యాపై వచ్చువారు కారు. ఇట్టిసారహీనంబైన సంసారకూపంబునఁ జిక్కి యక్షయంబైన నాత్మకును పరిశుద్ధమైన దేహమున కపారతరమైన మలినము జేకూర్చి నరకసాగరమున ద్రోచి శ్రమలనుభవించుట మనకు సమంజసముగాదు. అట్లయ్యును తమరు దూరమాలోచింపక నన్ను వివాహమాడమంటిరి. నాకదియేసందేహము.

సుగు—

కం॥ తగునా! యిటుబల్కుట మే
లగునా! బాల్యుండవగుచు • లౌకికమువిడన్

దగునా? యిది నీకెవ్వరుఁ
దగునని బోధించినారో • తెడయక జెపుమా!

జూలి— నాయనా! మీరాగ్రహించుట సమంజసముగాదు. నాకు సకలశాస్త్రములు బోధించుటయగాక శ్రీజేసునాధుండుసుమార్గ కను లోకమునఁ జూపించిరి.

కీర్తన.

సుగుణాఢ్యుఁడు—

ఏరా కుమారకా - ఏమిజెప్పెదరా
క్రూరుఁడవై యిట్లు కూయుచున్నావే॥ ఏర॥

1. ధీరుఁడవై తలిదండ్రుల యాజ్ఞ
మీరి నడచుట నీకు మేలగునె పుత్రా॥ ఏ॥

2. సాటివారిలో నగు -బాటుఁ జేసితివే
నేటి కసహ్యంబు - నీవలనఁగలిగె॥ ఏరా॥

కుమారా! మాకు నీవొక్క-కుమారుండవై విరక్తివహించుట మంచిదికాదు. నాయభిప్రాయము నంగీకరించి వివాహము గావించుకొని మనవంశమును నెలకొల్పుము.

జూలియాను—

కీర్తన.

చలమదేటికి-నే-సాధుఁడ నీపుత్రుఁడనిఁక॥ చల॥

1 చలమదేల జేసునాధ-స్వామి సత్యమార్గమందు
నిలచి యోగమార్గమంది నిపుణత్వమునొందినాడ॥ చల॥

2 మాయలోకసౌఖ్యములను మరచి మానసమున నేను
న్యాయమైనముక్తిపథము నయముగఁ జేకొంటితండ్రి॥ చల॥

3 సారహీనమైన సం-సారములో జిక్కు-వడిన్
భారమగును పాపభరము నరక మెదురుచూచు తండ్రి॥ చల॥

సుగు—

ఉ॥ ఏల కుమార నీపలుకు • లేమనివిందు విచిత్రమయ్యె నా
శీలము వంశవర్తనము • చిక్కు-లటంచు విరక్తిమార్గమున్

మేలుగఁ బూనఁ జూచెదవు • మెత్తురె లోకులు ధీరవాచు నీ
బేలతనంబు మానుమిక • బెండ్లినొనర్చెద సంతసింపుమీ॥

ఇందున కనుకూలించుము. నన్ను సంతోష పెట్టుము.

జూలి—

చం॥ మనవి సుధీరవర్య! యను • మానమికేల మనంబు లోకమున్
జొనపక యోగమార్గమున • జొన్పి విరక్తుడనై సదా మదీ
వినయమెలర్ప జేసువును • వేడుమ భక్తుల చేరునట్టుగా
ఘనతప్రతిజ్ఞఁ చేసితిని • గావున నైచుము కోర్కె నిత్తరిన్.

కావున మీరు నాయందు కనికరించి నా ప్రతిజ్ఞా భంగము గాకుండ కాపాడుడు.

సుగుణ—

కం॥ ఒక్క కుమారుఁడవయ్యును
జిక్కులఁ బెట్టంగ నీకుఁ • జెల్లునె చెపుమా
దిక్కెవరు వంశ మూలము
చక్కఁగ ధర నిల్పనయ్య • సరస విచారా॥

నాయనా! మన వంశమునకు నాధారంబు నీవే కావున నీ జిక్కులఁద్యజించి నా మనవి నంగీకరించుము. వివాహమును జేసికొనిన మన వంశమును పుడమిపై యాచంద్ర తారార్కస్థాయిగా నెలకొల్పుము.

జూలి—

ఉ॥ ఏలాకొ వంశవృద్ధి మరి • యేలాకొ సంపదలిష్ట భోగముల్
ఏలాకొ హర్మ్య సౌధము లి • వేలాకొ భామినులిట్టి సంతతుల్
ఏలాకొ బంధువర్గము లి • వెంచగ నస్థిరమాటఁ జూడమే
చాలివి; యిచ్ఛగింపకుము • చక్కనిమార్గము నాశ్రయింపుమీ॥

కావున తమరు యస్థిర సుఖ సౌఖ్యముల కాశింపక ముక్తిఁ జేరు నుపాయము నాలోచింపుము.

సుశీల—(ప్రవేశించుట) జీవితేశ్వరా! మన సుకుమారునితో గలహించు చున్నావేమి?

సుగుణ—సఖీ!

ఉ॥ చూచితె వీని పల్కులతి • చోద్యములేవిధి నంకురించెనో
దాచిన లాభమేమి విను • దారసుతాదులు సర్వబాంధవం
బే గి విలేదటంచుఁ దన • పెండిలి నొల్లనటంచు రాఘిగా
యోచనఁ బూనినాఁడు; మన • సొప్పదునాకిఁక వీనితత్వముల్।

ఇఁక నీ యిష్ట ప్రకారము నీ కుమారుని సాధించుకొనుము. నాకేమియుఁ దెలియదు. (అని నిష్క్రమించుట)

సుశీల—కుమారా!

చం॥ జనకున కేమి చెప్పితివి • జాలిమునింగియు నున్నవాఁడు; యే
పనిఁ తలపెట్టితో వ్యసన • భావముజూపె; నిదేంకర్రి నీ
వినయము నమ్మియుండఁగడు • వెఱ్ఱితనాలు మనంబు పూనుటల్
చనునె; యదెట్టిమార్గమిఁక • సారపుబుద్ధి వచింపు మిత్తరిఁ॥

ఉ॥ బాలుఁడవై ముదంబలర • బల్కులు తండ్రియు మెచ్చునట్లుగా
లాలనతోడఁ దెల్పక వి • లాసముమాని విరక్తి మార్గముఁ
జాలగఁబల్కి సంతసము • జంపితివోర కుమార నీవిటుల్
బోలున తల్లి దండ్రులకు • బుద్ధులు జెప్పెద వెంతవాడవో॥

తల్లి దండ్రుల సన్మానింపవలెనని యధ్యాపకులు బోధించిన హితోపదేశమును నేమి చేసితివి. సర్వేశ్వరు డానతిచ్చిన వేదకల్పనఁ తృణీకరించి యెంత వైరాగ్యము సంపాదించినను నేమి ప్రయోజనము?

జూలియా—అమ్మా!

ఉ॥ తల్లినిఁ దండ్రినిం గురువొ • దైవమొయంచున మాతునమ్మ; నే
కల్ల లెరుంగనమ్మ; పర • గాథలుమాని చరింతునమ్మ; నీ
వల్లభు నాజ్ఞమీరఁ బసి • వాడఁగదమ్మ; పరేశు జేసునా
యుల్లమునందునమ్మికొని • యుంటిఁగదమ్మ నమస్కరించెదఁ॥

గీ॥ మనవి వినవమ్మ సంసార • మాయలెల్ల
జిక్కులనిఁదోఁచి నెమ్మది • జేసు గురుని
సేవఁ జేయుచు సత్కీర్తిఁ • జెలఁగి భువిని
భక్తిగతి నుండఁగాఁ • బట్టు పట్టిదమ్మ॥

ఇంతకుఁ దప్ప మానాయనగారితో నధిక ప్రసంగము లేమి యుఁ జేసియుండలేదు. నాకు వివాహముపై నిచ్ఛ నిశ్చయంబుగా లేదు.

సుశీల—

కం॥ తలిదండ్రుల నిరసించుట
వలదుర; సంసారమార్గ • వైఖరితోడన్
జెలఁగియు మనవంశంబును
నిలుపర; మరుమాటలాడ • నేల కుమారా॥

పుత్రికా ! నీ జననీ జనకులగు మమ్ము నిరసించి దుఃఖార్తుల జేయుట సమంజసముగాదు. సర్వేశ్వరుని చతుర్థాజ్ఞఁ దృణీకరించుట నీకు శ్రేయస్కరముగాదు. నా మనవి నంగీకరించి నీవైరాగ్యమును ద్యజించి యొకసుందరిని నీడందమలర వివాహమాడి సంతానమంది మనవంశమును ప్రపంచమున వ్యాపింపఁజేయుము.

జూలి—(తనలో) ఏమిచేయవలెను? ముందుకుఁబోతే భావి, వెనుకకుఁబోతే చెఱువనురీతి నాజీవితము పరిణమించినది. సర్వేశ్వరుఁడానతిచ్చిన నాలుగవ కల్పన తలిదండ్రుల సన్మానింపవలెనని బోధించుచున్నది. పరలోకమునుండి భూలోకమున కవతరించిన శ్రీ జేసునాథుండు "సమస్తమును ద్యజించి నన్ను వెంబడించువాఁడు ధన్యుఁడని యుపదేశించియున్నారు. శ్రీ జేసునాథుని హితోపదేశము ననుసరించి వైరాగ్యము వహించి యందు నిలకడగా నుండెదనని వాగ్దత్తమిచ్చితిని. ఇప్పుడు నా ప్రతిజ్ఞాభంగమెట్లుగావింతును? అయితే నాలుగవ కట్టడ మీరవచ్చునా? ఇది సందిగ్ధముగానున్నది. నాజననికి సదుత్తర మియ్యజాలకున్నాను. నా అంతరాత్మ నన్నాడించుచున్నది కావున నిందు విషయమై శ్రీ జేసునాథునిఁ బ్రార్థించి యతనినిఁ బ్రసన్నునిఁ గావించుకొని శ్రీ వారి చిత్తానుసారము వర్తించెద. (ప్రకాశముగా)

ఉ॥ ఎందునఁ జింతఁజెందఁ; దర • ళేక్షణ నీమదికోర్కెదీర నీ
పొందిక నేడురోజులకుఁ • బొల్పుగ దేవునిన్ స్మరించి నా

నందముతోడఁ దెల్పెదన;యంతకు యాజ్ఞ నొసంగవమ్మ పూ
ర్ణేందునిభాస్య! నిష్ఠురము • లేలొకొ బల్కెదవమ్మ మానిని॥
అమ్మా! నేను త్వరగా వనమునకరిగి తపమాచరించి శ్రీ
జేసునాధుని మెప్పించి ప్రసన్నునిఁ జేసికొని యీ వృత్తాంత
మతనికి నివేదించి వారియభీష్టముఁ దెలిసికొని యటుపిమ్మట నీకు
సరియైన బ్రత్యుత్తర మొసంగెద.

సుగుణా—(ప్రవేశించుట)

జూలియాను—నాయనా! నేను వనమునకరిగి తపమాచరించి శ్రీ
జేసునాధుని మెప్పించి ప్రసన్నునిఁ జేసికొని శ్రీవారి చిత్తమరసి
మీకు సదుత్తరమిచ్చెదను.

సుగు—

కం॥ ఆలాగే శ్రీ జేసుని
జాలఁగ బ్రార్థించి కోర్కె • సఫలముగాఁగా
మేలొందిరమ్ము పుత్రిక!
వీలుగ నీపెండ్లిసేయ • వేడుకలూరన్.

జూలి—మంచిది జననీ నమస్కారము.

సుశీల—మనోహవాంఛాఫల సిద్ధిరస్తు.

జూలి—జనకా! పుత్రునకు సెలవా?

సుగుణ—ఈప్సితార్థ సిద్ధిరస్తు—(జూలియానుని సాగనంపుట)

నాలుగవ రంగము.

ప్రాంతము. వనము.

(జూలియానుఁడు ప్రవేశించి తపముఁజేయుట.)

సీ॥ జేసునాయకనిన్నుఁ • జేరివైరాగ్యంబు
జేపట్టినాఁడ నీ • సేవకుడను
నాతలిదండ్రులు • నాకు వివాహంబుఁ
జేయఁ బ్రయత్నంబుఁ • జేసినారు
నా యోగమార్గంబు • నయముగా నెరిగింప
నచ్చకమదిఁజింత • నందినారు

సన్యాసమనగానె ♦ నైపకనాతండ్రి
గొబ్బున కోపంబు ♦ గొనెనుచూడ
గీ॥ ధాతవీవనివేడితి ♦ తప్పుమాపి
నన్ను మన్నన జేయుచు ♦ న్యాయపథము
రీతి వెలుగంగ జేసిఁ ♦ ప్రఖ్యాతిలోకఁ
బాలన యొనర్పవయ్యా శ్రీ ♦ పరమపురుష॥

లోకనాథుఁడవగు జేసునాయకా! నేనీ యనిత్యమైన దేహముపై నాశఁ ద్యజించి విరక్తుఁడనై నీలో నైక్యమై మోక్షసామ్రాజ్యము నలంకరింప గుతూహలచిత్తుండనై యుండ, నాజననీజనకు లీషణత్రయములఁ జిక్కువడి నన్ను వివాహమాడుమని బలవంతముజేయుచున్నారు. పూర్వవేద ప్రమాణగ్రంథములందు తలిదండ్రుల సన్యాసింపవలయునని సర్వేశ్వరు డాజ్ఞాపించియున్నారు. సకలమును త్యజించి నన్ను వెంబడించుమని దేవరవారు ప్రబోధించియున్నారు. కావున యేలినవారా! నన్ను నీచిక్కునుండి విముక్తునిగావించి యొక చక్కనిమార్గము నా కనుగ్రహింపవలయునని బ్రార్థించుచున్నాడను.

గీ॥ తల్లిదండ్రులయాజ్ఞను ♦ దప్పకుండ
ఘనప్రతిజ్ఞకుభంగము ♦ గలుగకుండ
పుణ్యసంపాదనము నేను ♦ బొందునట్లు
వరమునొసంగుము నీప్రొద్దు ♦ మరియతనయ॥

(జేసునాథుఁడు సాక్షాత్కరించుట)

జేసు—

ఉ॥ మెచ్చితినీదు యోగ్యతకు ♦ మెచ్చితినీదగుభక్తికిన్ సదా
మెచ్చితినీసుశీలతకు ♦ మెచ్చితిదల్లియుదండ్రియున్ మదిన్
మెచ్చఁగఁబెండ్లియాడుమిఁక ♦ మేదినిసజ్జనులిచ్చఁజెందగా
మెచ్చఁదగేనుభాగ్యవతి ♦ మేలుగనీకిలలోనదోఁడగున్॥

భక్తాగ్రేసరా! ప్రపంచ సౌఖ్యంబుల నీవు త్యజించి వైరాగ్యానందుడవైనందుల కానందించుచున్నాను. నీకువివాహమును గావించిసంతసించుట నీజననీజనకులెదురుచూచుచున్నారు. ఇంత

మాత్రమునకై నీవుభయపడకుము. నీవునాకొసంగిన వాగ్దత్తము నెఱవేర్చఁజాలిన సతీతిలకము నీకర్ధాంగియగును కావున నీవుతప్పక జననీజనకుల యభిప్రాయము దీర్చుటకై వివాహము గావించు కొనుము. అందుమూలమున నీతల్లిదండ్రుల నీవు సన్మానించిన వాఁడవగుదువు. అటుపై నీవు యసిధారావ్రత మాచరింపవలసి యున్నది. దానిని నీవు గ్రహించుటకుఁ దగిన వరము నిచ్చుచు న్నాను. అట్టివ్రతమునుపవిత్రహృదయ యగు నీసతీతిలకమునకు బోధించుము. ఆమె దప్పక నంగీకరించును. ఇఁక సంతసింపుము. నీజననీజనకుల నీప్సితము నెరవేర్చుము.

జూలియాను— దేవా! అసిధారావ్రతమనగా నేమి?

జేసు— భార్యాభర్తలు కూడికలేక ఏషణాత్రయములందు విరక్తులై సహోదర ప్రేమతో వర్తించి ముక్తినొందుట. ఇదిసామాన్యుల కలవిగాదు.

జూలియా— చిత్తము.

జేసు—

కం॥ శుభమగు భక్తాగ్రేసర
యుభయం బిచ్చితిని గాన • నానందముతో
నిభరాజగమన గూడియు
సభ మెచ్చగ బెండ్లియాడు • సజ్జనవర్యా॥

జూలి— మహాప్రసాదము (జేసునాథు డంతర్ధాన మగుట) నేను నాజననీజనకుల కొసంగిన గడువుదప్పి ఆలస్యమైనది. కావున సందేహించి యాందోళనము నొందగలరు. త్వరగావెళ్ళవలెను.

(అని నిష్క్రమించును.)

## అయిదవరంగము.

(సుగుణాఢ్యుఁడును సుశీలయు ప్రవేశింతురు.)

సుశీల—

శా॥ రాఁడాయెన్ సుకుమారు డిప్పటికి నా • రాటంబు దోచెన్ మదిన్
వాఁడేరీతి చరించెనో యెచట ని • వాసంబు గావించెనో

జాడల్ దేల విదేమి చిత్రమింక నీ • సౌభాగ్య మింకేటికో
నేడే పోయము లెమ్ము వానివెతకన్ • నిక్కంబు ప్రాణేశ్వరా.

ఇంక నేనేమి సేయవలెను? వారములోపల వచ్చెదనన్న పుత్రుడింతవరకు రాక చిక్కియున్నాడు. అది భయంకరమైన కాంతారము. వ్యాఘ్రభల్లూకము లచ్చట విచ్చలవిడిగా సంచరించుచుండును. కావున త్వరగా వెళ్ళుదము రమ్ము.

సుగు—

ఉ॥ సచ్చరితా! పదిన్ దగిన • శాంతివహింపుము, జేసునాథుడే
మెచ్చి కుమారరత్నమును • మేలుగనిచ్చు, శుభంబువాడికిన్
వచ్చు భయంబు మానుమది • వైభవమొప్పగ బెండ్లియాడు నీ
కిచ్చిన మాటఁ దప్పడిక • వేడుము శ్రీమరియాంబపుత్రునిన్.

భగవంతుడు కరుణాసముద్రుడైనందున మన కుమారుని గాపాడును. కావున నీ వెంతమాత్రము భీతిజెందకుము.

సుశీల— ప్రాణేశ్వరా! నేడు నాహృదయము తడబడుచున్నది. మనస్సునకాయాసము సంభవించినది.

ఉ॥ బాలక! జాలిమాన! నను • బాసియు నెచ్చట నుంటివయ్య రా
వేల, వచింపవేల తడ • వేల నిరావృతియేలచేసితో
పాలకుడైన జేసు ఘన • పంచన జేరితొ తేలదాయె నే
నేల భరింతునింక గతు • లేవిర మాకు కుమారరత్నమా॥

కీర్తన.

రారా ముద్దులయ్య వేగ రావదేమి సేతురా
దారిజూచి చూచి మదికి దల్లడంబు దోచెరా ॥రారా॥
2. కన్నతండ్రి నిన్నుఁబాసి • ఘడియే యుగమాయరా
సన్నుతాంగ నీముఖంబు • జాడజూపవేమిరా ॥రారా॥
3. దైవమిపుడె మమ్ముజేర • దారిజూపడాయెరా
రావదేమి సేతుమింక • రవ్వనిల్వఁజాలరా ॥రారా॥

సుగుణాఢ్యుఁడు—(తలనెత్తిఁజూచి) ప్రేయసీ! మన కుమారు రత్నాకరు డదుగో వచ్చుచున్నాఁడు. ఇక విలపింపకుము.

సుశీల—ఏడీ నారత్నము?

జూలియా—(జూలియానుఁడు ప్రవేశింపఁగా తల్లికౌఁగలించుకొనుట)

సుగుణా—

కం॥ క్షేమంబె ముద్దు పుత్రక
ప్రేమతో శ్రీజేసువచ్చి • ప్రీతిదలిర్పన్
నామదిలోపలి గోరిక
మామక నెఱవేర వరము • మహినందితివా?

నాయనా! చంద్రుని నిమిత్తమై చకోరము లెదురుచూచుచు న్నట్లు నీరాకకై మే మెదురు చూచుచున్నాము. శ్రీజేసునాధుడు నీకుఁ బసన్నమై మాకోరిక నెఱవేరునట్లు వరమునందితివా?

జూలి—

కం॥ మీయాజ్ఞ నిచట గైకొని
పోయి పరాత్పరుని వేడి • పొందిక మీరన్
శ్రేయంబగు వరమునుగొని
యీయెడ కేతెంచినాఁడ • నింపుదలిర్పన్॥

గీ॥ కాన మీకోర్కె సఫలత • గాగ నిపుడె
పెండ్లి సేయుఁడు యోగ్యత • నుల్లసిల్లు
సుగుణురాలినిఁ జేకూర్చి • సొంపుదనర
బంధువరులను రావింప • వలెను వేగ॥

కావున త్వరగాఁ గార్యమున కుపక్రమించుఁడు.

సుగు—పరిచారకా! నీవు త్వరఁగా మన సభికులఁ బ్రవేశపెట్టుము

సభ—ప్రభువర్యా! పదివేలవందనములు.

సుగుణ—మనోవాంఛాఫలసిద్ధిరస్తు. సభికులారా! నాకుమారుండగు జూలియానుఁడు వివాహమునకు సమ్మతించెను. గావున,

ఉ॥ సాధులు మీరలేగి కడు • సంతసమొప్పగ నెల్లచోట్ల మ
ర్యాదగ నాసుపుత్రునకు • నందముచే విలసిల్లుకన్యకన్
మోదముమీర గాంచి సతి • ముఖ్యుల సమ్మతిపర్చి లగ్నముల్
మీదటివారమంచు మది • మీరవచించిపుఁడు కోర్కెదీరగన్॥

ఆర్యులారా! ఇఁక మీకు నేనెఱింగిపవలసిన విషయములేదు

గలవు! రూపయౌవ్వనసంపన్నతగల నొకసుగుణగణోవిలాసిని నా కుమారునకి జతపరచుకొనిరండు.

సఖికులు—చిత్తము.

సుశీల—ఆర్యులారా! ముందుగామీరు మాబంధువుడైన సుజరాను ప్రభువుగారియొద్దకేగి వారి కుమారతెను దిలకించి యామె నా కుమారునకుఁ దగిన దాయె నేని వారికి లగ్నము దెలిపిరండు. ఆ చిన్నది మీకు తృప్తికరముగా లేనియెడల మఱియొక చిన్న దానికై ప్రయత్నింపుఁడు.

ఆర్యులు—చిత్తము.

(అందరు నిష్క్రమింతురు)

## ఆరవ రంగము.

(సుజరానుఁడు, సునీతి, బజిలిసమ్మ)

సునీతి—

సీ॥ వినుము ప్రాణేశనాదగు • విన్నపంబు
మన సుపుత్రిక యౌవన • మమరియుండ
మరి వివాహంబుఁ బూనక • మఱచియుండ
తగునె సరివారిలోపల • ధర్మశీల॥

జీవితేశ్వరా! మన బజిలిసమ్మ యౌవనదశకువచ్చి మించిన కాంతిచేవన్నెమీరి యుండినను నింతవఱకు నామె వివాహమును గూర్చనయాలోచనఁ జేయకున్నారు. హేతువేమి?

సుజరా—

చం॥ మదగజయానరో మన కు • మారిక బజ్లిస కన్యకామణిన్
సవమలమూర్తియై దనరు • చక్కని రాజకుమారుఁగూర్చి బల్
ముదమునఁ బెండ్లిజేసి మఱి • ముఖ్యత దక్షిణలిచ్చి యార్యులన్
వదలక మెచ్చఁజేయుదు వి• వాహప్రయత్నము జేయు మిచ్చగన్॥

కావున నీవిందుకైఁ జింతింపక వివాహమునకువలయుఁ బ్రయత్నములఁ జేయుము. నేను మన చిన్నదానికిందగిన వరుని విచారించెద.

సునీతి—చిత్తము

సభికులు—(ప్రవేశించి) ప్రభువర్యా! నమస్కారములు.

సుజరా—శుభమగుఁగాక.

కం॥ ఎచ్చట మీ దేశము? మీ
రిచ్చటికేతెంచ హేతు • వెయ్యది నిజమా
సచ్చరితమెల్ల నిప్పుఁడు
ముచ్చటఁగాఁ దెల్పరయ్య • మోదముతోడన్॥

కానమీరుసందేహింపక నున్నవృత్తాంతము దిన్నఁగావచింపుఁడు.

సభి—ప్రభువర్యా! మీబంధువుఁడైన సుగుణాఢ్య ప్రభువరేణ్యుఁడు తన కుమారుఁడైన జూలియానునకుఁ దమ కుమార్తెను బరిణయమొనర్పఁ గుతూహలచిత్తుఁడై మిమ్ము దెలిసి కొనుటకు మమ్ము బంపియున్నాఁడు. కావున మీరందుల కంగీకరించిన లగ్న నిశ్చయము చేయఁగలరు. ఇదిగో! జూలియానుని రూప పటము. చూడుఁడు (అని యిచ్చుట)

సుజరానుఁడు—(పటము గైకొని చూచి)

ఉ॥ చూడవె సుందరాంగఁగన • సొంపును బెంపునుతింపఁజోద్యమా
నీడగు, జోడుపోకుదిరె • నిచ్చట నుంచిది; బంధులాటచే
వేడుకతోడ లగ్నసరి • వేళయుఁ దెల్పఁగ; బంధు కోటికిన్
జాడలుదెల్పి రమ్మనుచు • చారులఁబంపెద వేగమానిని॥

ఈ సంబంధమువలనఁ బూర్వ చుట్టరికముగూడ కలసి వచ్చుచున్నది. ఇఁక నాలోచించుట యనవసరము. ఇట్టి దంపతులగూర్చుటయే శ్రేయస్కరము.

సభికు—ప్రభువర్యా! శ్రీ జూలియాను ప్రభువుగారు సత్యమునం దసమానుఁడు. దైవభక్తియం దమిత నిశ్చలచిత్తుఁడు. అతనికి మీకుమారితనిచ్చుట ముంజేతికి కంకణమునకు మాణిక్యమును గూర్చి నట్లగును.

సుజరా—ప్రేయసీ! యింకేమి కావలయును? అతనిసురూపమునకుఁ దగిన సుగుణములున్నవని యీసభికులు వర్ణించుచున్నారు. నీ కోరిక నేఁడే సిద్ధించినది. కావున

ఆ॥వె॥ పరసువర్ణ రత్న వజ్ర భూ • షణములు
సరిగ చేలములనుఁ • జక్కఁ బరచి
పరులు మెచ్చునట్లు • బంధువర్గముతోఁ
దరలవలయు నేఁడు • ధవళనయన॥

సునీతి—ఇఁక నా యభ్యంతరమేమియు లేదు కావున మీయిష్టాను సారము కర్తవ్యం బాలోచింపుఁడు.

సుజ—సభికులారా!

ఉ॥ మెచ్చితి మీ చరిత్రకును • మేలగు మీమృదువాక్య రీతికిన్
ఇచ్చెద జూలియానునకు • నింపుదలిర్పఁగ మత్కుమారికన్
వచ్చెద మీపురంబునకు • వైభవమొప్పఁగ సజ్జనాళితో
సచ్చరితంబు మీపతికిఁ • జక్కఁగఁ దెల్పుఁడు కోర్కెమీరఁగన్॥

సభికులు—ప్రభువర్యా! మీయొక్క సంజ్ఞానము కానందించుచున్నాము. పెద్దలైనవారు నీకార్యమునకు నొకవారము మాత్రము లగ్న నిశ్చయము జేసి యున్నారు. తమరు నిర్ణయకాలమునకు సబంధుయుక్తముగా యంటినూస్ పురమునకు వేంచేయుఁడు.

సుజరా—మంచిది

గీ॥ సారమతులార! నాపుత్రి • చక్కఁదనపుఁ
బటము గైకొని మాయింట • బాగుమీర
భోజనముఁ జేసి వేగ తాం • బూలమంది
పురముఁ జేరుఁడు సత్కీర్తి • భువి వెలుంగ॥

సభికు—చిత్తము (అందరు నిష్క్రమింతురు)

ఏడవరంగము

(సుగుణాఘుఁడు, సుశీల)

సుగుణ—సుశీలా! మన సభికులు జూలియానునికిం దగిన సుందరాంగినిఁ గురించి లగ్నము నిశ్చయించి వచ్చిరి.

ఉ॥ చూచిరి యెల్లదేశములు • సొంపువహింప ననేక సీమలన్
వోచనఁ జేసిచేసి సుగు • ణోజ్వలుఁ డా సుజరాట్సుధీరునిన్

జూచిరి వారిపుత్రికను • సొంపును మెచ్చిరి యాతఁడిచ్చుతోఁ
జూచియు నిచ్చె నామె మన•జూల్యనుకుఁగ మది నాదరింపుచుఁగ॥
ఇదిగో! చూడుము. ఆసౌందర్యరాశి చిత్రప్రతిమ? (ఇచ్చును)

కం॥ ఈకన్నియ చక్కదనం
బేకన్నెల యందుఁగాన • మెంచధరిత్రిఁగ
బ్రాకటయశ జూల్యనునకు
శ్రీకరముగఁ దగియె నీమె • చెల్వముఁజూడఁగ॥

సుశీల—జీవితేశ్వరా! దైవానుగ్రహమున సౌందర్యరాశియైన కోడలు మనకు లభించుటయేగాక పూర్వసంబంధము కలసివచ్చినది. మనపురము నలంకరించియున్నది. పచ్చని తోరణములఁ గట్టించుటకై బంధుసముదాయమునకు వర్తమానము నంపుము.

సుగుణ—మంచిది.

కం॥ మనమందిరంబు నిపుడే
ఘనమగు శృంగార మెచ్చ • గా బూతలతో
ననుకూలపఱచి కొరతగు
పనులన్నియు దీర్చుకొమ్ము • పద్మదళాక్షీ॥

సుశీల— చిత్తము.

పరిచారకుఁడు (ప్రవేశించి) ప్రభువర్యా! ఇదిగో మనపెండ్లివారేతెంచి మంగళప్రదమగు శృంగారవనమున దిగియున్నారు.

సుగుణ— మంచిది. సమస్తవైభవములతో వారిని దీసికొనివచ్చి విడిది జేర్పవలెను. మఱిన్ని;

కం॥ ప్రొద్దున లగ్నము గావున
వద్దికతో గుడికివెళ్ళి • వైభవమొప్పఁగ
ముద్దుగ జ్ఞానవివాహము
రద్దేమియు లేక చేయ • రమ్యంబునగుఁగ॥

పరిచార—చిత్తము.

సుశీల—ఇప్పుడాలస్యములేకజని శృంగారవనమునంగల బంధుమిత్రాదులను భాజాభజంత్రీల చప్పుడులతో మనవిడిదికి చేర్చుడు. రేపు ప్రాతఃకాలమే జ్ఞానవివాహము కాగలదు.

సుగుణ—పరిచారకా! భాజాభజింత్రీల నాయత్తము చేయుము.

పరి—చిత్తము (అందరు నిష్క్రమింతురు)


గద్య॥ శ్రీజేసునాథస్వామి వరప్రసాదలబ్ధ సూరిజనవినుత


కవితాచమత్కార, రేచర్లగోత్రపవిత్ర, గంజి యిన్నా

రెడ్డిపుత్ర, బాలశౌరిరెడ్డినామధేయ ప్రణీతం

బైన శ్రీజూలియాను నాటకమున

బ్రథమాంకము సమాప్తము.





# శ్రీ జూలియానునాటకము.

## ద్వితీయాంకము.

---

(ఇది విష్కంభము.)

(అగడవిగడశాస్త్రుర్లు, శుభాకరరావు ప్రవేశింతురు).

---

శుభాకరరావు—అయ్యా శాస్త్రుర్లూ పదివేల వందనములు. మీరెచ్చటినుండి యిచ్చటికి వచ్చుచున్నారు?

అగడవిగడ—ఛీ దురాత్మా! నేను సన్నాసిననుకొంటివా? నాకేల వందనములనియెదవు? నేనందరికన్న ముద్దులుగుల్కు నిద్దరు పొన్నగంధులను వివాహమాడి గుంపెడుపిల్లలుకలిగి, చల్లగనున్న నన్నుబట్టుకొని యెంతమాటంటివి?

శుభా—అయ్యా! మీకేమిచెప్పవలయునో తెలియక వందనములంటిని. యెట్లనవలయునో తెల్పుఁడు.

అగడ—మావంటిపెద్దల మీబోటిచిన్నలు చూచినప్పుడు మిక్కిలి భయభక్తులతో "అయ్యాశాస్త్రుర్లూ! సాష్టాంగనమస్కారములండీ" యని చెప్పవలెను. అంతట మేము "దీర్ఘ సుమంగళీభవ" యని దీవించెదము.

శుభా—బుద్ధి బుద్ధి చెంపలు వేసికుంటాను. అయితే శాస్త్రుర్లూమీరు పెద్దలును, శాస్త్రపారాయణులును, పుత్రపౌత్రులునై యున్నారు. మీరీ మహాశ్రమతో రొప్పుచున్నారు. మీయందు నాకు కనికరముగలిగినది. నాకింత వైద్యము దెలియును. కొంచెము మందు

నిచ్చెదను దానిని బుచ్చుకొనెదరా, లేనియెడల నీపిల్లలకు నీవు దూరమగుదువని నాకు భీతిజనించినది. నా మాట వినుము.

అగడ—ఛీ మూర్ఖా! నా కేవ్యాధియులేదు. కొంచెము భుక్తాయాసము మాత్రము గలదు.

శుభా—శాస్త్రుర్లూ! మీకింత యాయాసము గలుగునట్లు భోజనము బెట్టినదెవరు? నాకు మూడుదివసములనుండి భుక్తె సున్నే.

అగడ—ఓరీ! శుంఠా! నీవు అంటినూస్‌పురము నెరుగుదువా ? ఆ నగర వాస్తవ్యులైన సుగుణాఢ్య ప్రభువుగారు తమ పుత్రుడైన జూలియానుగారి వివాహము మహా వైభవముగా జేయుచున్నారు. అచ్చట నహోరాత్రములు విందులు బెట్టుచున్నారు. పెండ్లికుమారుడు సత్యసంధుడును, పరోపకార శీలుడును, దైవభక్తి సంపన్నుడును, త్యాగశీలుడైనందున నతని మందిరమున నెంతకాలముండినను నెట్టిభీతియులేదు. కాని యింటివద్ద బాధలెక్కువయై నాప్రాణముల నాప్రభువుగారి విందుల పైబెట్టుకొని వెళ్ళుచున్నాను.

శుభా—స్వామీ! మీకు నిజమనగా నేమియో తెలియనట్టే యున్నదే; పెండ్లికుమార్తె నిమిత్తమై వెళ్ళిన పెద్దలింకను రానే లేదుగదా వివాహ మెట్లయ్యె.

అగడ—ఓరిశుంఠా! నేను పెద్దమనిషినియని కూడ చూడక దూలనాడుచున్నావేమి!

శుభా—ఉన్నసంగతికి జిన్నయేమి? పెద్దయేమి? ఎవరిసంగతిజూచి నను కంపు కంపే.

అగడ—(తనలో) ఓహో! వీడు నావెంటబడ్డాడే ? నే నేమిసేయవలెను? (ప్రకాశముగ) అదిగాదురా నాయన! సభికులు సకలరాష్ట్రములు దిరిగి సుజరాత్ ప్రభువుగారి కుమార్తెను కుదిరించి లగ్నకోటిదెచ్చిరి. నిర్ణయ సుమూర్తమునకు వివాహము జేసిరి.

శుభా—ఇది నమ్ముటకు వీలుకాదు. మీరు నిజమని సాధింపగలిగితిరేని దిరిగి యంటినూస్ పురమున కేగుదముపద- అప్పుడు

గాని సత్యాసత్యము తేటపడ నేరదు. బహుశా మీమాట నిజమైనయెడల మీతోపాటు బహుమతు లిప్పించెదరా?

అగడ—(తనలో) వీని దగ్గరిc జేరనిచ్చిన దుకు నెత్తికెక్కుచున్నాడె? ఏమిసేయవలెను? (ప్రకాశముగా) అరే నాయనా నీవు పడుచువాcడవు. నీకు బహుమతు లెందుకు? ఇప్పించినను నాతోపాటు నిప్పించమనుచున్నావే యేది విలువ పడదు.

శుభా—మంచిది కానిమ్ము, నీసంగతంతయుc దెలిసికొనెదను. సుగుణాధ్యుcగారి యింట తెగcదిసి యతనిని జూలియాను ప్రభువుగారినిc దిట్టినట్లు చెప్పి నిపని పట్టించెదను. (అని పరుగెత్తును. శాస్తుర్లు వెంబడించి రెండుచేతులు పట్టుకొని)

అగడ—అరే అరే! నాయనా నన్నురక్షించుము. నాపిల్లలు నేను నింతకాలము వారిప్రాప్యాస నేకష్టములేకc బ్రతుకుచుంటిమి. మానోట్లో తాల్చి దుమ్ముపోయకుము. నాకు నీమహాత్మ్యc దెలియక నంటిని క్షమించుము. ఇcకబోదము రమ్ము. నీకు నాతోపాటు బహుమతినివ్వకcబోయినను నాద్రవ్యమునుంచి నీకుభక్తి పెట్టెదను.

శుభా—మంచిది పద (అని వెళ్ళుదురు)

## మొదటిరంగము.

(జూలియానుని కేళికా గృహము. బజలిసమ్మ ప్రవేశము.)

బజలిసమ్మ—(నలుదిశలcజూచి) ఆహా! ఏమీ మందిరముయొక్కశోభాయమానము? దీనిc జూడచూడ కన్నుల మిరుమిట్లుగొల్పుచున్నదే; వారెవా?

ఉ॥ చూడcగ నీసుమందిరము • సొంపుగనింప విచిత్రమాలికల్
వేడుకమించె; రత్నమయ • వేదులు, వజ్రకవాటముల్ మణుల్
గూడిన స్తంభముల్గ్వాయలు • గుల్కెడుచూరులు దివ్యసౌధముల్
గోడల స్వర్ణరేఖలన • గూర్చి వెలుంగుచునున్నవే, భళీ॥

ఈదివ్యమందిరము కేవలము మానవనిర్మితమని జెప్పుటకు వీలుగాకున్నది. ఇది బ్రహ్మ సృష్టిcగాదోచుచున్నది. కాకున్న నిట్టి

విలాసముండొప్పునో కో. అదియెగాక నీమందిరమునకుఁ దగిన చిత్రప్రతిమల నలంకరింపబడి యున్నవి. (చూచి) ఓహో! ఇవి చిత్రప్రతిమలుగావు. ఛాయాతంత్ర యంత్రములఁచే దీయించు కొన్న వారివారి రూప పటములుగాఁగనబడుచున్నవి. (ఒకటి చేతికి దీసికొని) భేష్, యితడు నా మామ సుగుణాఢ్యుఁడుగా దోచుచున్నది. ఔరా! ప్రత్యక్షముగఁ గనుఁబడుచున్నాఁడే?

ఉ॥ వారక నీసుపుత్రునకు • వైభవమొప్పఁగఁ బెండ్లిజేయ నే
మారక నెల్లసీమలకు • మక్కువ బెద్దలనంపి కోరికల్
దీరఁగ నన్నుదెచ్చి ఘన • తేజ మెలర్పఁగ పెండ్లిజేయు స
ద్వీర సుగుణాఢ్య! మామ నిను • వేడుకదీరగ మ్రొక్కెదన్ గురిన్॥

(మరియొక పటము దీసికొని)

ఆహా! ఈమెయెవరు? ఈచిత్రపటములగావించిన చిత్రకారుఁడు మిగుల బనిశాలియెగాని ప్రాణంబునుబోయ మరచెగాఁబోలు? లేనిచో నిజముగ నాయత్త సుశీలయైయుండును. (ఇంకొకపటము ను దీసికొని) ఏమీయతిశయము! నామోహనాంగుఁడగు జూలియానునివలె నున్నాఁడు. అరెరే! నావ్యామోహ మతిశయించుటయుగాక, మమత ద్విగుణముగావించె.

(జూలియానుఁ తిన్నగ వెనుకకువచ్చుట.)

కీర్తన.

1. ఆహా యీ సుందరాంగు నందచందమూ?
   హాఁ జేయ నెచటనైన నుండునే వర్ణింపంగాల ॥ఆహా॥
2. ఈసురూపమునకుసాటి నితరులుందురే?
   భాసమాన పురుషు నితని భార్యభాగ్యమెంచదరమె ॥ఆహా॥
3. ఇతని గన్నతల్లిపుణ్య మెంచశక్యమే
   వెతలుజెందు సమయమందు హితముగాదర్పఁజాలువాఁడు ॥ఆహా॥

అరెరే! ప్రమాదమొందితిని. నితఁడు నిజముగానాయర్ధాంగుడైన జూలియానుఁడు. ఇఁక నాభాగ్యమును వర్ణింప నెవరివశమగును? ఔరా! ఈచిత్రలేఖకుఁడు సర్వేశ్వరుని శక్తినిఁబూరగొనసీపటమును లిఖించెను కాఁబోలు? లేకున్న స్వాభావికంబులగు

రూపరేఖ వయోవిలాసములన్నియు నొక్కచోట ప్రోగుజేసి బీరుబోకుండ నిందు నిల్పనేరివశంబగును? భళా! ఈసుందరాంగునిఁ గూడి పొందుసల్పనింకను సుముహూర్తము ప్రాప్తించకున్నను, నీచిత్రలేఖకుఁడు నామనోభ్రమ నిందుమూలముగాఁ దీర్చుకొనఁజేసె. ఏమీ నాభాగ్యము? ఈపటమే రెండవ జూలియానుఁడై దీరముచ్చటించ నిందునిల్చెననిఁ దోచుచున్నది.

ఉ॥ సుందర! కంకణంబునకు ♦ సొంపౌదవర్ణ మణిఁ జేర్చినట్టుగాఁ
బొందికతోడ నీజనకు ♦ డుత్తమ పెద్దలనంపివేగ సం
క్రందన నిన్ను యీవిభునిఁ♦ గానొనగూరిచె నాటినుండి యా
నందముఁ జెందితిన్ మదిని ♦ హానొకయించుక ముచ్చటింపవే॥

జూలి—మనోహరీ! ఇట్లేల వచ్చితివి?

బజి—(ఉలిక్కిపడి సిగ్గునభినయించుట)

జూలి—ప్రేయసీ! సిగ్గునొందెదవేమి? నీ వర్ణనల కానందించుచున్నాను?

బజి—మనోహరా! భవదీయ శయ్యాగృహమును దిలకింపవచ్చితి. నీ యాసనమున వేంచేయుఁడు.

జూలి—అలాగె (అని యాసన మలంకరించుట)

బజిలి—జీవితేశ్వరా!

సీ॥ ఈ పటంబునుఁజూచి ♦ యింపుగా నీవంచు
బలుకరించుచునుంటి ♦ ప్రాణనాథ
సలోమోను సంతతి ♦ సార్వభౌమునికైన
నీరూపమున్నదే ♦ నిర్మలాంగ
దావీదు యంతటి ♦ ధాత్రీశ్వరునికైన
నీచిన్నెలున్నవే ♦ నీరజాక్ష
సంసోనునంతటి ♦ సత్యవంతునికైన
నీహొయలున్నవే ♦ మోహనాంగ

గీ॥ నీవయారంబు నీసొంపు ♦ నీదుపెంపు
నీప్రభావంబు నీనెఱ ♦ నీటుదీటుఁ

ప్రతిమలందున సమరిక • శతికియుంటఁ
గాంచి మెచ్చితిఁగన్నుల • కర్వుఁదీర॥
ఏమీ నాభాగ్యము!

సీ॥ నీమూలమునఁగాదె • నిజముగా మీతండ్రి
సుగుణాఢ్యు నామామ • చూడనౌట
నీమూలమునఁగాదె • నిర్మల నీమాత
యరయ సుశీలనా • కత్తయగుట
నీమూలమునఁగాదె • నీకేను భార్యనై
చిత్తవృత్తిని పాద • సేవఁగొనుట
నీమూలమునఁగాదె • నిస్తుల భోగంబు
లనుభవింపఁగ సుగు • ణాఢ్యనగుట

గీ॥ నాథ! నాయెడ సత్కృపా • నందమొదవఁ
జేయ నాభాగ్యమేమనిఁ • జెప్పవశము?
మేలు సమకూడె నామది • మెచ్చువడిని
సద్గుణంబుల నీసాటి • సరసులెవరు?

జూలి — సుందరవదనా! నీ డెందమున నీతొందరయేల? నీవంటి సుందరాంగి నాకు సతీతిలకంబగుటయే పరమానందము. (స్వగతము) అరెరే! ఈవన్నెలాడికి లోక భోగంబులపై నిచ్చహెచ్చుగానుండి వ్యామోహ భ్రాంతయై యున్నట్లుఁ దోఁచుచున్నది. దైవమా! నాప్రతిజ్ఞనుఁ గాపాడుము.

కీర్తన

1. కనికరమునఁ బ్రోవవే ఓఘనమరియా తనయునిమరి ॥కని॥
మనమునని న్నె నమ్మియు ననుదినమునుధ్యానించెడినను ॥కనికర॥

2. ముదముగ వైరాగ్యములో మునిఁగిన నా కనుమతియా
ముదితనుఁ జేకూర్చుసి వరమొసఁగిన శ్రీజేసువ నను ॥కనికర॥

3. అసిధారా వ్రతమును నా యతివకు బోధించెదనిఁక
షసితన వ్యామోహము మదిఁ బాపుము యాపణతికినిల ॥కని॥

ఓసర్వేశ్వరా! ఈ సఖీమణికి నిహలోక సౌఖ్యములఁ బైనిచ్చ హెచ్చుఁగనున్నట్లుఁ గన్పించుచున్నది. కావున నీకృపారసంబుచే

నా మెకుఁగల మోహ మంతరింపఁ జేసి యకళంకవతిఁగా నొన ర్పుము.

ఉ॥ ఓపరమాత్మ! యీ గరిత • వన్నెలఁ జిన్నెలమెచ్చి నన్నుబల్
తాపములోఁ బలెక్కఁగడు • తాల్మియొసంగ విరక్తిమార్గమున్
జూపియులోకభోగముల • శూన్యతఁదెల్పి సదా ముదంబుగాఁ
బ్రాపుకు జేర్పవయ్య నిను • బాయఁగజాలగదయ్య మ్రొక్కెదన్॥

లోకరక్షకా! నా ప్రేయసికింగల వ్యామోహము నణప నాకు శక్యము కానట్లుగాఁ దోఁచుచున్నది. నీ కనికరమును నాపైఁ జిలికిన యెడల నామె నా బోధను గ్రహింపఁగలదు. నా ప్రతిజ్ఞ నెరవేర్పఁగలదు. (ప్రకాశముగాఁ జూలియానుఁ బజిలి నమ్మ నిలువబడియుండగా మల్లెపుష్పముల సువాసన నా మంది రమునఁ బుట్టి విజృంభించుట)

బజి—జీవితేశ్వరా! ఈయద్భుత మేమిటి? ఉన్నటులుండి యీ మంది రమున మల్లెపుష్పముల సువాసన బుట్టుచున్న దీని సువాసనలు దెసల వీచుచున్నది. దీని మహాత్మ్య మేమి?

జూలి—ప్రేయసీ! ఇదియొక యద్భుతము కాదు. ఇంతకంటె మహత్తరమైన నతిశయములఁ జూడఁగలవు. యోగమార్గ నిమగ్నులమం దిరము లన్నిటియందును నీలాటి సువాసన సదా వీచుచుండును.

బజి—ప్రియమా! యోగమార్గమనఁగా నేమి? దాని ననుసరించు టెట్లు?

జూలియా—జీవితేశ్వరీ వినుము.

ఉ॥ దేహము యస్థిరం బనుచుఁ • దెల్వివహించి మదిన్ వధించి వ్యా
మోహమునెల్లఁగూల్చి పర • మోక్షపురీశు మనోనువర్తులై
సాహసమున్ గదించి యిల • సౌఖ్యములన్నిటిఁ ద్రోచిపుచ్చి సం
దేహముమాని మానివలె • దేవుని వేడుచునుండఁగావలెన్॥

సారహీనమైన నీ సంసారములోఁ జొరక నీషణత్రయముల జిక్కువడక విరక్తులై చరింపవలెను.

బజి—ప్రియమా! మీరు బోధించినదంతయు నలౌకిక సంబంధమై వదిగదా

కం॥ మన కెట్టులో గ్రొయనఁగూడుట
ఘనముగ వైవాహికంబుఁ • గాంచితిమిలలోఁ
జనములవలెనా? మఱియొక
పవితరమగుమార్గ పథము • ప్రాప్తించునొకో॥

జూలి—భార్యాభర్త లనుసరించుటకుఁగూడ మార్గ మున్నది. దానిని అసిధారావ్రతమని వ్యవహరించుదురు.

బజిలి—అసిధారావ్రతమును సంచరించుటకు విధు లెవ్వి?

జూలి—

కం॥ కూడికలు లేకమదిరో
కూడికఁగానిల్పియన్న • ఘనుజెల్లినలెక్క
జాడలఁ దిరుగుచు జేసును
వేడినమోక్షంబుగలుగు • విధుసమువదనా॥
అది యెట్లనంటే.

సీ॥ వ్యామోహమున విష • యాసక్తలనుమాని
వర్తింపవలయును • వనుజనేత్రి
ఈషణత్రియముల • నెఱిఁగివిసర్జించి
వర్తింపవలయును • వనుజనేత్రి
షడ్గుణంబులమాని • సత్యంబుగైకొని
వర్తింపవలయును • వనుజనేత్రి
సర్వభూతములందు • సమబుద్ధిజూపించి
వర్తింపవలయును • వనుజనేత్రి
గీ॥ భార్యభర్తలు సోద • రత్వమున మెలఁగి
ధరణియశిధారవ్రతమున • దనరవలయు
నట్టియోగులు దేవకృప • నందివేగ
మోక్షముఁ జేరఁగలరు యా • మోదమలర॥

బజిలి—

కం॥ మీరాలోచించినపని
సారంబుగఁదోఁచె మోక్ష • సామ్రాజ్యమ్మే

కోరంగ నిశ్చయించితిఁ
గోరికలింకేలముక్తిఁ • గోరుటఁదప్పన్॥

జూలి—కోరుట బహుసులభముగానిఁ దానిననుష్టించుట బహుకష్టతరము. అసిధారావ్రత మనుసరించుట కత్తివాదెరపై నిల్చినట్లుండును. దూరమాలోచింపుము.

బజిలి—

సీ॥ వ్యామోహమున విష • యాసక్తలను దేలు
నానందమనుభువి • నదిమినాను
దారేశపుత్రేశ ధన • యాశలనియెడి
యీషణత్రయములఁ • బాసినాను
సారహీనంబైన సంసార • సుఖముల
సాహసంబున నేను • జంపినాను
మాయప్రపంచపు • మమతనునానుండి
తడయక నిప్పుడే • తరిమినాను

గీ॥ నేఁడు యసిధారవ్రతమున • నిల్చినాను
నిన్ను సోదర భావంబు • నెఱపినాను
నీవుబోధించుసత్యంబు • నిలిపినాను
అనఘ నామాట నమ్ముము • నాత్మలోన॥

జీవితేశ్వరా! అనిత్యమైన నీ దేహమునునమ్మి సంసార కూపమునఁజిక్కి సకల పాపములను సాహసముతో నొనర్చి నరకసాగరమున జేరి యాతనల నొందుట సమంజసముగాదు. మీబోధ నాకమృతోపమానమైనది. ఇఁక సందేహము లేదు. మీతోపాటు నేను విరక్తురాల నయ్యెదను.

జూలి—ప్రేయసీ! నీవు నాబోధనంగీకరించి ప్రపంచసౌఖ్యములఁ ద్యజించి విరక్తురాలవై వర్తించుట నిశ్చయమైనయెడల నీవు శ్రీ జేసునాథునియెదుట మాటలిట్లు నివ్వవలెను.

బజిలి—ఇదిగో యిప్పుడే వాగ్దత్తమిచ్చుచున్నాను. (మోకాళ్ళు)

ఉ॥ జేసువ! యోగమార్గమున • జేరితినయ్య దయారసంబుతోఁ
దోసము లెల్లఁజిమ్ముమిఁక • దూరముఁజూచియు మాటపట్టునీఁ

దాసియొసంగుచున్న దిఁకఁ దప్పకఁ గైకొని నీప్రసాదముగఁ
భాసురబుద్ధినిచ్చి యఘభారముఁబాపు నమస్కరించెదగ॥
(జేసునాథుఁడు సాక్షాత్కరించుట)
కీర్తన.
జూలియానుఁడు బజిలినమ్మ.

1 వందనములు వందనములు వరమరియా సుకుమారక
డెందము నానందము మదినందుము మామనవినివిని॥ వం॥
2. నీకరుణకుఁబాత్రులమ మమునిలుపుము నీమానసమున
ప్రాకటముగ వైరాగ్యముఁ చాలనఁ గావించుము ధర ॥వంద॥
3. అసిధారా వ్రతమును మాయాత్మలో జేకొంటిమియిఁక
వెసనిల్పుము మూలోపల విడనకఁ గాపాడుము మము ॥వంద॥

జేసు—ఓహో! భక్తాగ్రేసరులారా!

జూలి—(భయభక్తులతో) హాస్వామీ,

జేసు—

ఉ॥ మెచ్చితి మీవిరక్తికని మెచ్చితి మీయనురాగశుద్ధికీ
నిచ్చెద మోక్షరాజ్యరమ నెంచఁగ మీమరణాంతమునగ
నచ్చటఁజేరి మీరు సుఖమందెదరింతకు లోకమందు
వచ్చును కష్టనిష్ఠురము వంచకులందరు మిమ్ము చూచియుఁగ॥

అయినను మీరు భీతిఁజెందక లోకము పిశాచి శరీరములనెడి శత్రుత్రయములజయించి మీవాగ్దత్తములఁ గాపాడుకొనుఁడు.

జూలి, బజిలి—మహాప్రసాదము- (అందరు నిష్క్రమింతురు.)

మూడవరంగము.

(బావమఱదులు ప్రవేశింతురు)

మఱది—ఓహో! బావగారూ! బహునాళ్ళ దర్శనం ఏయే నగరములలో దిరిగితిరి? ఏమిసంపాదించితిరి? ఇంతలో నింతబొట్రెట్లు గలిగె. అయ్యయ్యో! మనపురమున నిన్నుగూర్చి యనేకదుర్వార్తలు పుట్టినవి. మాఅక్కగారుసహా వెంట్రుకలు దీయించుకొన్నదిగదా! మీరింతకాలము సంచారము జేయవచ్చునా? జాడ దెల్పఁగూడదా?

బావ—ఓరిశుంఠా! నన్ను గూర్చిన మనఃపురమునఁ బుట్టిన దుర్వార్త లేమి?

మఱది—మీరొక వివాహ కార్యమున కేగినట్టును, అచ్చట మీ యిచ్చు దీర భుజించుటచే యజీర్ణవ్యాధిఁ బుట్టి మరణించినట్టు చెప్పుకొనిరి.

బావ—ఛీఛీ! ఇది శుద్ధయబద్ధము. నీవే సంకల్పించి బరిహాసము లాడుచున్నావు కాని సత్యము కాదు.

మఱిది—నేను మీతో చెప్పెదంతయు సత్యమే. "నిజము నిలకడ మీఁద దెలియు" నన్నట్లు తర్వాతఁగాని పర్యవసానము మీకు బోధపడ నేరదు. అది యట్లుండనిమ్ము. ఇప్పుఁడు మీ రెచ్చటినుండి విచ్చేయుచున్నారో యాముచ్చటఁ దెల్పుఁడు.

బావ—నే నాశియా ఖండమునఁగల అంగ, వంగ, కళింగ, కాశ్మీర, కాంభోజ, బర్బర, యవన, మగధ, మాళవ, కొంకణ, టెంకణాది దేశంబులఁ దిరిగి కడకు సీరియా దేశంబునంగల అంటీనూస్ పురమున కేగితిని. అచ్చట సుగుణాఢ్య ప్రభువుగారు నెన్నియో తపంబులఁ జేసి జూలియానుఁడను నొక ముద్దు కుమారునిగాంచి యతని సమస్త శాస్త్రములందు దుత్తీర్ణుని జేసి వివాహ మొనర్చిన కొలఁది కాలమునకు గీర్తిశేషులైరి. జూలియాను ప్రభువుగారును వారిసతి బజిలిసమ్మగారును అసిధారావ్రతబద్ధులై లోక భోగములఁ ద్యజించి వైరాగ్యమును వహించి, తమకుఁగల సకలైశ్వర్యములు నహోరాత్రములు దానముఁ జేయుచున్నారు. మఱియు శ్రీ వారు ననేక సన్యాసాశ్రమముల నెలకొల్పి యాధిపత్యము నొందియున్నారు. నే నచ్చటి కేగి వారిని యాశ్రయింప నీవస్త్రమును నాకు వారు దాన మొనర్చియున్నారు. పరమ పవిత్రయగు సౌభాగ్యవతి బజిలిసమ్మగారు, స్త్రీల నిమిత్తమై యనాథాశ్రమమును స్థాపించి వైరాగ్యమును బోధించుచున్నది.

మఱది—అందువల్లనే నీవుకూడ వైరాగ్యమును వహించినావా?

బావ—అబ్బాయీ! శ్రీవారి ప్రసంగముల మృతోపమానములు

మన బోటుల లోకమునే మఱవఁజేయును.

మఱది—అయితే నీవు కేవలము వైరాగ్యములోఁ దిగినావన్న మాట?

బావ—మన బోటులకేనా యట్టి స్థిరచిత్తమలవడుట?

మఱది—అయితే దాన్ని పోనిమ్ము. వారు నీయందేమి యతిశయము నుగాంచి నిట్టి వస్త్రమును దానము జేసిరి?

బావ—అతిశయమేమిటి? నా యందుఁగల భక్తి శ్రద్ధలేయని వేఱుగాఁ జెప్పవలయునా! నైసర్గిక దానశీలుండైన నా జూలియాను ప్రభువుగారు, అసిధారా వ్రతమును బూనినది మొదలుకొని యనేక సత్రములఁగట్టించి మిగులఁ కీర్తిఁ బ్రతిష్ఠ ఘటించియున్నారు. నేనింతకాల మచ్చటనే కాలము గడుపుకొని వచ్చుచున్నాను.

మఱఁది—అయితే బావగారూ! సంచారమును ముగించితిరా! మీ రాకడ యింటి కెరిగింతునా?

బావ—వద్దువద్దు ఇంకా కొద్దిగా పనియున్నది. ఇప్పుడు రోమాపురి చక్రవర్తియైన దియోక్లాజియానుఁడు సీరియా దేశమునకు మేశ్యాసు ప్రభువుగారికి తన ప్రతినిధిత్వ మహోత్సవము జరుపుదురఁట. నేను అక్కడికి వెళ్ళి వచ్చెదను.

మఱఁది—నేను రావచ్చునా?

బావ—అవశ్యము రావలసినది. రోమాపురి చక్రవర్తియైన దియోక్లాజియానుఁడు క్రీస్తుమత వైమమ్యుఁడు. అతనికిఁ దగినవాడే మేశ్యాసుఁడు. వీరిరువురు పూర్వమతాను రాగులైనందున మనకుఁదగిన వరదక్షిణలు లభింపఁగలవు.

మఱఁది—మంచిది. పోదమురమ్ము. (అందరు నిష్క్రమింతురు.)

నాలుగవ రంగం.

(రోమాపురి చక్రవర్తియైన దియోక్లాజియాన్, సీరియా దేశమునకు మేశ్యాసుప్రభువును రాజప్రతినిధిగా పట్టాభిక మహోత్సవము గావించుట).

దియోక్లాజియాన్—మంత్రిశేఖరా! మేశ్యాసు ప్రభువునకు రాజప్రతినిధిత్వ పట్టాభిషేక మొనర్చుటకేమి యోచన?

మంత్రి—సర్వము సిద్ధముగా నున్నది.

మేశ్యాసు— (రాజు చిహ్నములతో)

సీ॥ పరగధర్మమునాలుగు • పాదములతో నడుప
గావించి ప్రజలను • గాచువాఁడ (1టి మెట్టెక్కుట)
భువిని మానవులొందు • భూరికష్టంబులు
నావిగాభావించి • నడచువాఁడ (2వ మెట్టెక్కుట)
దుర్మార్గవర్తనల్ • దూలించి కుశలత
సాధుసంరక్షణ • సల్పువాఁడ (3వ మెట్టెక్కుట
దైవతారాధనల్ • తప్పకఁ జేయుచు
బీదలకన్నంబు • బెట్టువాఁడ (4వ మెట్టెక్కుట)
గీ॥ నెల్ల జనులను సమదృష్టి • నేలువాఁడ
దివ్యసింహాసనంబున • దిశలువెలుఁగ
జేరితిని గాన మీమన • స్సిద్ధితోడ
నన్ను దోబుట్టువుగఁజూడు • డన్నలార!
(సింహాసనాసీనుండగుట)

దిమోక్లా— మేశ్యాసుప్రభువర్యా! శ్రీభగవంతుని కృపాకటాక్ష వీక్షణంబులచే నీకు మంగళంబగుగాక. సభాసదులారా! మీకు నేను దెలుపవలసిన విషయము లేమున్నవి? ఇతఁడు నేటినుండి మదీయ ప్రతినిధిగావున నన్ని యెడల నన్నుగా భావింపుడు.

మంత్రి—(అందరిపేరిట) తమచిత్తానుసారమే వర్తించెదము. మేశ్యాసుంజూచి, ప్రభువర్యా! దేవరవారు నేఁడు సీరియాదేశమునకు బట్టభద్రులగుటంజేసి యాజనంబులకు నేయేవరదానము లొసంగెదరో యందరి డెందము లానందముల నొందునటుల దయారసము లొలుక వచింపుడు.

మేశ్యా— సభాసదులారా! ప్రభువరేణ్యుఁ డెవ్వఁడేని ప్రజలకు వరదాన మొసంగిన సకలప్రజలకుఁ బ్రయోజనకరమైనదిగా నుండవలెను. ఎన్నివిధముల నాలోచించినను జనుల కామోదము గలిగింపవలయును గావున;

చం॥ నిరుపమ క్రీస్తుబోధకము • నిక్కముగాను మదీయరాజ్య మం
దరయగ నుండరాదు; ప్రజ • లందరు పూర్వపు దైవతంబులన్
విరివిగఁ బూజచేసి మన • వేదము గణ్యత జూపగావలెన్
బరువడి క్రీస్తుమార్గమును • బట్టినవారల జంపివైచెదన్॥

భూలోకమున జన్మించిన ప్రజలెల్లరు కైవల్యము సంపాదించుట యవసరమయినందున క్రీస్తుమార్గమును విసర్జించి యీ వరదాన మొసఁగితిని. దానిని శాసనముగావించితిని. గావున నీశాసనమును దిరస్కరించి క్రీస్తుమతము నంగీకరించెడి రాజద్రోహుల హార్మ్యముల భూమట్టము జేయించుటయెగాక నట్టివారి దేహముల జిత్రవధలు గావించి చంపివేయునటుల నుత్తర్విచ్చితిని.

మంత్రి — దేవరచిత్తము మహాభాగ్యము.

దియోక్లాజియాన్ — మహాసంతోషము. సభాసదులారా! కొందరు ప్రచారకులు బయలుదేరి క్రీస్తువు దేవుని కుమారుఁడనియు మానవరక్షకుఁడనియు దేశమంతటను బోధించి యమాయకులగు ప్రజలను దమశిష్యులఁగావించుకొనుచున్నారు. కావున మనమందరము సంఘీభావమున గ్రీస్తుమతమును మన రాష్ట్రమున నాశనముఁ జేయవలసియున్నది. ఈ మేశ్యాను ప్రభువొసఁగిన వరదానమును గౌరవించవలసియున్నది.

(అందఱుఁ దమచేతులను దట్టి తమసమ్మతి జూపుదురు)

మంత్రి — ఓరే సేవకులారా! మన సిరియా దేశమునఁ గ్రీస్తుమతప్రచారకులుండఁగూడదనియు, ప్రజలెవ్వరున్నా మతము నంగీకరింపఁ గూడదనియు, నిందుకు వ్యతిరిక్తముగా వర్తించువారిని శిక్షింతురనియు, ప్రకటించుడు.

సేవకు — చిత్తం దేవర. (సిరియా రాజ్యమునఁ దండూర వేయుదురు.

అయిదవ రంగం.

(బజిలిసమ్మ చింతించుట.)

బజిలిసమ్మ — హా సర్వేశ్వరా!

సీ॥ రోమనురాజేంద్రుఁ • డక్షేమకుఁబాత్రుఁడై
దుష్టమేశ్యాసుఁడు • దొరికినాఁడు

దారికి శ్రీజేసునిఁ • గరుణను బ్రార్థించు
భక్తులహింసింపఁ • బ్రబలినాఁడు
ప్రబలియుఁ జట్టంబుఁ • బ్రకటించి ప్రజలకు
నీసడవరదాన • మొసఁగినాఁడు
ఒసఁగి రాజ్యములోని • నుత్తమపురుషుల
శిరసులదీయింపఁ జెలఁగినాఁడు

గీ॥ గురువులందఱు నీసుతునిఁ • గూడినారు
సత్యవేదమునంతటఁ • జల్లినారు
ఇంక నీభక్తులందఱి • నింపుదనర
నెట్లుఁగాపాడి ప్రోతువో • నెఱుఁగఁజాల॥

లోకనాథుఁడగు నేసు నాయకా! మీరు భూలోకమును రక్షింప నవతరించి ప్రజలకు బోధించిన ముక్తిమార్గమును జేకొను భక్తులందఱిని హింసించి వారికుత్తుకులఁ ద్రుంప నొక క్రొత్తశాసనముగల్పించి రాష్ట్రీయములకు నద్దానిని వరదాన మొసగియున్నాఁడు. ఇఁక నేమిసేయుదుము? ఎక్కడఁజొత్తుము నీభక్తులకుఁ దెఱ వెయ్యది. ఆపదోద్ధారకా! మాయాపదలఁ బాపుము. మమ్ములఁ గాపాడుము.

మత్త॥ ఎంత కఠినుండీ దురాత్ముఁడో • యెంచనిద్ధగలోపలన్
బంతగించెనిదేమి నీమత • భక్తసల్పుసుశీలురన్
సంతసంబుగఁ గొట్టిచంపను • జట్టమొక్కటివిచ్చె యో
చించి ప్రోవవె నీసుభక్తుల • చిత్తవీధిని మెచ్చుచున్॥

లోకరక్షకా! మేశ్యాసుఁడు ప్రకటించినఁ గ్రీస్తుమతనిషేధ శాసనమునుజూచిన నెంతటివారికైనను గుండియ లవియకమానవు. అట్టి భయంకరచట్టమునుంచి మమ్ములఁగాపాడుము.

ఉ॥ కావవె జేసువా! యిప్పుఁడు • కష్టమువచ్చె నిఁకేమిసేయుదున్,
సేవలొనర్చి నీమతముఁ • జేకొనువారల నిష్టభోగముల్,
బోవఁగఁ దోఁచి చంపుటకు • భూవరుఁడాజ్ఞ నొసంగెఁగాన నీ
కావుకుఁ జేర్చుకొమ్ము మము • కావనభూషణ దీనభూషణా॥

దయారసముగల తండ్రీ! నామొర నాలకించి నీవిశ్వాసులఁ

గీ॥ హా! గుణస్తోత్ర సత్పాత్ర • యబ్జనేత్ర!
హా! మురిపెములమూట! • యయనిధాన!
హా! సదాచారసంపన్న! • హా! ప్రసన్న!
నన్ను విడనాడిపోయితే • నాదు తండ్రీ!

అయ్యో! తండ్రీ! నీకే యిట్టిబట్టిదము చేకూర్చుకొని నా కడుపునఁ జిచ్చు పెట్టుకుంటిఁగదా నాయినా! ఎన్నఁడు దుఃఖము నుమాట నెఱుఁగని నాకు నెంతవంత చేకూర్చితివిరా? అన్నా! నీకై యెన్నియో వ్రతములుసల్పి నోచరాని నోములనెల్ల నోచి నిన్నొక కనకగిరి చందంబునఁగాంచి నీముద్దు మురిపెములతోఁ గాలము గడుపుచున్న నాకు నేటికీపాటు వాటిల్లఁజేసితివిగదరా!

సీ॥ సరిరాజసుతను నీ • చానగా గావించి
చూచుప్రాప్తమునకే • నోచనైతి
నిను రాజచంద్రుఁగా • నొనరించి మనసారఁ
జూచుప్రాప్తమునకే • నోచనైతి
మనకున్న సామంతు • లనయంబు నినుఁ బ్రొక్కఁ
జూచుప్రాప్తమునకే • నోచనైతి
నీకుఁ బుత్రులుగల్గి • నిల్వఁగఁ గనులారఁ
జూచుప్రాప్తమునకే • నోచనైతి
గీ॥ అయ్యయో! మందభాగ్యుఁడ • నైన నాకు
పుత్రకతిఁబుట్టి యిక్కట్లఁ • బోయఁజేసి
యాశలెల్లను భువిలోన • నణఁగద్రొక్కి
యిట్లు కత్తికి బలియైతి వే • కుమార॥

నాయనా! మేశాన్ప్రభుఁడనైన నాకు పుత్రుండవైన నిన్నీ లేఁతప్రాయంబున నెట్టిదుర్దశయందుఁ జూడవలసివచ్చె. నీపాటును దిలకింప నా ప్రేవులు తరుగుకొని పోవుచున్నవిగదా?

గీ॥ అకట సుకుమార! నిన్ను నే • నమితముగను
చలము బూనియు మదిలోన • జంపిచెడుగు
జేసికొంటిగ; యిఁకమీఁద • వసుధలోన
దిక్కు నాకెవ్వరయ్యయో • చక్కనయ్య॥

## పండ్రెండవరంగము.

(మేశ్యాసుఁడు, మంత్రి, కార్యదర్శి ప్రవేశింతురు.)

మంత్రి—ప్రభువర్యా! మీముఖవిలాసమును దిలకింపఁగా ముందటి చందముదప్పి వన్నె దరిగి చిన్నబోయియున్నది. కారణమేమి!

చం॥ తలపకుమయ్యలోఁగడ గ • తంబు దలంచిన నేమిలాభమో
తలచిన వత్తురే సుతుఁడు • దారయు నీకథ సాటివారిలో
నులకతనంబుగాదె యిఁక • నుల్లమునందున భార్యఁబుత్రునిన్
దలఁపక పెండ్లియాడి పరి • తాపముమానుము రాజశేఖరా!

మేశ్యాసుఁడు—మంత్రివర్యా! నీపలుకులు విన్నదత్యుత్తరంబులయ్యె నీవు నాహితంబుగోరువాడవని యెరుంగుదు. అయినను,

ఉ॥ పూనికతో వివాహమును • బొల్పుగనందెదగాక! వేగ నా
మానసమొప్పగల్గు నొక • మానిసి నాసతియౌనుగాక! నె
ర్జానగుణంబు లుండియును • చక్కసిరూపసియౌనుగాక! నా
సూనుని సోముగేరుముఖ • చోద్యముఁ జూచెడి భాగ్యమబ్బునో!

కార్య—ప్రభువర్యా! నీవు నీకుమారుఁడు శెల్వసుని ముఖముఁజూడవలయునన్న స్వర్గమునందే చూడవలయును. అదేకాక (అనేలోపల)

మంత్రి—కార్యదర్శీ! పురస్కారమునకు సమయముగాని తిరస్కారమునకుఁగాదు. మహాప్రభువు తనభార్యాపుత్రుని నిర్నిమిత్తముగ గోలుపోయి చింతిల్లుచున్నవాఁడు.

కార్య—అయితే—, ఇకద్వితీయవివాహ . మాచరించుటయు కలిమి వహించుననుటయు కలలోనివార్త.

మంత్రి—ఏమీ! సమస్త సామ్రాజ్యము తన చేతఁ నుండెగదా? ఆయన కోరికఁదీర నొక్క వనితామణిని వివాహమాడి ప్రతిష్ఠతో రాజ్య పరిపాలనము చేయఁగూడదా?

కార్య—అయినను మన ప్రభువుగారి యభిప్రాయమును గట్టిగాఁ దెలిసికొందము. (ప్రభువుతో) ప్రభువర్యా! ఇంమల కేమనెదరు?

మేశ్యాసు ప్రభువు—కార్యదర్శీ! నన్నేల వృథాజవితాశగలవానిఁగాఁ జేసెదవు.

ఉ॥ పోటుతనంబునన్ దుడుకు ♦ పోకలుపోవుచు "కూడదన్న" మీ
మాట నిరాకరించితి కు ♦ మారునిఁ జేడెను గోలుపోతి నా
కేటికి రాజ్యవైభవము? ♦ నేలినదింతియ చాలునాకు సొం
పేటికి భార్యయేటికిఁక ♦ నేలను రాజ్యమదేల చచ్చెదన్॥

మంత్రి—(చెవులు మూసుకొని) ప్రభువర్యా ఎంత మాటంటిరి! చచ్చినవారలుచచ్చిరి. మీరెందుకు చావవలెను.

* ఉ॥ కొమ్మలు గాలిచేవిరుగ ♦ గుంకటివేరసియూడఁ జెట్టు సొం
కమ్మెడబాసియున్న సహ ♦ కారముతీయని కాపుకాచునో
కమ్మని పూతఁపూచునో పి ♦ క ప్రముఖ ద్విజపాళిచేతఁ జి
త్తమ్మున కింపుగూర్చునొస ♦ దాతెరువర్లకు నీడనిచ్చునో॥

మేశ్యాసు—ఈవిధముగా నాగతి పరిణమించినది. మీ హితోపదేశములు నాకెంతమాత్రము రుచింపవు. నన్ను మన్నించుడు.

పదమూఁడవ రంగము.

(మేశ్యాసుఁడు మృతరంగమునకుఁ బ్రవేశించుట)
తన కుమారుఁడైన శెల్వాసును జూచి—

మేశ్యా—

సీ॥ హా! రాజకులభూష! ♦ హా! సత్యసంతోష!
హా! మంజులసుభాష! ♦ హా! సుపోష!
హా! వైరిసంహార! ♦ హా! కీర్తివిస్తార
హా! వాక్సుధాధార! ♦ హా! సుధీర!
హా! సత్యసుజ్ఞాన! ♦ హా! పుణ్యసంధాన!
హా! పూజ్యసమ్మాన! ♦ హా! విధాన!
హా! రత్నములరాశి! ♦ హా! యుద్ధసువిలాసి!
హా! శౌర్యగుణరాశి! ♦ హా! తురాసి!

* (ఈ పద్యము తిరుపతి వెంకటేశ్వర కవుల పాండవ విజయమున గనుపట్టును. దానియందు నాకుగల గణ్యతచే దానిని రంగస్థలమున జదివిన వినవలయుననభిలాషవొడమి యట్టిది వేరొకపద్యము వ్రాసినను స్వారస్యమునందు సమత్వము వహింపఁజాలదని ఈపద్యము నేవ్రాసితిని. ఈ విషయమునందు కవులు నాయెడ చౌర్యారోపణము సేయకుందురుగాక.)

దొరికి శ్రీ జేసునిఁ • గరుణనుఁ బ్రార్థించు
భక్తులహింసింపఁ • బ్రబలినాఁడు
ప్రబలియుఁ జట్టంబుఁ • బ్రకటించి ప్రజలకు
నీసడవరదాన • మొసఁగినాఁడు
ఒసఁగి రాజ్యములోని • నుత్తమపురుషుల
శిరసులదీయింపఁ జెలఁగినాఁడు
గీ॥ గురువులందఱు నీసుతునిఁ • గూడినారు
సత్యవేదమునంతట • జల్లినారు
ఇంక నీభక్తులందఱి • నింపుదనర
నెట్లుఁగాపాడి ప్రోతువో • నెఱుఁగఁజాల॥

లోకనాథుఁడగు నేసు నాయకా! మీరు భూలోకమును రక్షింప నవతరించి ప్రజలకుబోధించిన ముక్తిమార్గమును జేకొను భక్తులందఱిని హింసించి వారికుత్తుకులఁద్రుంప నొక క్రొత్తశాసనముగల్పించి రాష్ట్రీయములకు నద్దానిని వరదాన మొసగియున్నాఁడు. ఇఁక నేమిసేయుదుము? ఎక్కడజొత్తుము నీభక్తులకుఁ దెఱ వెయ్యది. ఆపదోద్ధారకా! మాయాపదలఁ బాపుము. మమ్ములఁ గాపాడుము.

మత్త॥ ఎంత కఠినుండీదురాత్ముఁడో • యెంచనిద్ధరలోపలన్
బంతగించెనిదేమొ నీమత • భక్తిసల్పుసుశీలురన్
సంతసంబుగఁగొట్టిచంపను • జట్టమొక్కటినిచ్చె యో
చించి ప్రోవవె నీసుభక్తుల • చిత్తవీథిని మెచ్చుచున్॥

లోకరక్షకా! మేశ్యాసుఁడు ప్రకటించినఁ గ్రీస్తుమతనిషేధశాసనమునుజూచిన నెంతటివారికైనను గుండియ లవియకమానవు. అట్టి భయంకరచట్టమునుంచి మమ్ములఁగాపాడుము.

ఉ॥ కావవె జేసువా! యిపుడు • కష్టమువచ్చె నిఁకేమిసేయుదున్,
సేవలొనర్చినీమతముఁ • జేకొనువారల నిష్టభోగముల్,
బోవఁగఁదోఁచి చంపుటకు • భూవరుఁడాజ్ఞ నొసంగెఁగానసీ
తావుకుఁజేర్చుకొమ్ము మము • తావసభూషణ దీనభూషణా॥

దయారసముగల తండ్రీ! నామొర నాలకించి నీవిశ్వాసులఁ

గాపాడుము. ఈ దురంతమునుండి వేదప్రసాదులఁ దొలగిం చుము. సిరియాదేశమున నీసత్యవేదమును స్థిరముగా స్థాపిం చుము. మమ్ము నీసన్నిధికిఁ జేర్చుకొమ్ము.

[శ్రీ జేసునాథుఁడు సాక్షాత్కరించుట)

కం॥ వందనము లోకరక్షక
వందనములు దేవదేవ • వైభవతిలకా
వందనము శిష్యభూషణ
వందనములు నీకు నీదు • పరమవిశేషా॥

జేసునా—భక్తాగ్రేసరీ!

ఉ॥ యేలొకొ నిట్లు చింతిలుట• నేలొకొ బాష్పకణంబులరాల్చియుఁ
జాలినిఁ జెందుటల్ వినుము•చక్కఁగ మోక్షము జేర్తునిన్ను; యా
జూలియనుండు హింసలలొ • జొచ్చిసుధీరతఁజచ్చినాకు స
త్సీలత సాక్షిఁగానిలుచు • సత్యముకప్పక మోక్షమందెడిన్॥

బాలా! జాలినొందకుము. నిన్ను మేశ్యానుని శాసనము నుండి విముక్తురాలినిఁ గావించితిని. నీయర్ధశరీరుఁడగు జూలియా నుఁడు శాసనమునఁజిక్కి హింసలొంది నాకు సాక్ష్యమిచ్చిముక్తి గాంచును. అతఁడు "వేదసాక్షి" కిరీటము సంపాదించుకొనును.

బజిలి—రక్షకా! నాయర్ధాంగుని హింసల నిరికించి నేను యేకష్ట ములొందక ముక్తికి రాజాలను. కాన నాకు జూలియానుని కష్ట ములఁ బాల్గొన వరమొసంగి నన్ను కృతార్థురాలనుఁ జేయుము.

జేసు—బాలా నావరమును గైకొమ్ము నా జిత్తమును గ్రహించి కృతార్థురాలవు గమ్ము. నీకోరికను మానుము.

బజి—తావక చిత్తమే నాకు మహాభాగ్యము.

[జేసునాథుఁ డదృశ్యుఁ డగుట]

బజి—ఇంకేమిసేతును? నాప్రియునిఁబాసి నెట్లుండుదును? దైవమా!

సీ॥ తల్లిగర్భమునుంచి • తరలి వచ్చినదాది
కష్టములెట్టివో • గాంచలేదు
బాలుఁడై విద్యకుఁ • బాఠశాలకుఁబోయి
పంతులుతో దెబ్బ • పడఁగలేదు

ఘనయశంబునఁ గోరి • కాంతారమున కేగి
పులులభయంబైన • బొందలేదు
తలిదండ్రియాజ్ఞలఁ • దలఁదాల్చి నెంచియు
మానసమున విన్ను • మఱవలేదు
గీ॥ అట్టి సుకుమారరత్నంబు • నంత్యమునకు
నిట్టిహింసల నెట్లుస • హింపఁగలఁడు?
పుణ్యశీలుండు నాభర్త • భూరియశుఁడు
భక్తపరిపాల సువిశేష • పరమశీల॥
తండ్రీ! పసితనమునుండి గోముగాఁ బెరిగి నేటికి పరమదుష్టుం డైన మేళ్యాసునిఁ జేజిక్కి హింసలు నొందవలసివచ్చె. అట్టి హింసలు నాభర్త సహింపఁగలఁడా?
సీ॥ శ్రీకరంబైనసీ • సీరియామండల
మంతట విఖ్యాతి • నందెనెవరు?
దవిలి పెద్దలయాజ్ఞఁ • దలదాల్చి నేప్రొద్దు
వినయ విధేయుఁడై వెలసెనెవరు
సన్యాసమఠముల • స్థాపించి సత్కీర్తిని
బొంది కాపాడిన • పుణ్యుఁడెవడు
సువిశేషమును ధాత్రిఁ • జొప్పఁడఁ బ్రకటించి
పుణ్యంబుఁ బెంచిన • పురుషుఁడెవరు?
గీ॥ పరుల దనవారుగాఁ జూచు • భక్తుఁడెవరు?
జనుల స్తోత్రంబులందిన • సరసుఁడెవరు?
నట్టి నాభర్త జూల్యనుఁ • • డవనిలోన
నెటుల హింసలనెల్ల స • హింపగలడు?
శివితేశ్వరా! నీకురానున్నఁ జిత్రహింసలనెల్ల నెట్లు సహింపఁ గలవు? దానిఁదలంచిన నాగుండియ లవియుచున్నవి. నిన్ను విడనాడి నేనూరడిల్లఁగలనా? నీకష్టములలోఁ బాల్గొనక తృప్తి నొందగలనా?
సీ॥ దేహ మస్థిరమనిఁ • దెలిసి వైరాగ్యము
గారవించిన మంచి • గలుగదయ్యె

తల్లిదండ్రులయాజ్ఞ దలఁదాల్చి నేఁప్రొద్దు
నుండిన సౌఖ్యంబు • నుత్తదయ్యె
నసిధారవ్రతము నే • యాధారముగఁగొని
నతిక్రమించిననుఁ గష్ట • వారదయ్యె
సన్యాసి మఠముల • స్థాపించి పుణ్యంబుఁ
గూర్చినఁ గష్టంబుఁ • గూలదయ్యె
సీ॥ దుష్ట మేశ్యాసుఁడదియేమొ • దుడుకుఁబడుచుఁ
జేసుభక్తుల హింసించి • చెండివేయ
నాజ్ఞఁబకటించియున్నాఁడు • అధిప! జూలి
యాను సర్వేశ! హింసల • నందగలవ?

(అని మూర్ఛిల్లుట, జూలియానుఁడు ప్రవేశించుట)

**జూలియా**—ఆహా! ఏమీ యాశ్చర్యము? నాయర్ధాంగిమదియేమో జాలిదూలి నేలఁబడియున్నది. (సమీపించి) ప్రేయసీ! ఓ ప్రేయసీ!

**బజిలి**—(మూర్ఛదేరి దిస్నగఁ జేచి) యేమయ్యా ప్రాణనాయకా!

**జూలియా**—జీవితేశ్వరీ! నీ విలాగు నేలఁబడి పరితపించుటకుఁ గారణంబేమి?

**బజిలి**—ప్రియమా! నీరియా రాష్ట్రాధిపతి మేశ్యాసుఁడు క్రీస్తుమత ద్వేషుడై విశ్వాసుల నందరిని హతమొనర్చ నొక శాసనము ప్రకటించియున్నాఁడు. అందుపై నేను శ్రీజేసునాథుని ప్రార్థింప నతఁడు ప్రసన్నుఁడై నీకు వేదసాక్ష్య కిరీటమునిచ్చిరి. నన్ను నీకష్టములలోఁ బాలొసగనందులకుఁ బరితపించుచున్నాను.

**జూలియా**—ప్రేయసీ! నీవు ప్రమాదమునొందుచున్నావు. కేవలము లోకరక్షకుఁడయిన జేసునాథుఁడు నాకొసగిన వరము మహత్తరమైనది. దానికై సంతసింపకఁ జింతించుచున్నావా?

సీ॥ దేవుఁ డనాదియై • దేవి శ్రీమరియమ్మ
గర్భములోఁ జేర • గతమదేమి?
జేరి తొమ్మిదినెళ్ళు • గోరి దేహముదాల్చి
నరుఁడుగా జన్మింప • నయమదేమి?

పుట్టి ముప్పదియేండ్లు • భూమిఁ జరించి తలిదండ్రి
నాజ్ఞల వర్తింప • నాయెనేమి?
దుష్టసైతానుని • దుండగంబులఁజిక్కి
నతనినిఁ దరుముట • హితమదేమి
గీ॥ జూదులందఱు నతనినిఁ • జోరుఁడనగ
క్రూరహింసలఁజిక్కియు • శ్లీవపైనఁ
బరులకైఁ దానుఁజచ్చుటఁ • పనియదేమి?
యరసి యుత్తరమొసఁగుము • యంబుజాక్షి॥

బజి—జీవితేశ్వరా ; భగవంతుఁడు మితిలేని కరుణాసముద్రుఁడును, మానవ రక్షకుఁడునై యున్నాఁడు కావున నతని మహిమ వర్ణింప నెవరివశము?

జూలి—శ్రీ సర్వేశ్వరుఁడు మానవులపై దనకుఁగల కరుణారసమును వెల్లడింప పరలోకమునుంచి భూలోకమున కవతరించి మరియాంబ గర్భమున జనియించి జూదుల హింసలలోఁజిక్కి భయంకరమైన శ్లీవమరణము గాంక్షించిరి; లోకమునురక్షించిరి. కావున మనకు సంభవించు కష్టము లతని కష్టములలో నొకలెక్కకు రావు. అందుకై నీవు భీతినొందకుము.

బజలి—చిత్తము.

గీ॥ ఆరునెలలకు నేను యీ • యవనివిడచిఁ
మోక్షరాజ్యంబులోపల • మోదమొంద
జేరవరమిచ్చె జేసు నా • శీర్వదించి
భవ్యగుణజాల సువిశేష • భక్తపాల॥

జూలి—పరమసంతోషము. అచిరకాలమున నేను శ్రీజేసునాథునిఁ జిత్తమీడేర్చి పరలోకమున కేతెంచెదను. చింతింపకుము.

గద్య॥ ఇది జేసునాథస్వామి వరప్రసాదలబ్ధ కవితాచిత్ర రేచర్లగోత్ర పవిత్ర, గంజి బంగారెడ్డిపౌత్ర, యిన్నారెడ్డిపుత్ర, బాలశౌరిరెడ్డి నామధేయ ప్రణీతంబైన శ్రీజూలియాను నాటకమున ద్వితీయాంకము సమాప్తము.



# శ్రీ జూలియాను నాటకము.

## తృతీయాంకము.

### మొదటి రంగము.

**మేశ్యాసు ప్రభువు దర్బారు.**

**మేశ్యా—** మత్తకోకిల

సంతసంబున రాష్ట్ర జనములు • సమ్మతిన్విహరింప సా
మంతులెల్లరు న్యాయమార్గ స • మాధి నిష్టలఁగూడి ధీ
మంతులై రిపునాశనంబును • మాను గన్బరికింప భూ
కాంతుపట్లను బౌరవితతియుఁ • గరుణఁజూపిరె ధీవరా॥

**మంత్రి—**

సకలజనములు రాజహితులై • చక్కఁగా మతమెల్లరన్
ప్రకటనంబును జేయుచుండిరి • ప్రాజ్ఞ వైభవ యంతటన్
వికలుఁడై కలుషంబులెల్లను • విస్తరిల్లగ జూలియన్
నొకఁడు క్రీస్తుని వేషమందున • నుల్లసిల్లెను జూడగన్॥

ప్రభువర్యా! భవదీయ క్రీస్తుమత నిషేధ శాసనమునకు వ్యతిరేకముగా జూలియానుడను నొక యోగి పుంగవుఁడొక సన్యాసి మతమును స్థాపించి యద్దాని నభివృద్ధికిఁ దెచ్చుచు గ్రీస్తు మత ప్రచారమును జేయుచున్నాఁడు.

**మేశ్యా—ఆహా!** క్రీస్తుమత శాసనమునం దిరస్కరించి గ్రీస్తు మతమును బోధించెడి యాదుర్జనునికి మదీయపురి పరిపాలనా విధానము దెలియ నట్లున్నది.

**మంత్రి—**అవును, అతనికిఁ బరిపాలనా విధానము దెలియనట్లె యున్నది.

మేశ్యాసు—కార్యదర్శీ! జూలియానుఁడను యోగిపుంగవుఁడు క్రీస్తు మత ప్రచారము జేయుచున్నాఁడఁట నీవు త్వరఁగావెళ్ళి యా దుర్జనునిఁ బట్టుకరమ్ము.

కార్య—చిత్తము. (అందరు నిష్క్రమించుదురు).

రెండవ రంగము.

జూలియానుఁడు, బజిలిసమ్మ కీర్తన.

1. మరియాకుమారకా రావా? మా-మనవులఁ జేకొనలేవా? ॥మరి॥
మరియాకుమారకా - మానవరక్షకా
కరుణించి మాజపము గైకొని బ్రోవవే ॥మరియా॥
2. జనుల రక్షింపనీ - జగమందు జనియించి
మనుజ స్వభావములో - మరణ మొందినజీవ ॥మరియా॥

జూలి—

ఉ॥ భాసుర జేసునాథసను • పాలనఁ జేయుము నీకు సాక్షిగా
దాసుని నిల్పినారు, మదిఁ • దప్పక హింస సహింప నాకు సం
తోషము నాకు మోసములఁ • దూరము జేయుము, నీవరంబుకై
దోసిలిలొగ్గినాడ భవ • దూర విచార సుధీర వేడెదన్॥

కార్య—(ప్రవేశించి) జూలియానుఁడా ఈ క్రీస్తుమునెక్కడ సంపాదితివి!

ఉ॥ ఎందున జూలియాన! యిపు • డేసుమతంబునఁజేర పూర్వికుల్
డెందమునందు నమ్మినతి • టీకలఁ ద్రోయుచు లేనిపోని యీ
నిందెయుఁ దెచ్చుకుంటివిఁక • నేరుపుగాదది మానవయ్య నా
వందన మాచరించెదను • వాదముభేదము లేకనుండుమా॥

ఇందు విషయమై మనప్రభువైన మేశ్యాసుఁడు యాగ్రహము వహించి నిన్ను హాజరుమునకుఁ దోడ్తెచ్చుటకు నాకు నాజ్ఞ యిచ్చియున్నారు.

జూలియా—అయ్యా!

ఉ॥ వారక పూర్వవేదముల • వాంఛనఁ జేసిచూడఁగన్
సారము దూరమయ్యె మదిఁ • జంచలమొక్కటియెక్కువయ్యె నే

దారియుఁ దోఁపదయ్యె నిజ • దైవము జేసుని గ్రీస్తువేదముల్
జేరినవాఁడ దప్పనిఁక • జెందెద మోక్షము కోపమేటికో॥

ఉ॥ కోటిన్నాసంగినన్ విడువఁ • గూడదు జేసుని సత్యవేదముల్
నేటికి మాటలింక మన • యేలికశాసన ముక్తిమానె; యా
ఝూటగు శాసనంబులను • జూచినభక్తుఁడు భక్తవత్సలుల్
మాటలెవీడ? నాకడను • మానుము మాటలు మూర్ఖచిత్తుడా॥

కార్య—(కోపముతో)

ఉ॥ అద్దిర జూలియానుఁడ! • మహాబుధులాదిగఁ బూర్వవేదమే
యొద్దికఁ బూని శ్రీశుపద • యుక్తిఁ జెలంగఁగఁ బూజఁ జేయుచున్
సిద్ధవిచారులై పరము • జేరినభక్తులనేకులుండ; నీ
బుద్ధివిహీనతన్ దలప • బోలునె నీకిది కూళ దుర్మతీ॥

ఓరి క్రూరా! తొందరపల్కులచే పూర్వమతంబులదిక్కరించి నిందించెదవు. నీపాలిట మృత్యుదేవత నిన్నిట్లు చలింపజేయుచున్నదా ఏమి?

జూలియా—కార్యదర్శీ! "జాతస్య మరణంధ్రువమ్మ"నుట నీవెరుగనిది కాదు. అట్టి తుచ్ఛమైన మరణమునకు భయపడువారెవరు? మనప్రభువు సత్యవేదము నిషేధించు శాసనమును బ్రకటించినంతమాత్రమున వెరచువారెవరు.

సీ॥ కమ్మని తేనియల్ • గైకొంచు తేటలు
వేముల భక్షింప • నెట్టులోర్చు?
పాలు నీరును వేరు • పరచెడి కలహంస
బురదగుంటలకేటుల • బోవనేర్చు
చిగురుటాకులఁదిని • చెన్నొందుకోకిల
వట్టిమ్రాకులకేలఁ • వాంఛఁ జూపు
చంద్రుని చూడుకలఁ • జెలగు చకోరంబు
చీకటికెందుల • జేరవచ్చు?

గీ॥ జేసునాథుని దర్శించి • యెల్లప్రొద్దు
భజనగావించు చిత్తంబు • పరమతంబుఁ

జేరవచ్చునే? యెంతటి ♦ చెనటివైన
కరుణధీర వినవయ్య ♦ కార్యదర్శి॥

కార్య—అరెరే! సేవకులారా! ఈ మత్త్రద్రోహులని యుపమాన వచనంబుల నాలకించితిరా? ఇతనిచర్యల నవలోకింప దొరతనమువారి శాసనము నుల్లంఘించినటులఁ జూపట్టెడి. ఇక నితని క్షమించుట శ్రేయోదాయకముగాదు. పట్టుఁడు, కట్టుడు, ఈడ్చుకరండు.

సేవకులు—చిత్తము (అని జూలియానుని పెడరెక్కలు విరచికట్టుట) కార్యదర్శి నిష్క్రమించును.)

జూలియా—జీవితేశ్వరీ!

గీ॥ చిత్రహింసలలో నేను ♦ జేరినాను
చింత జెందక మరముకు ♦ జేరి యచటి
కన్యలందరి గాపాడి ♦ కడనముక్తి
జెంది యులరుము కలకాల ♦ మందు సఖియ!

"ఋణానుబంధరూపేణ పశుపత్నిసుతాలయ" మను న్యాయమున ననుసరించి నేటితో నీకు నాకుగల బాంధవ్యము దెగినదనుకొనుము. ఇందుకై నీవు చింతింపక నాశ్రమముఁ జేరఁబోయి సువిశేషమండలి వైరాగ్యప్రభావమును ప్రబోధించి కాలముగడుపుకొనుము. తుదకు భాగ్యమైనమరణమునొంది స్వర్గపురి జేరుము. అచిరకాలముననే నిన్ను నే జేరవచ్చెదను.

బజి—ప్రాణేశ్వరా! తాము వైరాగ్యమున సంపాదించిన పుణ్యము దిగంతముల విజృంభింప మీస్థిరచిత్తముఁ గాపాడుకొని శ్రీజేసునాథునికి నిజమైన సాక్ష్యమొసంగి ముక్తినాశ్రయించుకొనుము.

జూలియా—మంచిది నీయాశ్రమమునకు బొమ్ము.

బజలిస—చిత్తము అని నిష్క్రమించును.

సేవకుఁడు—బలే పెండ్లాముర యిది నీ చావుకు మందుబెట్టినదిరో బాబు. అయ్యో దేవుఁడా! ఇదేమిచిత్రము? మగనికి చావువచ్చెనే యని యేడ్వక స్థిరచిత్తముగా నుండమని బోధించుచున్నది. స్థిరచిత్తముగానుంటె చావు దప్పదురా గుండాకొడక.

జూలియా — సేవకులారా!

ఉ॥ పాపముగాదె నన్నిపుడు ♦ బట్టుట కట్టుట బాధపెట్టుటల్
కోపముతోడ జేసువిల ♦ గుచ్చితులౌ నగశాఖి ద్రోయఁడే
దాపున లేదె భక్తజనతా ♦ పము దీర్పడె వేగరాఁడె యా
తాపసపోషణుండు నను ♦ దగ్గర జేర్చును బ్రజ్ఞమానుడీ.
ఇట్టి నన్ను మీరైనను గనికరింపరాదా?

సేవ — అవునవును. పెద్దలనాటి దేముండ్లను ముండమోయింప దలపడిన నిన్ను విడవవచ్చునా. మా దేముండ్లకు కోపమురాదా. మాదుంపదెంచవా. మమ్ముల కొన్నాళ్ళు బ్రతకనియ్యి. బుడబుడవర్లకము, బుద్ధిదెచ్చుకోనుము. త్వరగా రమ్మని యీడ్చుకొని వెళ్ళుట.

మూఁడవరంగము.

శెల్వాసుడు, మంత్రికుమారుడు.

శెల్వాసుడు — ఓమంత్రికుమారా! మన సేవకు లొక యోగీంద్రుని బెడరెక్కలను విరచికట్టికొని రాజవీధినీడ్చుక వెళ్ళుచున్నారు. ఆ యోగీశ్వరుడెవరు.

మంత్రికు — అతఁడు మనసహపాఠియైన జూలియానుడు.

శెల్వాసు — అయ్యో పాపము! ఆదుర్మార్గు లెందుల కాతని నిట్లు బంధించుకొని యీడ్చుకువెళ్ళెదరు?

మంత్రికు — అతఁడు క్రీస్తుమతస్థుడట. అతడుతనభార్య నన్యోన్యానురాగులై యోగమార్గము నభ్యసించి విరక్తులై యసిధారావ్రతబద్ధుడై "జేసునాధుఁడేలోకరక్షకుడని" బహిరంగముగాఁ బ్రసంగించుటచేఁ గ్రీస్తుమతనిషేధశాసనమునకు వ్యతిరిక్తులైనందున మీ నాయనగారి యుత్తర్వుప్రకార మతనినిఁ బట్టుకువెళ్ళుచున్నారు.

శెల్వాసు — అయ్యయ్యో! ఇదియేమి యన్యాయము? భూపాలురకు నాత్మసంబంధమైన విషయములలో నేమియవసరము? ఇంతలో దొరతనమువారి జోక్యము సమంజసముగాదు. ఎవరి యాత్మను వారే కాపాడుకొనవలెనుగాని దొరతనమువారు రక్షింపజాలరు.

మంత్రికు — మీ యభిప్రాయము శ్లాఘాపాత్రము. జూలియానుఁడు

సాటిలేని పుణ్యాత్ముఁడును, పరోపకార శీలుఁడును, అసాధారణ మేధాసంపన్నుఁడును, దైవవరప్రసాద పూరితుఁడైనందు నతని హింసించుట శ్రేయోదాయకముగాదు.

శెల్వాసు—అరెరే!

ఉ॥ చూచితెయాసుధీవరుని • చుట్టును గ్రమ్మియు లేశమాత్రముం,
యోచనలేకకొట్టుటల • నోర్చియు నాతఁడు దేవదేవనం,
గాచిభరింపుమంచనఁగఁ • గాంచగనామది చింతఁజెందెనే,
ద్రుంచెదదుష్టశీలురను • దుఃఖనివారణఁ బ్రోతుసాధునిం॥

మంత్రి కు—అవశ్యమతనిఁ గాపాడి పుణ్యముగట్టుకొనుము.

శెల్వా—మిత్రమా! ఆ యాశ్చర్యమేమిటి? దేవదూత లెందరోవచ్చి యా జూలియానుని విజృంభించి ముచ్చటించుచున్నారు. అదిగో! అతని శిరమోపరి భాగము నవలోకించుము.

మంత్రి కు—ఎక్కడెక్కడ?

శెల్వా—ఆ జూలియానుని శిరమువైపుఁ జూడుము.

మంత్రి—(చూచును. కాన్పించరు.)

శెల్వాసు—మిత్రమా! జూలియానుఁడు యతిశ్రేష్ఠుఁడైన దైవభక్తుఁ డగుటచే యతనికి దైవదూతలు ప్రసన్నమైరి. రమ్మురమ్ము మనమతని కన్నులార దిలకించి యాసాధుని బంధవిముక్తునిఁ జేసివత్తము.

(నిష్క్రమింతురు.)

నాలుగవ రంగం.

(సేవకులు జూలియానునివీధికిఁ దెత్తురు.)

జూలి—

ఆ॥ వె॥ యోరిపాపులార! • యొక్కింతయైనను
జాలిమెడలమీకు • సందెలేదె?
ఆత్మముక్తిఁజేర • నాధారమేమిటో
దెలియవలెను • మీరు ధీరులార॥

సోదరులారా! అనిత్యమైన శరీర సుఖేచ్ఛలకై మీరు నన్ను బాధించుచున్నారుగాని మీకుఁగల యక్షయంబైన నాత్మను

ముక్తిఁజేర్చెడి సదుపాయ మాలోచింపరై తిరి. నా మొుర నాలకించి యీ యాత్మల నరకసాగరంబునఁజేర్పక సుఖ రాజ్యంబునకు జేర్పుఁడు.

సేవకు—మాకుఁ జెప్పకురా నీమతముచ్చటలను! ఒక వేళ నీమతవిచారము నాలకించిన యెడల మాకు భూలోక నరకము దప్పదు. ఊరికె వాగకు నీకువచ్చినది నీవుచూచుకో, మాజోలికి మునకుఁ రాకుము.

జూలి—

గీ॥ అయ్యయో! జేసునాయక • యవనిలోన
నిట్టి మూఢులు నుందురే • యెచటనైన
నాత్మసువిచార మిసుమంత • యరయమయ్యొ
నేమిచేయుట దోచదు • యోచిచూడ॥

అయ్యలారా! నిత్యంసన్నిహితో మృత్యుః కర్తవ్యం ధర్మసంగ్రహ మనునటుల నొకనాఁడు మనమందరము చచ్చుట నిశ్చయము. మరణము సదా మన వెనువెంటఁ గాచుకొని యున్నది. తరువాత సర్వేశ్వరుని సన్నిధానమున కరిగి పాపపుణ్య విమర్శనలో నిలువవలసిన యవసరమున్నదిగదా? అప్పుఁడు మనము భూలోకమున సంపాదించిన క్రియలనుబట్టి మనకు మోక్షముగాని నరకముగాని లభించును. కావున నిచ్చట మన మమితముగా బుణ్యముల సంపాదించుట మనకర్తవ్యమైయున్నది.

సేవ—అరే! నీవేదవిచారము గట్టిపెట్టరాబాబు. మనప్రభువే మనకు ప్రత్యక్షదైవము. శ్రీవారిశాసనముల దిక్కరించి భూలోకనరకమును సంపాదించుకొనుట బుద్ధిమంతుల లక్షణముగాదు.

జూలి—అయ్యలారా! భూలోకనరక మనిత్యమైనది. పరలోకనరకము నిత్యమైనది. మన ప్రభువు మనకు శరీరసంబంధుడుగాని, యాత్మసంబంధుడుగాడు. మనల సృష్టించి కాపాడెడి సర్వేశ్వరుఁడు మనయాత్మ సంబంధమైన ప్రభువు. కావున శ్రీవారిచిత్తానుసారము వర్తించి మోక్షరాజ్యమును సంపాదించుకొనవలెను.

సేవ—ఓరి జూలియానుఁడా! ఇఁక నీబోధను గట్టిపెట్టుము. నీపివేష

ముసు వేసికొని యోగివైతివి. మాకీశ్రమ నేలసంపాదించి పెట్టి
దవు. నోరుమూసుకో.

(శెల్వసుఁడు, మంత్రికుమారుఁడు ప్రవేశింతురు.)

శెల్వ—

ఉ॥ పావనిదూర! కష్టసుఖ భాగమునందెడ ప్రేమఁజూపు ని
న్నాపదఁ బెట్టు మాతలను ; నంతము జేసెద నాత్మలోపలన్
శ్రీవరమేశు జేసువర ! సేవలొనర్చెద రూఢితోడ మీ
ప్రాపును జేరినాఁడ నను ! బాలన సేయవె ప్రస్తుతించెదన్॥

జూలి—శుభమస్తుగాక! నిన్నా జేసునాథుఁ డతిరయమున రక్షించుగాక! నీవిశ్వాసము స్థిరపడునుగాక! నీప్రతిజ్ఞ జయమగునుగాక!

సేవ—ఏమయ్యా రాజకుమారా! నీకు పిచ్చపుట్టినదా ఏమి? ఈమతద్రోహుని పాదములు పట్టుచున్నావు. ఛీఛీ! లేలే.

శెల్వ—(లేచి) ఓరిసేవకులారా! ఈసాధుసజ్జనుఁ డేమి యపరాధము గావించెను? సత్యదేవుండైన జేసునాథుని బూజించినంతమాత్రమున నిట్లు హింసింపవచ్చునా? మతద్వేషశాసనముల బ్రకటింపవచ్చునా?

సేవ—ప్రభువా! ఇతఁడు రాజశాసనముల దిరస్కారము జేయవచ్చునా? మనపూర్వ దేముండ్లను దిరస్కరించినిందింపవచ్చునా? వారిపూజాపురస్కారము మానవచ్చునా?

శెల్వ—అవశ్యము మానవచ్చును. సత్య మెచ్చట నున్నదో దాని నామోదింపవచ్చును. నేనుకూడ శ్రీజేసునాథుని సత్యవేదమును జేకొంటినిఁ గావున మీరు యీభక్తాగ్రేసరుని విడువుఁడు లేనియెడల మీగతుల నాలోచింపుఁడు.

సేవ—ఓహో! శెల్వసా! ప్రభువు కొడుకవు. నీవే శాసనములఁ దిరస్కరించినయెడల దాని లక్ష్యపెట్టువారెవరు? లేలేవయ్యా! మీ నాయనఁ జెంతకుఁ బోదము. నీకీపనులు తగునేమో చూతము.

(అని పట్టిగుంజి పెడరెక్కలు విఱిచి కట్టఁబోగా)

శెల్వ—(కోపముతో)

కం॥ అధమ పిశాచములారా!

వదలక నామీఁదికిపుఁడు • వచ్చిన మిమ్ముల్
సదమల జేసుని కృపచే
నిదిగో! భువి ధూళిఁజల్లి • యిలఁ బడఁద్రోయన్॥

మీకుఁ బుత్రవాత్సల్య మున్నయెడల త్వరఁగా మమ్ములవిడ చిపొండు.

సేవ—ఓరి దుర్మార్గుడా! నీధూర్తతన మేల? ఇదిగో చూడుము మా దెబ్బ, వదరుబోతులైన మిమ్ముల నిద్దరి బట్టుకొని భూపాలునిఁ గడకుఁ గొంపోయెదను. (అని కట్టబోగా)

శెల్వ—

కం॥ జేసుని భక్తుల మీరలుఁ
భూసురమతి దెలియలేక • పాపాత్ములరై
గాసినిఁ బెట్టెద రిదిగో!
వేసితి భువి ధూళిమీకు • వేసమడంగన్॥

ఓ సర్వేశ్వరా! ఈదుర్మార్గుల దేహములు భగ్గున మండి పో వునుగాక (అని దుమ్ముఁ జల్లును)

(సేవకులు శరీరమును విదల్చుకొనుచు బోవుదురు).

అయిదవ రంగము.

(మేశ్యాసుఁడు, మంత్రి ప్రవేశింతురు).

మేశ్యాసుఁడు—మంత్రివర్యా! ఆఁ జూలియానుని కడకేగిన కార్య దర్శి యింకను రాలేదు. అతఁడు మన శాసనము తిరస్కారము జేసినట్టుగాఁ గన్పట్టుచున్నది.

మంత్రి—నాకు నదేరీతిగా దోఁచుచున్నది. లేనియెడల ఆతఁడింత యాలస్యమేల చేయును.

సేవకులు—(పరుగెత్తి) ఓ ప్రభువా! సస్తిమి, సస్తిమి. నీ కొడుకు శెల్వాసు ప్రభువు రాజవీధి యందతనిఁ జేరి నమస్కరించి యాతని శిష్యుండై నేల దుమ్ము మంత్రించి మాపైఁ జల్లెను. మా దేహాలు కాలి భగ్గున మంటలుపుట్టెను. మా కాళ్లు చేతులు నెండి పోయి నవి చూడుఁడు. ఇఁక మీ నౌకరొల్లము. మాపిల్లల పుణ్యాన నెట్ల గో మా ప్రాణములు దక్కించుకొని వస్తిమి. ఇఁక మీ యిష

ప్రకారము బనులఁ జరిగించుకొనుఁడు.

మేశ్యా—మంత్రిశేఖరా! ఏమిటీచిత్రము? నాకుమారుఁడేమి; క్రీస్తుమత మంగీకరించుటేమి? ఛీఛీ యిది వట్టికల్ల. ఇందుల కేమనెదవు?

మంత్రి—సేవకులారా! నిశ్చయమేనా యీవార్త,

సేవకులు—సత్యము దేవరా.

మేశ్యాను—ఇప్పుడాదుర్మార్గుఁ డెచ్చట నున్నవాఁడు?

సేవ—శెల్వనుప్రభువుగారి ముంగటనే యున్నారు.

(అందరు నిష్క్రమింతురు)

ఆరవ రంగము.

(జూలియానుఁడు—శెల్వనుఁడు.)

శెల్వను—

కం॥ అయ్యా! యీవిధమున నిను
గుయ్యెడఁ జేతులనుగట్టి • కొని చయ్యన నా
కయ్యెడలకుఁ గొంపోయెద
రయ్యా నాకెరుకఁ జేయు • మయ్యా కరుణన్॥

జూలి—

గీ॥ జనుల రక్షించు దీక్షతోఁ • జగమునందు
మనుజరూపముదాల్చి స • న్మాన్యుఁడగుచు
సిలువ మరణమునొందిన • జేసునాథుఁ
డనఘుఁ బ్రార్థింప మాతండ్రి • యనయుఁడగుచు
నన్ను శిక్షింపఁ బిలిపించు • చున్నవాఁడ॥

అందువలన నాకుఁ జిత్రహింసలతోఁగూడిన మరణ మెదురు చూచుచున్నది. నేను దాని నతి కుతూహలముతోఁ జేకొను చున్నాను.

శెల్వను—భక్తాగ్రేసరా! నేను నీచిత్రహింసలలోఁ బాలుపుచ్చుకొనెదను. కావున నాకు శలవిమ్ము.

జూలి—నీవు లోకరక్షకుండయిన జేసునాథుండు నిజమయిన దేవుండనియు నిజమైన మనుష్యుండనియు విశ్వసించితివేని నీ కోరిక నీకుఁ దప్పక సిద్ధించును.

(మేశ్యాను, మంత్రి ప్రవేశింతురు.)

మేశ్యాను—

ఉ॥ ఔర కుమార! నీనడత • లన్నియుఁగాంచ విచిత్రమయ్యె; నీ
క్రూరుఁడు జూలియానుకడఁ • గూడియుఁ గ్రీస్తునినమ్మి దూతలన్
ధీరతతోడఁ గొట్టియిటు • దేహములన్నియు గాల్చి వేల్చి బల్
శూరుఁడవైతివంట యిది • శూరతయౌనె మరూహ పెంపరీ॥

ఓరీ! నీవీ మాంత్రికునిఁ జేరి క్రీస్తువేదము నంగీకరించి సేవకుల గొట్టితివఁట. ఇది ప్రభువంశోద్భవుడవయిన నీకు దగునా? రాజశాసనము దిరస్కరింపవచ్చునా? ఇంతటనైన మీరు జ్ఞానము దెచ్చుకొని దొరతనమువారి శాసనమునకు లోబడి వర్తింపుఁడు. లేనియెడల మీకు చిత్రవధలతోఁగూడిన మరణశిక్ష విధించెదను.

శెల్వ—

ఉ॥ ఏటికినాన నిట్టులన • నేనుని వేదము దప్పవచ్చునే
సూటిగ జూలియానుముని • చోద్యముగంటిఁ; బరాత్ముదూతలి
చ్చోటికివచ్చి యీపురుషుఁ • రహస్యము దెల్పివెళ్ళి రీ
మాట నిజంబు కాంచ నను • మానము లేదిటులాడనేటికో॥

నా కన్నులారఁ జూచితిని. విశ్వసించితిని శ్రీ జేసునాథుఁడు నిజమైన లోకరక్షకుడుగావున నన్నమన్నించి రక్షింపుడు.

మేశ్యా—

శా॥ ఓరాదుర్మతి! యస్మదీయమగు వం • శాచారముల్ మాని నీ
వేఱేయోచనతోడఁ గ్రీస్తుమతమున్ • వేగంబుగన్ జేరఁగా
దారిం బట్టియు జూలియానుని పయిం • దాక్షిణ్యమున్ జూపి బల్
శూరత్వంబు వహించితీవు నిలుమా • చూతున్ బ్రతాపోన్నతుల్॥

శెల్వ్యాను—

మ॥ జనకా! విన్నప మాలకించు మదిలోఁ • జర్చింపఁగా జేసువే
ఘన సర్వాత్ముఁడటంచుదోఁచె వినవే • కార్పణ్యమింకేల నా
యనఘున్ వేడెద జూలియానుని నను • న్నామార్గమందుంటమీ
గనుకూలించి దొలంగ జేయగదవయ్యా • నన్ను పోరాదకన్॥

నాయనా! ఆసన్నుఁ దాఁగుఁడగు జేసునాథుండే మోక్షనాథుండ నియుఁ బ్రసన్నవదనుఁడనియు నిర్ణయించుకొంటిని. కాన నావిన్న పము నాలకించి నన్ను యీజూలియానునిమన్నించి క్షమించుఁడు.

మేశ్యా—

ఆ॥ వె॥ ఏమిజూలియాన! • యెంత జేసితివిర
నాదుపట్టికేమొ • నమ్మఁ జెప్పి
మాయ మతము సేర్చి • మరియిద్ద రేకమై
త్రుళ్లిపడెద రిదిగోఁ • ద్రోతు జెఱను॥

ఆ॥ వె॥ ఓరి దూతలార • యూరక క్రీస్తునిఁ
జేరినట్టివీరి • శీఘ్రముగను
హీనవాసనల న• హితమతంబైన
చీకటింటఁ జెఱను • జేర్చిరండు॥

మరిన్ని, ఈ యవివేకులు మన పూర్వదేవుల నారాధించెద మని యొప్పుకొనువఱకు జిత్రహింసలఁ గావించి వీరి గర్వభంగము జేయుఁడు.

సేవకు—చిత్తము।

శెల్వాసు—నాయనా! ప్రపంచమునఁ గోపముగలవారెవ్వరు ఘనతి నొందియుండలేదు. ఇది నిన్ను దప్పక గోడుఁజెందించును.

(అందరు నిష్క్రమింతురు)

(బజిలిసమ్గ)

ఏడవరంగం

బజి—అయ్యయో! నేనేమి సేయుదును? భక్తిశిరోమణియైన నాభర్త జూలియానుని దుష్టమతియైన మేశ్యాసుడు హీనవాసనలుగల చెరసాలలో బంధించెను. హా జీవితేశ్వరా! నీ సుగుణముల నెట్లు మరవఁగలను! నీ యిడుముల నెట్లు వినగలను? నా పరితాప మెట్లు దీర్చుకోఁగలను?

గీ॥ జననొసంగిన యాజ్ఞ • జవదాటఁజాలక
సనఘువై నన్ను బెం• డ్లాడినావు

వ్యామోహమున నేను • యాయాసపడఁజూచి
వైరాగ్యమును సదా • నేర్పినావు
భూలోక సౌఖ్యముల్ • బుద్బుదంబులటంచు
స్థిరముగా నాకు బో • ధించినావు
దారాళ పుత్రాశ • ధనయాశలనియెడి
భ్రమను నాలోపలఁ • బాపినావు
గీ॥ తుదకు నసిధారవ్రతమును • హృదయమునను
బదిలపరిచియు శ్రీజేసు • భక్తియందు
నిలపినాఁడవు ప్రాణేశ • నిన్నుయిపుడు
ధరణి గాపాడువారెవరు • ధన్యచరిత॥
(హా జీవితేశ్వరా) !
సీ॥ శ్రీజేసునాథుని • చిత్తము నెరవేర్ప
సేరియాప్రభు జేయి • జిక్కినావ?
పుడమిపై భక్తులఁ • బ్రోదిసేయఁగ నెంచి
హీన హింసలను స • హించినావ?
సత్యవేదము నిల్ప • సాక్షిగానిలచి యా
కఠినమౌ చెఱలోని • కరగినావ?
అసమాన విశ్వాస • మంతటవ్యాపింప
ఘోరమౌ మరణముఁ • గోరినావ?
గీ॥ నీసహోదరులందరి • నిలిపి యిచట
భూరివైరాగ్యమును స్థిర • పరచినావ?
నాసహోదరులందరి • నాకు నొప్ప
గించి దుఃఖంబులో నను • ముంచినావ?

ఇఁక నేనీయాశ్రమవాసుల నెటుల గాపాడుదును? ఎటుల నో దార్చుదును? నేనెటులజీవింతును? (నిదానించి) సహోదరిలారా! నాకవసాన కాలము సమీపించినది, త్వరఁగ మనస్వాములవారిని బిలువుడు. నాకవస్థభ్యాంగమవసరముగా నున్నది.

సహోదరి — అమ్మా మీరు భీతిఁజెందకుడు. మాకు మనోవ్యాధి దప్ప మరేమియు వ్యాధిలేదు.

బజి—త్వరగా స్వాములవారిని బిలుచుకొని రమ్ము.
సహో—చిత్తము (అని వెళ్ళును.)
బజి—
సీ॥ దైవమా! నాభక్తి • తగనీకు సాక్షిగా
పుడమిపై నిలిచెను • బ్రోవవయ్య
ప్రభునాజ్ఞ నావిభుఁ • బట్టికొట్టెడివేళ
భూరి కృపామతిఁ • బ్రోవవయ్య
ఎరుఁగక శిక్షించు • క్రూరులక్షమియించి
నావిభుఁ గాపాడి • బ్రోవవయ్య
చిత్రహింసలలోనఁ • జెదరక నీభక్తి
భావములోనిలిపి • బ్రోవవయ్య
తే॥ కష్టనిష్ఠుర సమయము • కలిగినపుడు
నీకుగల ప్రేమ స్థిరము • నిల్పవయ్య
మరణమొందిన తదుపరి • మహిమదనర
పరమపదవిచ్చి విభునిఁ గా • పాడుమయ్య॥

(మూర్ఛిల్లుట, సహోదరీ లామెను మంచముపై పరుండబెట్టుట)

బజిలిసమ్మ—(శీతోపచారముల మూర్ఛదేరుట)
సహోదరీలారా! నేను మిమ్ము విడచిపోవు కాలము సమీపించినది! మీరెంతమాత్రము మీస్వాంతముల జంతింపక క్రమముల ననుసరించి దైవభక్తిలో నిల్చి శ్రీజేసునాధుని కృపకు పాత్రులగుడు.

2 సహోదరీ—అట్లాగే తల్లీ! మీదేహము వణకుచున్నది కావున కొంచెము నీమంచముపై బవళించుడు, స్వాములవారువచ్చి మీకవస్థభ్యాంగము నివ్వగలరు.

గురువు—(ప్రవేశించి) బజిలిసమ్మా! నీకు యవస్థభ్యాంగము కావలయునా? (అని చెయిఁ జూచుట)

బజి—అవునుస్వామీ! నాయాత్మ నాదేహమును విడిచి వెళ్ళుటకు త్వరబడుచున్నది. కావున నాకు యవస్థభ్యాంగము నిచ్చుటయే

గాక పాపుగారి యాశీర్వాదమునిచ్చి దివ్యసత్ప్రసాదము దయ చేయుఁడు.

గురువు—అవును నీత్వరితము నవలోకింప సందియము గలుగు చున్నది. ఇదిగో అవస్థభ్యాంగము నిచ్చుచున్నాము. (అన్నినిచ్చి సత్ప్రసాదము నిత్తురు)

బజి—జేసు మరియమ్మా జోజప్పగారా! నా యాత్మమును మీ కరములం దిడుచున్నాను. నన్ను రక్షించండి. (అని కన్నులు మూయును)

గురువు—(చూచి) సహోదరులారా! బజిలిసమ్మ స్వామి సన్నిధానమున కేగినది. ఈమెకు సుహాభాగ్యమైన మరణము దొరకినది.

అందరు—అయ్యయ్యో (అని గోలఁ జేయుదురు)

గురువు—సహోదరీలారా! మీ రేల పరితపించెదరు. బజిలిసమ్మ మహాదివ్యతరమైన మరణమొందినది. ముక్తికి పాత్రురాలయినది. నేను శ్రీజూలియానుని దర్శింపవలసిన యవసరమున్నది. అచ్చట మేశ్యాసు ప్రభువు భార్యకును, అతని కుమారుఁడు శెల్వాసుకును జ్ఞానస్నానమివ్వవలసియున్నది. కావున నీమె భూస్థాపితము త్వరగాఁ జేయవలయును.

ఎనిమిదవ రంగము.

చెఱసాల (కాపలి భటులుందురు)

(మేశ్యానుని భార్యయును అమె సేవకురాలును వత్తురు)

రాణి—అహాహా! కాలమెటువంటి మార్పులదెచ్చునే చెలీ,

ఉ॥ వన్నియఁ దెచ్చుచుక్కగంటయు • నారిఁ గల్గియునై ననాకుబల్
పున్నెపుపంటలై మెఱయు • పూచిన సుగుణంబులట్టిశోభమైఁ
గన్నులపండువై దనరు • కాంచన హార్మ్యములన్ని పాసి యీ
కన్నులఁ జూడఁగావలసె • గష్టముహా! చెఱయందుఁబుత్రునిన్॥

చెలి—అవునమ్మా! కాలవిధి కేమి జేయుదము.

రాణి—(కుమారుని సమీపించి) నాయనా సుకుమారా!

శెల్వాసు—అమ్మా! మీకు నేకవందనములు. మీర లీ చెఱసాలకు విచ్చేసిన ముచ్చటలేమో తెలవిండు.

రాణి—నాయనా!

గీ॥ పూర్వమతమును విడనాడి • పుణ్య క్రీస్తు
మతముఁ జేపట్టి తండ్రిచే • మరణమొందఁ
జెఱలో జొరబడి హింసల • జెందుచుండ
గా సుకుమార నేనెట్లు • గాంచగలను॥

పుత్రకా! దూరమాలోచింపుము. నాకడుపుకు చిచ్చుబెట్టకుము. మన వంశమునకుఁ గళంకము జేఁగూర్పకుము. క్రీస్తుమతమందలి నీకోరికను త్యజించుము. నన్నానందింప జేయుము.

సెల్యూకసు—అమ్మా! త్వరపడకుము.

ఉ॥ నమ్మితి జేసునాధుఁ గరు • ణాకరునాత్మ శరణ్య మూర్తినే
నమ్మితి దీనవత్సలుని • నమ్మినవారల మోక్షరాజ్యముఁ
జెమ్మదితోడఁ జేర్పఁగల • నేతను నామహానీయు సత్కృపన్
నమ్మితిఁ దల్లి తండ్రిపర • నాయకుఁడాతఁడె యెంచి చూడఁగన్॥

గీ॥ కానన జేసుసేవల • మానజాల
నాపదలఁబాపి భక్తుల • నాదరించి
కాచు పరమాత్ముఁడుండ నీ • కష్టదశలు
మమ్ముఁ జేరవుపోవమ్మ • మగుడినగరు॥

కాన నీ ప్రసంగము లనవసరములు. నీ యంతఃపురమునకు బొమ్ము.

రాణి—కుమారా!

ఉ॥ పాలను బంచదారయును • పాకము చేసియు పెట్టునాఁడు బల్
మేలగు హల్వ వండి మది • మెచ్చఁగనిచ్చుచుఁ బెంచునాఁడు నీ
తో లలితంబుగాఁగలసి • తోషముదీరఁగ బల్కునాఁడు నీ
జాలముఁ జేయునాఁడుమది • సాకిన తల్లినిగాదె పుత్రకా!

తల్లితో నిప్పుడు పనితీరినది కాన నన్నుఁ దిరస్కరించుచున్నావు. ఏరుదాటి తెప్పకొయ్య నేట్లో వేసిన చందంబయ్యె. ఇఁక నిన్నేమందును?

సెల్యూకసు—అమ్మా! నీవు నన్ను బెంచి కాపాడినమాట నిజము. ఇప్పుడు వానిఁదలఁచి నన్ను దెప్పిన ప్రయోజనమేమి? ప్రస్తుత కార్య

ము విచారణీయముగాని గత జలసేతు బంధన మేల?

రాణి—అయితే, నిన్ను గన్నతండ్రిగారు శలవిచ్చినది వినుము.

గీ॥ ఏక పుత్రుఁడవని మది • నెన్నుమనియె
నొరులకై పగఁ బూనుట • యొప్పదనియె
బాల్యనైజపు బింకముల్ • పాయుమనియె
జనకు నాజ్ఞల విడనాడ • సాగదనియె॥

కావున నీకుఁగల క్రీస్తుమతానురాగము నుద్యజించి మన కుల దేవతలను బూజించి కీర్తిగాంచి మమ్ము నదరించుము.

శెల్వాసు—

గీ॥ తండ్రియైనను గురువైన • దాతయైన
గాని పనిఁజేయుమనఁ జేయఁగలఁడె నరుఁడు
ధరణిఁబాలిచ్చి పెంచిన • తల్లియైన
విసముసంగిన గుడుచునే • పిన్నవాఁడు॥

రాణి—బాలకా! దేహములనిత్యములు మాటలే శాశ్వతములుసుమా!

శెల్వాసు—కనుకనే,

ఉ॥ పుట్టితి రాజవంశమున • భూజనులెల్లరు సంతసింపఁగన్
బట్టితి రాజలాంఛనము • భాసురఖడ్గము చేతులందు నే
గొట్టితి శత్రుసంఘములఁ • గూరిమితో బుధులెల్ల మెచ్చఁజే
పట్టితిఁ గ్రీస్తు వేదమును • బాయఁగఁజాల విచారమేటికో॥

అమ్మా! కరుణాసముద్రుఁడైన జేసునాథుఁడు నన్ను ముక్తిఁ జేర్ప సంకల్పించుకొని యున్నాఁడు. అట్టి ముక్తి రాజ్యమునకు నీవర్హురాలవు కానందుకు జింతించుచున్నాఁను. నన్ను నవమాసములు మోసి కనిపెంచి పెద్దఁ జేసినందులకు నిన్ను ముక్తిఁ జేర్పఁ గలుగుదునేని నేను ధన్యుండనగుదు. కావున నీకన్నులను దెఱచి నీయాత్మస్థితిఁగతుల నవలోకించుము.

(చెఱసాలలో మల్లెపువ్వుల సువాసన వీచును)

రాణి—నాయనా! ఈ చెఱసాల దుర్గంధ వాసనలచే విజృంభించి యున్నదని మీతండ్రి చెప్పియున్నాఁడు. దానికి విరుద్ధముగా సువాసనలచేఁ బరిమళించుచున్న దివ్యతేజమున వెలుఁగుచున్నది.

దీనియందలి సత్యమేమి?

శెల్వాసు—అమ్మా. ఇది పూర్వము దుర్గంధమున కునికిపట్టైనను.

ఉ॥ మానసమందు మేము యను • మానములేకయ నమ్మినట్టి యా
మానవరక్షకుండు పర • మాత్ముఁడు దైవము జేసునాథుడే
పూనియు నీచవాసనలు • పోకడఁజేసి సువాసనల్ బిటన్
మానుగఁ జేర్చు నమ్మ యిఁక • మానుట నేవిధి క్రీస్తువేదమున్॥

ఇటువంటి మహత్తుఁగల క్రీస్తువేదమును ద్యజించిన మానవునికి కైవల్యము లభించునా! ఇఁకనైన నా హితోపదేశమునందు విశ్వాసముంచి యాత్మరక్షణోపాయమును నాలోచింపుము.

ఉ॥ జేసుని నమ్మవమ్మ యతి • శీఘ్రము మోక్షము నందవమ్మ నీ
గాసియు మానవమ్మ యిఁకఁ • గారణ కర్తయుఁ బాపనాశియున్
యేసువుకన్న వేరె పర • మేశుఁడు దైవము లేదు కాన నీ
దోసిలియొగ్గవమ్మ భవ• దోషము ద్రుంచును మోక్షమిచ్చెడున్॥

కావున నీమది నావంతయు సందియమొందక శ్రీ జేసునాథునియందు నీ విశ్వాసము స్థిరపఱచుకొనుము. అతఁడు తన పితచిత్తముచొప్పున నీకు కైవల్యమొసంగును. అచ్చట మనమందరముఁ జేరి కలంతకాలము పరమానందమును నోలలాడుచుండగలము.

రాణి—పుత్రకా! నీప్రసంగమున నావంతయు నబద్ధమున్నట్లు కన్పించలేదు. (తనలో) నాకుమారుఁడు క్రీస్తువేదము నవలంబించుటకు దగినంత కారణము లేకపోలేదు. నేనుగూడ వానిలోఁ జేరి ముక్తి నొందుటయె యుత్తమము. అయితే నేను సీరియా దేశపు ప్రభువు భార్యనై యనాదరణీయమై పౌరతనమువారిచే విరోధింపఁబడిన క్రీస్తువేదమునం జేరినయెడల పదుగురు నిందించుటయే గాక నన్నుఁగూడ హింసింతురు. (ధైర్యముతో) అయినను యనిత్యసుఖముల కాశించి నిత్యసౌఖ్యములఁ బోఁగొట్టుకొనుట మానవలక్షణముగాదు. శరీరహింసలను, లోకనిందల నెన్నియైన భరింపవచ్చునుగాని నరకాగ్నిబాధ నొక్కనిమిషము భరింపఁ దరము

గాదు. నన్ను నావిభుఁడు హింసించినను పట్టి ప్రాణముఁ దీయించినను లోకులు నిందించినను సరి నేను క్రీస్తు నంగీకరించెద. (ప్రకాశముగా) కుమారా! దివ్యమానుష రూపుఁడైన శ్రీ జేసు నాథుఁడే మానవరక్షకుఁడని విశ్వసించుచున్నాను. జూలియానా! ఇఁకమీరు నాయందు సందియమొందక మీలోఁ నన్నుఁ జేర్చుకొనుఁడు.

జూలి—మంచిది మీయభీష్టము నెఱవేరునుగాక.

చెలి—భక్తాగ్రేసరులారా! నేను ప్రస్తుతము విశ్వసించిన శ్రీ జేసు నాథుఁడే లోకరక్షకుఁడని విశ్వసించుచున్నాను. కావున నన్ను మీలోఁ జేర్చుకొనుఁడు.

జూలి—సోదరీ! మేము వెళ్ళుచున్నమార్గము మోక్షమునకు హైరోడ్డు వంటిదిగాని లోకమునకు మహాభయంకరమైనది.

చెలి—లోకముతో నాకిఁక సంబంధము లేదు. మిత్రహింసలను లక్ష్యపెట్టను, ప్రాణముపై నాకింత తీపిలేదు.

జూలి—మంచిది దైవానుగ్రహము నీపై వచ్చుగాక.

గురువు—(చెఱసాల ప్రవేశించి) జూలియానుఁడా! జయమగుగాక.

జూలి—మీచిత్తము నాభాగ్యము గురువర్యా! మీరాక కానందించుచున్నాను. మీరాక నాకమితానందము గలిగించినది. ఎందుకనిన:

ఉ॥ శ్రీమరియాంబ పుత్రుఁడగు • చే ధరపాలసుతుండు రాణియున్
ప్రేమల జేసునాథుని ని • వేక చరిత్రము విచ్చి యీ సెలన్
మానుకరీతిఁ జేరి • సుమానసులై దరిఁ జ్ఞానస్నానమున్
వేమరు వచ్చి వేదమునఁ • గోరి లిఖింపుచుం గోర్కెదీరఁగన్॥

గురు—మీసత్క్రియల కమితానందము నొందుచున్నాను. మీయాశ్రితులలర నా విశ్వాసులకు జ్ఞానస్నానము నిచ్చెదను, మీ తనివిఁ దీర్చెదను. (రాణి, శెప్పియసు, చెలి గురువు నెదుటికి వచ్చుట.)

గురువు—క్రొత్త విశ్వాసులీమహాత్ములేనా?

జూలి—అవును గురువర్యా!

శెల్యూసు—గురువర్యా! నేను శ్రీ జూలియాను మహాత్ముని సహోదరిని, మెశ్యాసుని పుత్రుని, జేసునాథుని గాఢముగా నమ్మిన విశ్వాసిని, ఈమె నాజనని, యీమె మాతల్లి నెయ్యంపురాలు మాకు జ్ఞానస్నానము నొసంగి మమ్ముఁ గృతార్థులఁ జేయుఁడు.

గురువు—నాన్నా నీవు సకలైశ్వర్య సంపన్నుండైన సిరియాప్రభువైన మెశ్యాసుని పుత్రుండవు. అట్టి మహదైశ్వర్యవంతుండవు మీ తండ్రిచే నిషేధింపబడిన నీ క్రీస్తుమతమునఁ జేరి నిర్వహింపఁ గలవా!

శెల్యూసు—నిర్వహింపఁగలను; ప్రాణము సహా నివ్వఁగలను.

గురువు—మంచిది, నీవిశ్వాసము నిన్నుఁ గాపాడుఁగాక. లోకనాయకుండైన జేసునాథుండు నిజమైన దేవుఁడనియు నిజమైన మనుష్యుఁడనియుఁ త్రికరణశుద్ధిగా విశ్వసించుచున్నారా?

రాణి, శెల్యూసు, చెలి—విశ్వసించుచున్నాము.

గురు—పిశాచముల యారాధనలు వాటియాడంబరములు, మీ మన స్ఫూర్తిఁగా విసర్జించినారా?

అందరు—విసర్జించినాము.

గురు—మంచిది మీకు జ్ఞానస్నాన మిచ్చుచున్నాను.

(అందరికీ జ్ఞానస్నాన మిచ్చును.)

తొమ్మిదవ రంగము.

మెశ్యాసుని దర్బారు.

భటుఁడు—(పరుగెత్తి) ప్రభువర్యా! ఇంకేమున్నది ఇంకేమున్నది. మీ కొంపమునిఁగినది. మన రాణిగారుకూడ క్రీస్తుమతములోఁ బడ్డది. ఆమెకును, శెల్యూసుప్రభువుగారికిని, దాదికిని జూలియానునిగురువచ్చి యేమేమో మంత్రాలు చెప్పి తనమతంలోఁ బడవేసికొన్నాఁడు.

మెశ్యాసు—అరెరే! మంత్రివర్యా! యీజూలియానుని ధైర్యసాహసముల నవలోకించితివా? ఇంతటి మోసగాని మన దేశమునఁ జూచితిరా? వరేదండధరా! వారిగురువు మన చెఱసాలకెట్లువచ్చె?

భటుఁడు—అతఁడొక పెద్ద మనిషివలెవచ్చి మాతో చిన్నప్రభువుగారిని సందర్శింపవచ్చినానంటె శెలవిచ్చితిమి. అతఁడు

చెఱసాలఁజొచ్చి యందఱితో నేమేమో ముచ్చటించి యొక నిలువుటంగీని దొడుగుకొని యొకపట్టను మెడపై నిడుకొని మంత్రాలేమో చెప్పి రాణిగారికి చిన్నిప్రభువుకు దాసికి దలపై నీళ్ళతో గడగి తెల్లవస్త్రముతో దుడుచుచుండగా నితడు గురువనియు వారినిమతములో జేర్చుచున్నాడనియు గ్రహించి యతనిని బంధిఖానలోనే బంధించితిమి.

మేశ్యా—బలే మంచిపని జేసితిరి, మంత్రివర్యా! మనబుద్ధిబలమంతయు జూలియానునకే ధారబోసినను కార్యసిద్ధిగాకుండుటయెగాక నాకపారయుపయశస్సును జేకూర్చె. ముందే నాకుమారుని భ్రమపెట్టి క్రీస్తుమతమున గలుంచివేసెను. ఇప్పుడేమియోపన్ని సుగుణములకాకరమైన నాజీవితేశ్వరిని మోసగించి యతనిమతమున నే ప్రవేశపెట్టుకొనెను. ఇంకేమి సేయవలెను? జూలియానునియందేమొ మంత్రశక్తి యున్నట్లు తోచుచున్నది. లేకున్న నతిసుగుణాఢ్య యగునా సతియేమి? దురాచారుండగు జూలియానుని బోధ నాకర్ణించి క్రీస్తుమతము జేపట్టడమేమి? ఛీ! ఈపిడుగువార్త విన్నప్పటినుండి నాయుల్లము గ్లడిల్లుచున్నది. నేనెట్లు సహించగలను? ఒకవేళ నేసహించినను నాక్రీస్తుమతద్వేషము సహించునా? ఇందుమూలమున నాకు విధురత్వము సంభవించినాసరే! పుత్రద్రోహము సంభవించినాసరే! బంధుద్వేషినైనాసరే! నేను వారి మృతినే కండ్లజూడవలయును. ఇట్టిబుద్ధివిహీనుల నుపేక్షించి యూరకున్న సాటివారిలో నగుబాటులగునుగదా!

దరువు.

1. దక్కునె మేనిలోఁ బ్రాణములింక నాదారకుఁ బుత్రునికిహాలోపల నిక్కుచుఁ గ్రీస్తునినమ్మిరి మదిలో నీచులగుచు నాయాజ్ఞల మీరుచునింకడ ॥దక్కు॥
2. అర్ధశరీరముగానెంచియు సతి-నాదరింపనను దృణీకరింపుచు నిర్దయురాలై నన్నెడఁబాసియు నీచమతంబునుమది బ్రేమించెను ॥దక్కు॥
3. పిల్లబింకములుమానక శిల్వసుదుల్లములో నన్నేమనియెంచెనో

కల్లగాదు యీగర్వుల శిరములు• ఖండింపించెద కఱకు కత్తులతో
॥దరువు॥

ఉ॥ ఓరి దురంతపాతక! మహోన్నతకల్మష! జూలియాన! నీ
నేరుపు జూడగా మదికి • నీచుడవంచును దోచదయ్యె నా
మారసమానుడైన సుకుమారుని నాసతి క్రీస్తువేదముల్
జేరుట కేమికారణము • ఛీయిక నీముఖమ్మిక జూడకుందు నే॥

మంత్రివరా! ఇంక [illegible] నాలోచింపున దేమియు లేదు. యిప్పుడే తెలుపుచున్నాను. నామంత్రశక్తి బరీక్షించెద. దండధరా! నీవిప్పుడే పోయి తలవరులం గూర్చుకొని చెరసాలలో బంధింపబడియున్న జూలియానుని నా సతిని నా కుమారుండు సెల్వెసును, దాసిని, వారి గురువును వధస్థానమునకుం గొనిపోయి శిరములు ఖండించి నాకు శీఘ్రముగా వర్తమానము నంపుము.

భటుండు—చిత్తము మహాప్రభో

## పదియవ రంగం

### చెరసాల - ఇద్దరు భటులు.

1 భటుండు—అరె మహారాజా జూలియానా! నీకుని బలే ఖరాబ్ వుండె మాచిన్నదానికు యీ సాకిమాటలిక చెప్పి దమాక్ కి ఖరాబ్ చేసింది. బళ్ళుబద్దల్ కొట్టి నా సీదికాన్ మానిందిలేదు. తో దొరసానికి ఖయాసాకి చేసింది నీదు చావుకు వచ్చింది భేటా

జూలి—భటులారా! నేను వారికి నిత్యసుఖరాజ్యంబునకుం ద్రోవం జూపితినిం గాని వారికి కీడేమియు బోధించలేదు.

2 భటు—బాత్ మత్ కరో భేగా సిద్ద్ నాకుమానా తెలిసింది. పురాన దేమునిన్ని గేలి చేసిన్నదిలేదు.

జూలి—అయ్యలారా

2 భటు—అంధూ నీది మాటవద్దు నాంది చెవుల్ వింటాయ్ కావు. అరేబాబు! చోరాచోరా ఇది నీకె మంచివున్నాయి పురాన దేమునిన్ని కొత్తదివద్దు యీ సామిక నమాజ్ చెయ్యాలే బంది ఖానామే వుండాలి పానా తంటాల్ తినాలె.

కెల్వ— ఒగే భటులారా! శ్రీ జేసునాథుని మహత్మ్యము మీకుఁ దెలియక మీరిందు మిక్కిలి ప్రసంగించుచున్నారు. అతఁడు లోక రక్షకుఁడు మానవ రక్షణార్థమై భువికవతరించిన లీలామానుష స్వరూపుఁడు.

1 భటుఁడు—చోరాదొర ఇది బోత్ గలత్ వుంది యీసాలు నాది దేమున్నికి ఎక్కుబచ్చా వుందియని ఝూటామాటల్ చేసింది జూదులు అన్ని సంపింది సత్యంవుండి.

జూలి—భటులారా! మీ రంధులైయున్నారు. మీ జ్ఞాన నేత్రములు మూయఁబడియున్నవి. కాన నీ పరమరహస్యమును గ్రహింపఁ జాలకున్నారు.

2 భటు—అదివున్నాయి పరమరహస్య యిదివున్నాయి పరమరహస్యమని ఖరాబ్ మాటల్ మాదర్ చోద్ జూలియూనుకిచేస్తే ఓ చిన్నదొర నీకి సర్కర్ బంధిఖానకు తోలిందిమీకి యీనిమాటల్ బోత్ గలత్ వున్నాయి ఓ దొరసాని నాది మాగూజా మాకి సర్కర్ యీసాయికి చోడో పురాన దేమున్ని మొక్కి మీ దికష్టంకి మానింది బేషక్ వుంది నాదిమాటా సూది చెవుల్ వినక పోతె మీకి చావువచ్చింది సత్యంవుంది

3 భటుఁడు—(ప్రవేశించి) అగే అదిఖయిదీలకు మీకుబాత్ క్యాహై ఈసాయిగీసాయి మాకి తలబ్ కర్నాహైక్యా

1 భటు—అరేబే చోరాదొరకి నాది మంచిమాటల్ కి చేస్తాయి.

3 భటు—అభిక్యా చిన్నదొరనై గిన్నదొరనై దొరసానినై పాదిరి సాహకినై అందరికి నరఖుకుండనికి ఫర్మానాపోంచుతాహై ఏఢేకో.

2 భటు—(ఫర్మాన చదివి) అరే బద్మాయష్ వాలె- జల్దిజల్దీ చెలో- మీకి తలలుద్రుంప హుకుం దొరికింది మాకి.

కెల్వసు—మే మందరము సిద్ధముగా నున్నాము. మీవిధికృత్యమును మీరు దీర్చుకొనుఁడు.

3 భటు—అరెరే, ఇదొరకి క్రీస్తుమత పిచ్చిపట్టింది దేకో ఫర్మానా సర్కర్ ఫికర్ వపరేషాక్ పడ్డాయిలేదు.

1 భటు—అదికాదుఓయి - ఈళ్ళు చచ్చి మందిదొరను బెదరిస్తాయి.
2 భటు—అరే ఖరాబ్ వాలె జల్ది చెలో మీకి పరేషాణ్ వద్దు.
జూలి—ఇదిగో వచ్చుచున్నాము. మాకు చావనఁగాఁ దృణప్రాయికము.
1 భటు—అచ్ఛా (అని దీసికొని వెళ్ళుదురు.

వధస్థానము. పదకొండవ రంగము.

భటులు, తలవరులు, జూలియానుఁడు, శెల్వసుఁడు, గురువు, రాణి, దాసి ప్రవేశింతురు.

1 భటుడు—వరే తలవరులారా మీ హాతిహారలు సవరించుకొనుడు.
తలవరు—చిత్తము.
1 భటు—ఎగా. ఖయిదీణ్ మీకీబుద్ధివచ్చింది మాట సత్యంవుంటే ఇది హుకుం మీకి మహాటికి చేయిస్తాయినది.
జూలి—మాకు మహాపిహాకుం యవసరములేదు. మాస్థానముఁ కేగుటకై మేము త్వరిపడుచున్నాము.
2 భటు—మీది ఖర్మంకి ఐసాహై క్యాకర్నా.
శెల్వసు—భటులారా - మేము దేవుని ధ్యానించుటకై శలవు దయచేయుఁడు.
1 భటు—అచ్ఛా జల్ది సమాంజ్ చేసింగి పసందు వుంది.
శెల్వసు—ఆలాగే.

(ఖయిదెలందరు జేసునాధునిఁ ప్రార్థింతురు)

కీర్తన.

1 చేకొనరావే శ్రీ - జేసువమమ్ముల
నీకయి సాక్ష్యము - నిల్చితి మియ్యెడ॥ చేకొ॥
2 పాపులరక్షకా - పరమ సద్బోధకా
కాపాడి దుష్టుల - కరణఁ జూపించుచు॥ చేకొన॥
3 దుష్ట మేశ్యాసుని - దునుమక నేడ్పొద్దు
కష్టముబాపి నీ - శిష్టుని జేయవే॥ చేకొన॥
4 వచ్చుచున్నాము నీ - వైభవముఁ జూడ
నిచ్చి నీమోక్షము - నేలుము నీదయ॥ చేకొన॥

1 భటు.—నమాజ్ అయ్యిపోయిందిగదా. మీదిచావువస్తాయిచూడు.
జూలి—తరయారుగా నున్నాము. (అంతట తలవరులు తమకత్తులను ఝుళిపించి జూలియానుని శెల్వసును గురువును రాణిని దాసిని శిరముల గొట్టుదురు)
1 భటు—ఇది ఏమి పిచ్చివుంది. చచ్చుటకైనా వొప్పరికాని మత ముకు విడవక పోయిరి.
2 భటు—అది మంచి రుచియిచ్చింది. మనకేపం. (అని అందరు నిష్క్రమింతురు)

పదనొకండవ రంగము.

(రాజు ప్రవేశించును.)

మేశ్యాసు—(అతిశయముతో) ఏమి తలవరులింకను రాకపోయిరి! ఇప్పటికా దురాత్ములచెంతకుఁ జేరియుండరా? కార్యమంతయు దీరియుండదా? తలవరు లామూర్ఖులఁ జంపుటకుఁ బ్రాణమొప్పక తప్పించుకొని పోయిరా? తిరిగి వారల మరణవార్తల నెరింగింప మంటినే! ఇంతజాగేలచేసిరి? నాతోఁ జెప్పుటకుఁ మరచిరా? ఉద యమునఁ జెప్పవచ్చునని యుపేక్షఁజేసిరా! నేనింత క్రోధమూర్తి నై యుండ వాండ్రిట్లు సేయుటతగునా? నేనేవారిచెంతకేగి నిజ వర్తమానము దెలిసికొనివత్తునా? (అనుచుండ)
తల—(ప్రవేశించి) దేవా దండములు. మీయాజ్ఞను నెరవేర్చుకొని వచ్చితిమి. ఇదిగోనండి కత్తి రక్తము.
మేశ్యాసు—శహబాస్! మీధైర్యసైర్యములకు మెచ్చితిఁ గాఁసి యాదురాత్ములఁ జంపినపుడు అచ్చటనుండిన ప్రజలకు నాయొక్క నిరంకుశాధికారము మెప్పుగొల్పుచున్నదిగదా.
తల—ప్రభువర్యా! మృతరంగంబునగల సేనాపతులలోఁ జిక్కిన ప్రజలు మీప్రభుత్వమును దూషించుచు క్రీస్తువేదము సంగీకరించి యందే చేరుటకు నుద్యుక్తులై యున్నవారు.
మేశ్యాసు—మంచిది మీరుపొండు.
తల—చిత్తము దేవర (అందరు నిష్క్రమింతురు.)

పం(డెండవరంగము.

(మేశ్యానుఁడు, మంత్రి, కార్యదర్శి ప్రవేశింతురు.)

మంత్రి—ప్రభువర్యా! మీముఖవిలాసమును దిలకింపఁగా ముందటి చందముదప్పి వన్నె దరిగి చిన్నబోయియున్నది. కారణమేమి!

చం॥ తలపకుమయ్యలోఁగడ గ • తంబు దలంచిన నేమిలాభమో
తలచిన వత్తురే సుతుఁడు • దారయు నీకథ సాటివారిలో
నులకతనంబుగాదె యిఁక • నుల్లమునందున భార్యఁబుత్రునిన్
దలఁపక పెండ్లియాడి పరి • తాపముమానుము రాజశేఖరా!

మేశ్యానుఁడు—మంత్రివర్యా! నీపలుకులు విన్నదత్యుత్తరంబులయ్యె నీవు నాహితంబుగోరువాడవని యెరుంగుదు. అయినను,

ఉ॥ పూనికతో వివాహమును • బొల్పుగనందెదగాక! వేగ నా
మానసముప్పుగల్గు నొక • మానిని నాసతియౌనుగాక! నె
ర్జానగుణంబు లుండియును • చక్కనిరూపసియౌనుగాక! నా
సూనుని సోముగేరుముఖ • చోద్యముఁ జూచెడి భాగ్యమబ్బునో!

కార్య—ప్రభువర్యా! నీవు నీకుమారుఁడు శెల్వాసుని ముఖముఁ జూడవలయునన్న స్వర్గమునందే చూడవలయును. అదేకాక (అనే లోపల)

మంత్రి—కార్యదర్శీ! పురస్కారమునకు సమయముగాని తిరస్కారమునకుఁగాదు. మహాప్రభువు తనభార్యాపుత్రుని నిర్నిమిత్తముగ గోలుపోయి చింతిల్లుచున్నవాఁడు.

కార్య—అయితే—, ఇకద్వితీయవివాహ . మాచరించుటయు కలిమి వహించుననుటయు కలలోనివార్త.

మంత్రి—ఏమీ! సమస్త సామ్రాజ్యము తన చేతఁ నుండెగదా? ఆయన కోరికఁదీర నొక్క వనితామణిని వివాహమాడి ప్రతిష్ఠతో రాజ్య పరిపాలనము చేయఁగూడదా?

కార్య—అయినను మన ప్రభువుగారి యభిప్రాయమును గట్టిగాఁ దెలిసికొందము. (ప్రభువుతో) ప్రభువర్యా! ఇంతమల కేమనెదరు?

మేశ్యాను ప్రభువు—కార్యదర్శీ! నన్నేల వృథాజీవితాశగలవానిఁగాఁ జేసెదవు.

ఉ॥ పోటుతనంబునన్ దుడుకు • పోకలుపోవుచు "కూడదన్న" మీ
మాట నిరాకరించితి కు • మారునిఁ జేడెను గోలుపోతి నా
కేటికి రాజ్యవైభవము? • నేలినదింతియ చాలునాకు సొం
పేటికి భార్యయేటికిఁక • నేలను రాజ్యమదేల చచ్చెదన్॥

మంత్రి—(చెవులు మూసుకొని) ప్రభువర్యా ఎంత మాటంటిరి! చచ్చినవారలుచచ్చిరి. మీరెందుకు చావవలెను.

* ఉ॥ కొమ్మలు గాలిచేవిరుగ • గుంకటివేరసియూడఁ జెట్టు పొం
కమ్మెడబాసియున్న సహ • కారముతీయని కాపుకాచునో
కమ్మని పూతఁపూచునో పి • క ప్రముఖ ద్విజపాళిచేతఁ జి
త్తమ్మున కింపుగూర్చునొ స • దాతెరువర్లకు నీడనిచ్చునో॥

మేశ్యాసు—ఈవిధముగా నాగతి పరిణమించినది. మీ హితోపదేశములు నాకెంతమాత్రము రుచింపవు. నన్ను మన్నించుడు.

పదమూఁడవ రంగము.

(మేశ్యాసుఁడు మృతరంగమునకుఁ బ్రవేశించుట)
తన కుమారుఁడైన శెల్వాసును జూచి—

మేశ్యా—

సీ॥ హా! రాజకులభూష! • హా! సత్యసంతోష!
హా! మంజులసుభాష! • హా! సుపోష!
హా! వైరిసంహార! • హా! కీర్తివిస్తార
హా! వాక్సుధాధార! • హా! సుధీర!
హా! సత్యసుజ్ఞాన! • హా! పుణ్యసంధాన!
హా! పూజ్యసమ్మాన! • హా! విధాన!
హా! రత్నములరాశి! • హా! యుద్ధసువిలాసి!
హా! శౌర్యగుణరాశి! • హా! తురాసి!

---

* (ఈ పద్యము తిరుపతి వెంకటేశ్వర కవుల పాండవ విజయమున గనుపట్టును. దానియందు నాకుగల గణ్యతచే దానిని రంగస్థలమున జదివిన వినవలయునను నభిలాషవొడమి యట్టిది వేరొకపద్యము వ్రాసినను స్వారస్యమునందు సమత్వము వహింపఁజాలదని ఈపద్యము నే వ్రాసితిని. ఈ విషయమునందు కవులు నాయెడ చౌర్యారోపణము కేయకుందురుగాక.)

గీ॥ హా! గుణస్తోత్ర సత్పాత్ర ♦ యబ్జనేత్ర!
హా! మురిపెములమూట! ♦ యయనిధాన!
హా! సదాచారసంపన్న! ♦ హా! ప్రసన్న!
నన్ను విడనాడిపోయితే ♦ నాదు తండ్రి!

అయ్యో! తండ్రీ! నీకే యిట్టిపట్టిదము చేకూర్చుకొని నా కడుపునఁ జిచ్చు పెట్టుకుంటిఁగదా నాయినా! ఎన్నఁడు దుఃఖము నుమాట నెఱుఁగని నాకు నెంతవంత చేకూర్చితివిరా? అన్నా! నీకై యెన్నియో వ్రతములుసల్పి నోచరాని నోములనెల్ల నోచి నిన్నొక కనకగిరి చందంబునఁగాంచి నీముద్దు మురిపెములతోఁ గాలము గడుపుచున్న నాకు నేటికీపాటు వాటిల్లఁజేసితివిగదరా!

సీ॥ సరిరాజసుతను నీ ♦ చానగా గావించి
చూచుప్రాప్తమునకే ♦ నోచనైతి
నిను రాజచంద్రుగా ♦ నొనరించి మనసారఁ
జూచుప్రాప్తమునకే ♦ నోచనైతి
మనకున్న సామంతు ♦ లనయంబు నీకు మ్రొక్కఁ
జూచుప్రాప్తమునకే ♦ నోచనైతి
నీకుఁ బుత్రులుగల్గి ♦ నిల్వఁగఁ గనులారఁ
జూచుప్రాప్తమునకే ♦ నోచనైతి
గీ॥ అయ్యయో! మందభాగ్యుఁడ ♦ నైన నాకు
పుత్రగతిఁబుట్టి యిక్కట్లఁ ♦ బాలుఁ జేసి
యాశలెల్లను భువిలోన ♦ నణఁగఁద్రొక్కి
యిట్లు కత్తికి బలియైతి వే ♦ కుమార॥

నాయనా! మేశ్వాస ప్రభువునైన నాకు పుత్రుండవైన నిన్నీ లేఁతప్రాయంబున నెట్టిదుర్దశయందుఁ జూడవలసివచ్చె. నీపాటును దిలకింప నా ప్రేవులు తరుగుకొని పోవుచున్నవిగదా?

గీ॥ అకట సుకుమార! నిన్ను నే ♦ నమితముగను
చలము బూనియు మదిలోన ♦ జంపిచెడుగు
జేసికొంటిగ; యింక మీఁద ♦ వసుధలోన
దిక్కు నాకెవ్వరయ్య వో ♦ చక్కనయ్య॥

ముద్దుకుమారా! నీ మోహనాకారము కన్నులారఁ జూచు భాగ్యము నేటితోఁగదా తీరె.

సీ॥ మాటమాటకు తేనె • లూటలుగాఁ బారు
సదమల హృదయమా • యిదికుమార
స్వర్ణకంకణముల నవ • రింపశోభిల్లు
నుం చేతులాయివి • మోహనాంగ
పట్టుపుట్టంబులఁ బసవెలుంగ ధరించు
మృదువైన దేహమా • యిది సుపుత్ర
పడుచుప్రాయము కను • పండువగాఁ జూపు
మొలకమీసలయివి • ముద్దుకుర్ర

గీ॥ నేలఁబడి పొరలాడియుఁ • జాలిగ్రుంగి
మాసముండెడి నాగరిత • మంటఁగలియ
రక్తమునమున్గియున్న నీ • రమ్యమైన
దేహమెటు జూడఁగలనోయి • ధీవిశాల.

అయ్యయ్యో శెల్వసా! నా చిన్నారిపట్టీ! నన్ను చూడఁగనే మన్ననలఁజూపుచు నెదుర్కొందువే నేడేల నేనిట్లు మొరపెట్టి నను నా మొరాలకింపవు? బాలకా! పేదకు దొరికిన పెన్నిధివలె నీవు నాగర్భమునగలుగగా నిన్నరచేతిలో నిడుకొని యింతకాల ము సిన్నొక కనకగిరి చందమునఁ బెంచి నేఁడీ దురాత్ముఁడగు "జూలియాను"ని పొట్టనుబెట్టి నీరిడన వలసివచ్చె తనయా! నీ చిన్నపలుకులు మాటిమాటికి నీనోట బల్కినట్లు నా చెవులకుఁ దట్టుచున్నవి. కుమారా! నీ విద్యాబుద్ధుల నెవరికొప్పగించిపో తివి. తండ్రీ! నీకోమల శరీరమున కెంతపాటు రాజేసితివి నా అన్నా! నీకు గ్రీస్తుమతమునం దభిలాష మెందుకుఁ బుట్టె? పుట్టెపో నాకెందును నీపై యీర్ష్యకలిగె? కలిగెపో! నీకు యిట్టి భయంకరమైన మరణతీర్పునేల విధించితిని. అయ్యో! నావిధి నన్నిట్లు నాడించినది. నేనేమి సేయుదు నాయనా!

సీ॥ తలవర్లు కత్తులఁ • దళతళ మెరియింప
నుల్లమందెంత భీ • తిల్లినావొ

కత్తులచేనీదు • కంఠంబు దరుగుచో
నన్ను నేమనిదూరి • నావొ తండ్రి
బలవంతముగనీదు • ప్రాణముల్ పోవుచో
నేమని నన్నెంచి • యేడ్చినావొ
క్రూరమహామృతిని జే • కూర్చినందుననన్ను
బాయఁజాలక నెంత • వనవినావొ
గీ॥ బాలకా! నన్ననగచాట్ల • పాలుచేసి
ఘనతరంబైన నీదుభా • గ్యములఁబాసి
యిట్లుపెనునిద్ర బోవుచుం • డేమనందు
మారసుకుమార ముద్దుకు • మారధీర॥
ఛీఛీ! నేనెంత దురాత్ముఁడను. ఇంతబ్రతుకుబ్రతికి దుర్నీతుండైన జూలియానుని మనోవైషమ్యమునకై పరమ పతివ్రతాశిఖామణియగు యీనాసతినిఁజంపించి విధురత్వము సేకరించుకొంటి; అతిసుకుమారుండైన నాకుమారుఁడు శెల్వసునిఁ గోలుపోయి పుత్రద్రోహినైతి. ఇఁకనాజన్మమేలఁ గాల్పనే. బాలకా! నాకొక కొండవలె నండగానుండఁ జూచుకున్న నీవుండని నాకీ ప్రభుత్వ మేల? పుత్రకా! చంద్రునిబాసిన నిశిచందంబున నేను జీవించుట కన్న మృతినొందుట యుత్తమము.

(అని దుర్మరణము నొందును. తెరవేయుదురు.)

భరత వాక్యము.

గీ॥ కువలయంబున వర్షము • గురియుగాక
పాడిపంటలు పుడమిపైఁ • బ్రబలుగాక
పడతులిలసాధ్వీనులునౌచు • వరలుగాక
కవులు ప్రజలందు ఘనతను • గాంతుగాక॥

గద్య॥ ఇది శ్రీ జేనునాథస్వామి వరప్రసాదలబ్ధ సూరిజనవినుత కవితావిచిత్ర రేచర్లగోత్రపవిత్ర గంజి యిన్నారెడ్డి పుత్ర బాలశౌరిరెడ్డినామధేయప్రణీతంబైన జూలియానునాటకము నందలి తృతీయాంకము సమాప్తము.

# Sree Jobuni Vijaya Vilasa Natakam

AN ORIGINAL DRAMA IN 5 ACTS

BY

GANJEE BALASHOURI REDDI

*Author of*

*Srungara Julian Natakam, Eustachius Natakam,*

AND

*Sir Thomas More Etc.,*


*Rentachintala, Guntur District.*





# జోబుని విజయ విలాస నాటకము

గం. బాలశౌరిరెడ్డి రచితము.



వాణీ ముద్రాక్షరశాల, బెజవాడ

**1929.**

*NIHIL OBSTAT—*

*Very Rev. D. Grassi*

*IMPRIMATUR*

*+ D. Vismara*

*Bishop of Hyderabad*

# ఈనాటకమునందువచ్చు పాత్రలు

పురుషులు.

| | | |
|---|---|---|
| 1 | సర్వేశ్వరుడు. | దేవుడు. |
| 2 | మిఖయేలు. | దేవదూత. |
| 3 | గాబ్రియేలు | దేవదూత |
| 4 | సైతాను | పెద్దపిశాచి |
| 5 | బెల్జబూబు | పిశాచి |
| 6 | అజజిల్ | పిశాచి |
| 7 | బెలియల్ | పిశాచి |
| 8 | రాజు | జోబు |
| 9 | మంత్రి | జోబుని ప్రధాని |
| 10 | గొల్ల | జోబుని గొఱ్ఱెలకాపరి |
| 11 | జీతగాడు | జోబునివ్యవసాయకుడు |
| 12 | సేవకుడు | జోబుని నౌకరి |
| 13 | రాణి | జోబుని భార్య. |


# శ్రీ జోబుని విజయవిలాసనాటకము.

ఆంధ్రకర్ణాటకభాషాభిమానులారా! నాకు చిన్ననాటగోలె నాంధ్రభాషయం దించుక యభిరుచి యున్నందున కవిత్వమునకు సంబంధించిన లక్షణశాస్త్రములు కొన్ని పఠించితిని. శృంగారజూలియను నాటకమును రచియించి ప్రచురించితిని. మనసహోదరులందరు యందలిలోపముల గమనింపక నాదరించుటచే ముస్తాఫానాటకమును ప్రచురించితిని. అందుపై మరికొన్ని నాటకములను రచియించితినిగాని నాకు స్థలాంతరమగుటచే ప్రచురింపలేకపోతిని.

శ్రీ కైలాస [illegible] నాటకకర్తృక [illegible] గారి [illegible] మునకే శ్రీ జోబుని విజయవిలాస నాటకమును రచియించితిని. నేటికి దీనిని ప్రచురింపగలిగినందుకు [illegible] చున్నాను.

సహోదరులారా! నాటకనాటకములు [illegible] లోకమంతయు ప్రదర్శింపబడుచున్నవి [illegible] నైనర్తక గుణముచేతనో, లేక నాయకు [illegible] సూత్రధారునిచే ప్రకటింపబడుచున్న పద్యములతోని నాటకమును విడిచి మరి ప్రతినేరముల జేర్చి ప్రకటింపబడుచున్నట్లు తెలియుచున్నది. అది కేవలము పొరపాటు. ఏనాటక మెవరిచే రచియింపబడెనో వారివల్లనే రచియింపబడినట్లు వెల్లడింపవలెను. గ్రంథకర్తనామమును సభారంగమున ప్రకటింప నిష్టములేనివారు అట్టివారి నాటకములను నభ్యసించుట యనుచితమని హెచ్చరించుచున్నాను.

వెలమకన్ను. గం|| బా|| శౌరిరెడ్డి.




# ప్రథమాంకము.

(రంగము — సభాలోకము.)

నాంది ప్రస్తావన.

సూత్రధారుడు:—

కం॥ శ్రీసర్వేశ్వరు నెదలో
భాసురమతి నెన్నుకొని భక్తిని [illegible]
ప్రాసిలి శోబునివిజయవి
లాసము [illegible]॥

సీ॥ [illegible]
[illegible]
నావలెనెనాటకం [illegible]
సూత్రధారుడు [illegible]॥
[illegible]

జయంతుడు:— (ప్రవేశించి) అయ్యా! ఇదిగో వచ్చియున్నాను. తమసేవకునికేమి యాజ్ఞ?

సూత్ర:— మిత్రమా! ఈ సభారంగమును వీక్షింప నయనోత్సవదాయకమై పొంగి పొరలుచున్న [illegible] నేడు మనమేమో వీరిని వినోదపెట్టదమును [illegible] వీరంత మనవంక నెట్లు చూచుచున్నారో చూడు. నిరుపమాన వేదపారాయణులును,

తర్కశాస్త్రప్రవీణులును, నిరుపద్రోహ కౌశల్యులును సర్వసంగపరిత్యాగులు నైన గురుప్రసాదులును, లౌకికసంబంధ మింతేనియు జోక్యము కలిగించుకొనక పరలోకసౌఖ్యంబుల కాశించి శ్రీ జేసునాధునియందు తమ జీవితము నైక్యపఱచుకొని సువిశేషప్రచారమునందు కాలము గడుపు కన్యాస్త్రీలసమూహంబును, నిరంతర వ్యాపారాభిలాషులునైన వర్తకసముదాయంబును, కాయకష్టంబుచే నిత్యసంతుష్టులును నిష్కళంకులు నైన కర్షకబృందంబును, దమ నగుమొగములచే దమ యభీష్టమును వెల్లడించుచున్నారు. కావున మనమీ రాత్రి వీరి మనముల కాహ్లాదకరమైన నొక యపూర్వనాటకమును బ్రదర్శించి వీరి కుత్సాహము గలిగించుట సమంజసమైయున్నది.

జయం — స్వామీ! చక్కగా చెప్పితిరి. నాటకప్రయోగమునందు బాలురమైన మన మెక్కడ? సకలశాస్త్రనైపుణ్యులు నైన యీసభవారి హృదయరంజన మెక్కడ? వీరిని సంతోషపెట్టుట కెంతశక్తిమంతులము కావలెను?

సూత్ర — జయంతా! సుగుణగుణోవిలాసులైన నీసభవారినిజూచుట మన మెంతమాత్రము భయపడవలసిన పనిలేదు. వీరికి మనయందుగల వాత్సల్యాధిక్యతచే మనయొద్ద నెన్ని లోపములున్నను వాటిని లెక్కింపక మనగుణలేశములే మెచ్చి గౌరవింతురుసుమా అట్లు కాదేని మనలోపములు జూపినను మనకదియే శ్రేయస్కరమగును.

గీ॥ ధరణిలోపల దనసొగసు తనగుణంబు
తనసువిద్యయు దన నేర్పు దనవిలాస
ములను గనుగొని నెవ్వండు మోదపడడు
తనవిశేషము పరులచే దలపవలయు॥

జయంతు — అవునవును. మఱచితిని "తప్పులెన్నువారు తండోపతండంబు లుర్విజనులకెల్ల నుండుతప్పు। తప్పులెన్నువారు తమతప్పు లెరుగరు విశ్వదాభిరామ వినురవేమ" యని పూర్వులు చెప్పియున్నారు. నాకుగల భయమంతయు సూర్యతాపమునకు మాయమగు హిమతుల్యమయ్యె.

నాటక ప్రయోగమనగా నేమో ? త్వరగా నాటక నిర్దేశ మొనర్చి నను రూపిత కృత్యంబులకు న. న్నియో ంపుడు.

సూత్ర— ధేష్షు. నీ ధైర్య సాహసముల కొనియాడించితిని. (ఆలోచించి) మిత్రమా సత్యసంధుండైన శ్రీజోబుని విజయవిలాసనాటకము ను ప్రదర్శింతము.

జయం.—ఆనాటక మెవరు రచించిరి?

గీ॥ ఆంధ్రమందున కవితంబు సల్లువారు
పుడమి శ్రీగం యన్నయ్య పుత్రవరుడు
చెలగు శ్రీజేసు శిష్యుండు శౌరిరెడ్డి
నాటకంబుగ రచియించె నవ్యముగను॥

జయం—అతడా ! అతన్నెటుగని వారెవరు ! వంటవిందుల పూరినివాసుండైన గంజి ఇన్నారెడ్డి కుమారుడు బాలశౌరి రెడ్డియేగదా! అతనికి నాటకరచన సమర్థత్వ మెక్కడిది ? అతడు కేవలము రెడ్డివంశజుడును వ్యవసాయకుడున్నై యున్నాడుగదా ? అతడు నాటకము వ్రాసినను స్వారస్యముగానే యుండును ! ఒక బ్రాహ్మణుడగాడు భట్రాజుగాడు ఎవరైన నోక సంగీత పారంగతుడు రచియించిన మాటే యొక నాటకము ప్రకటించిన యెడల శోభాయమానముగ నుండును గదా ?

సూత్ర— ఇస్సీ ! ఎంతవిచారకరమైనసంగతిని వచ్చిపెట్టుకుంటివి. తోల్లి జేసునాథుని జూదులు పరిహరించిన వచనములు స్మృతికి వచ్చితివి ప్రపంచములో నెవరైనను స్వపురమున గౌరవింపబడడను క్రీస్తుని దివ్యవచనమును స్థిరపరచితివిగదా ? రెడ్డివంశజులు కేవలము విద్యావిహీనులనియూ నీయభిప్రాయము ?

"విద్వానేవవిజానాతి విద్వజ్జన పరిశ్రమం" బనునట్లు ఒక పండితుడు తన విద్యయందు చేసిన పరిశ్రమము నట్టి పరిశ్రమ నొనర్చిన మహాశయుండే తెలుసుకొనస మర్థుండు. ఒక కవీశ్వరుని కవిత్వమందున్న

మాధుర్య చమత్కారములను మఱొక కవీశ్వరుండు గ్రహింపసమర్థుండుకాని లెక్కించువారు కారు.

జయం—అయితే [illegible] మూలను నీయభిప్రాయము?

సూత్ర—నాయభిప్రాయ [illegible] పాండిత్య విశేషమును గవీశ్వరుని కావ్యచమత్కారమును జూచి లెక్కించువారు యానందించవలసినవారలేగాని పండితకవులు [illegible] శ్రీమాతృకయాము కనుగొనవారు.

జయం—ఇప్పుడు [illegible] గ్రహించితిని. [illegible] కవీంద్రయుండు [illegible] మఱొక [illegible] కావ్యశ్రమములను గ్రహింపజాలుదురని స్పష్టమైనది.

సూత్ర—అదియేగాక మిత్రమా! ఇందులో మఱియొక విశేషమున్నది. ప్రపంచమున [illegible] విద్వాంసులుగాండ్రి, మంచి విద్యాపాండిత్యము [illegible] గ్రహించి [illegible] మత్సరబుద్ధితో నట్టివారి పాండిత్యము [illegible] చుచున్నారు. వారిమనసులకు వారి [illegible] గోచరింపకమానవు.

జయం. అయ్యా [illegible] నాది మూర్ఖత్వము [illegible] నేనుచున్నాను.

సూత్ర—శ్రీ కాలశౌరి రెడ్డిగారి మహాదార్యము [illegible] ప్రయత్నము [illegible] లెక్కింపక మన మాతృభూమికి [illegible] నాటకము నొసగినందున మనమందరము వారికి కృతజ్ఞులమై యుండుట ధర్మమై యున్నది.

జయం—అవునవును. ఇదివఱకు మనకు నాటకము లెక్కడివి? అన్యుల నాటకముల నపేక్షింపవలసియుంటిమి. యిప్పుడా కొరత దీరినది. అయ్యా [illegible] అచ్చట ప్రథమ రంగము దీరినట్లు [illegible] యీ నాటకమును మనము రక్తి గట్టింపగలమా?

సూత్ర—సంతోషము ! ఇది నూతన నాటకమగుటచే పాత్రలన్నియు భయభక్తులతో నటించి రసపోషణగావించును.

జయం—ఈ సూత్రధారుని మహాసభవారు ప్రారంభమున కోర్వజాలక త్వరపడుచున్నట్లు గనుపడుచున్నది. కావున సముచిత కృత్యములకు నన్ను నియోగింపుము.

సూత్ర—మంచిది ఈనాటకము నిర్విఘ్నముగా కొనసాగుటకై సిరితో సాంద్రులైన సర్వేశ్వరుని వేడుకొనుట ప్రథమకర్తవ్యము.


జయం—అలాగే. (మోకాళ్లపై)

ప్రార్థన

1. సిరితో సాంద్రుడా - వేంచేసిరండీ
   మరువక నాయుడా - కరుణ నింపండీ॥ సిరి॥
2. బాలుర మైనము - భావము తోచి
   మేలుగా జేసెదమో - మరి హృదయేశ్వరా ॥సిరి॥
3. బాలశారీకవి - ప్రస్తుతి జేసెను
   యేలుమా కంపెసి - నెల్లవిధంబుల ॥సిరి॥

(అందరు నిష్క్రమింతురు)






# ప్రథమాంకము

పరలోకము - దేవసభ.

సర్వేశ్వరుడు సన్మనస్కులిద్దరు ప్రవేశము.

సర్వేశ్వరుడు॥ సన్మనస్కులారా! మీరు భూలోకమంతయు సంచారము జేయుచున్నారుగదా? మానవులలో పుణ్యమునం దాధిక్యుడెవడో నివేదించుడు.

మిఖాయేలు—సర్వేశ్వరా! హూసుమండలాధిపతియైన జాంబుని మించిన వారలీ ముల్లోకములు గాలించినను గన్పింపరు.

సర్వే—గాబ్రియేలా! మనుజులకుండవలసిన ముఖ్యధర్మము లెవ్వియో సవిస్తరముగా నెరిగించుము.

గాబ్రి—న్యాయమతి తీవ్రముగా నుండవలెను. దానమమితముగా జేయవలెను. ప్రాణముబోవనున్నను సత్యమును గాపాడుకొనవలెను. పరస్నేహ మత్యవసరముగా నాచరింపవలెను.

చ॥ వ్రతములబెక్కు సల్పినను వాంఛితమొప్పగ బుణ్యయాత్రలన్ ।
సతతమునాచరించినను శక్యముగాని తపంబుజేసినన్ ।
హితముగ వేదవాక్యముల నెల్లెడ వ్యాపక మందజేసినన్ ।
క్షితిసదయ దానధర్మముల జేయనిమానవ జన్మవ్యర్థమా॥

మిఖా—శా॥ ధర్మంబేయిల సత్యమార్గమ నగున్ ధర్మస్థిరుండెప్పుడున్ ।
కర్మంబుల్విసుమంతయైన మదిలో గాంక్షింపడే కాలమున్ ।
ధర్మంబేజయమంచు వేదశ్రుతులున్ తథ్యంబు ఘోషింపవే
ధర్మంబే నిను జేరుచుట్టరికమా ధర్మంబె నేగోరెదన్॥

కావున నెట్టి కష్టకాలమందైనను దైవభక్తియం దపారనిశ్చలత్వ మేర్పఱచుకొని న్యాయమునం దనుకూలుడై - సత్యసంధుడై వర స్నేహాపేక్షాపరుడై వర్తించువాడే ధన్యుండు.

(పిశాచిప్రవేశించుట)

సర్వేశ్వరుడు—ఓ సైతానుడా? ఈ సన్మనస్కు లిరువురు వక్కాణించిన సంగతు లన్నియు సత్యములగునా?

సైతా—దేవా! ఈధర్మములందనృతమున్నదని జెప్పజాలను కాని యవి ననుష్ఠించువా రెవరు?

మిఖ—(కోపముతో) ఓరి సైతానుడా! స్వాభావికంబైన నీకుటిలదృష్టి మానకపోతివిగదా? భూమండల మన్నిదిక్కుల సంచారము జేసితివా? హూసుమండలాధిపతియైన జోబునిదిలకించితివా?

సైతా—(తలనూపుచు) ఆహాచూచితిని.

గీ॥ సకలసౌభాగ్య తతులన్ని స్వామియొసగఁ
నెవరుపూజింపకుందురు? నెంచిచూడఁ
సురుచిరంబైన యన్నంబు శునకమునకు
నిడినజెప్పుల గొఱుకునె పుడమియందు

(అందరు నవ్వుట)

సర్వే—ఆహా నీయుపమానము వర్ణనాతీతము. నీసుగుణమున కనుకూలముగానున్నది. షడ్రసోపేతంబైన యన్నంబును శ్వానమున కిచ్చినను దానినైసర్గికగుణము మానదు.

మిఖ—సైతానా! నీమొగము చూడరాదు. మానవులపై నీకుగలనసూయను మఱవనందుల కచ్చెరు వొందుచున్నాను.

సర్వే—ఛీఛీ వీనిమొగము చూడరాదు. ఈసభారంగమున వీని దలపకుడు.

సైతా—సర్వేశ్వరా! భవదీయకోపము నాపై నేల జూపించెదరు? తావక కృపాదృష్టి యావంతనతనిపై తొలగించితిరేని యాజోబుని భక్తి శ్రద్ధలన్నియు జూపించెద.

మిఖ — ఓరి క్రోధానలచక్రవర్తీ! వినుము.

ఉ॥ రాజ్యము పోవుగాక తన [illegible] దూషణలాడుగాక [illegible] !
పూజ్యము బాయుగాక దన ప్రాణపదుల్ మరణింత్రుగాక నే
వ్యాజ్యము లేక స్నేహితులు వైరము నొందిన నింద్రుడుగాక నా
పూజ్యుని భక్తి కృత్యములు [illegible] చూడుఁ సుకృతీ॥

సైతా — మహానుభావులారా! ఈ రాజ్యాంగమంతయు నెందులకు? అత్యల్పకాలమునకైన నాతని [illegible] ముగితిరేని మీ వాక్యము లసత్యములని ఋజువుపఱచగలను.

గాబ్రియేలు — ఓరి దుర్మతి! భక్తాగ్రేసరు నేల బాధింపఁజూచెదవు? తనసాటివారి ముజ్జగంబుల నె[illegible]రు.

సైతా — ఇవి యెన్నియు నేనెఱుఁగుదు. [illegible] జోబుని భక్తికృత్యములు లాభపూర్వకములు [illegible] మీరిక [illegible]కను.

సత్యా — ఓరి సర్వవైరీ.

ఉ॥ ఇచ్చితి జోబునం [illegible] నింద్య [illegible] ప్రపుత్రులన్
యిచ్చితి [illegible] సంపత్తుల [illegible]ముల్ గాదిపంటలన్
యిచ్చితి మేపజాతులను హెచ్చుగ సస్యము లన్ని ధీరుఁడై
నిచ్చలు [illegible] బుసంటకన్ ॥

నీక్రోధనతంత్ర జయింపఁజాలక [illegible] యుండదరి వాక్యంబు లన్నింటిలో [illegible].

సైతా — దేవా! ఇక జోబుచేసిన నాయేమి? అతని కృతికాలమున నాలోకమునకు రప్పించుకొనినాడ. [illegible] మిఖాయేలుని మొగము నలుపజేసెద.

మిఖ — ఛీ పంద! నోరుమూయుము. ఇప్పటనీయున్నవచ్చినట్లు ముచ్చటించుట శ్రేయస్కరముగాదు.

గాబ్రియే — సర్వేశ్వరా.

ఆ॥ వె॥ మానవాళికెల్ల మర్యాదగలవారు
దానధర్మమందు ధన్యతముడు

నై [illegible] క్తి [illegible]
జే [illegible] నె [illegible]॥

మాఖ — దేవా! యీ [illegible] [illegible] జో బున
[illegible] [illegible] సంహరింపతున్నది.

[illegible] — [illegible]!

సీ॥ [illegible]
[illegible]
[illegible]
[illegible]॥

మాఖ — [illegible]

గా — [illegible]!

గీ॥ [illegible]
[illegible]
[illegible]
[illegible]॥

[illegible] వం
వించవలె [illegible].

మిత్ర — ఓరి [illegible]

గీ॥ [illegible] పాహంతెల్ల
[illegible]
[illegible]
జను [illegible] వచ్చిన [illegible] జనవిరోధి॥

ఇంతటనైన నీమూర్ఖబుద్ధిని మాని వచ్చినత్రోవనే వెళ్లుట
సమంజసము.

సైతాను॥ సుగంధవృత్తము-కీర్వాణి-రూపకము

చాలు మాటలాడనేల సైపజాలనింకనీ।
కాలుద్రవ్వనేల కనులగాంతువేల నింతకున్।

మిఖా॥ ఏగ్రక్రూర మాటలింక ధీరుడైన జోబుపై
నేరమోపజాలవెట్టి - నేర్పులున్ననీవికన్॥

సైతాను॥ కారుమాటలేలజూడు ఘనుడుతాబుతిప్పలన్।
కోరిమీకు జూపువాడ - పాడమియడల గప్పకన్।

మిఖా॥ పుణ్యవంతుడైనజోబు పోరినిన్ను గెల్చుసిన్।
అన్యమెంచనేల మానసంబు మెచ్చనిచ్చగన్।

సైతాను॥ దూతలమేటీ ! నీధూర్తతనంబేల. జోబునిపక్షపాతివై వచించిన నీవచనములు విశ్వాసార్హములుగావు. స్వల్పకాలంబున నాప్రభావంబు జూపించెద ఇక చూడుడు నా దెబ్బ

చం॥ జలనిధులింకుగాక రవిచల్లదనంబు వహించుగాక నా
కులగిరివ్రాతముల్ భువినిక్రుంకెడుగాక మిన్నుల చుక్కలున్
పలపలరాల్పుగాక నినుపంపను నాశితి జోబుయాఖ్యనిం
పలుగగ గెల్చుకున్న యపవాదినిగాదు వివాదమేటికో॥

సుగంధి వృత్తము.

సర్వే—పోరమాట లాడనేల బోలునేయి కేలరా।
క్రూరమైనవాదమింక - క్రూరమాజ్ఞనిచ్చితిన్।

సైతా—నేరమేమి వెళ్ళిజోబు నీతిచర్యలన్నియున్।
కోరిమీకు జూపువాడ కోపమేలనావయిన్॥

ఇదిగో వెళ్ళుచున్నాను జోబుని పుణ్యకృత్యములన్నియు పరిపూర్తిగా జూపించెద.

సర్వే—పోపొమ్ము. (సైతాను నిష్క్రమించుట)

## సన్మానసుల్కలు కీర్తన


(1) వందనములు నిందుగొనుము పరమపావన.
శ్రీపరమపావనా - భక్తాళిభూషణా ||వంద||

(2) సకలప్రజల జనకనీకు స్వాగతంబులు
మా - స్వాగతంబులు - సల్పెదము నిత్యము ||వంద||

(3) మూడులోకములనుగా - పాడిబ్రోవవే!
గా - పాడిబ్రోవవే - కరుణించిగావవే|| ||వంద|| (నిష్క్రమణము)

గద్యము—ఇది శ్రీజేసునాథస్వామి వరప్రసాదలబ్ధ కవితావిచిత్ర గంజి యున్నారెడ్డి పుత్ర బాలశౌరిరెడ్డి నామధేయ ప్రణీతంబైన శ్రీ బోబుని విజయవిలాసనాటకమున ప్రథమాంకము సంపూర్ణము

-✣✣-



# యోబుని విజయ విలాస నాటకము

## ద్వితీయాంకము

(సైతాను [illegible] ప్రవేశము.)

సైతాను — అకటా! [illegible] నాసును వెక్క
జేయక [illegible] తెలెను. [illegible] విషయములో నా [illegible] జ
యము? [illegible] చింప
వలెను. ([illegible]సించి) [illegible]
యా భగవంతుని [illegible] మహోన్నతమైన కీర్తి
యాచంద్రతారార్కముగ [illegible] హింప
గలదు. [illegible] భగవంతుని
[illegible] గర్వోన్నతి
నై [illegible] నాయనోటు [illegible]
గలరా? [illegible] యీ బేలవిచారమేల?

ఉ॥ చూచెద యోబు [illegible]
జూచెద [illegible] నుపోషణన్
జూచెద [illegible] వండమున్
జూచెద [illegible] చిత్రకర్తున.

కావున నింక తామసించుట శ్రేయోదాయకము గాదు. ఇప్పుడు
యోబుని జ్యేష్ఠకుమారుని జన్మదినమహోత్సవము జరుగును. నేనచ్చట

కేగి యతనిసంతతి నంతను నాశనము చేయుటకు సావకాశము దొరుకును. ఈ వృత్తాంత మంతయు మదీయ సేవకాబృందమున కెరిగించి యతిశీఘ్రముగా కార్యమున కుపక్రమింపవలెను.

## కీర్తన.

మంచి సమాయమిది నాకుమాయన్నలార యిది॥ మంచి॥
వంచిజోబుని మించు దూతల వంచనలు చేయించుటకు నిది॥మంచి॥
(1) అంచితముగ నీవేళ జోబుసుతు లందరు విందుల గొనుచు
నుందురా చంచలు లందరి నొక్కసారునే జంపివచ్చెదను తామ
సింపకను॥ మంచి॥
(2) పంచుగరోజున పట్టి జోబునకు నిండుదుఃఖమున ముంచివేసెదను
కొండకుబోలిన వాని హృదయమునుగాల్చి గిరకున్న ద్రిప్పుట కంత
యు॥ మంచి॥
అంతట సింహాసనాసీనుండగుట.

బెల్జబూబు—రేరేరేరే (అని ప్రవేశించి) మహాత్మా నమస్కారములు.
సైతాను—సకలకార్యసిద్ధిరస్తు.
బెలియల్—రేరేరేరేరే (అని ప్రవేశించి)మానవవిరోధీ నమస్కారములు.
సైతాను—మనోవాంఛాఫలసిద్ధిరస్తు.
అజజల్—రేరేరేరే (అని ప్రవేశించి) మహారాజా నమస్కారములు.
సైతాను—ఈప్సితార్థసిద్ధిరస్తు.
అందరు—రేరేరేరేరేరే (అని కలకలముతో గూర్చుండుట)
సైతాను—సేవకులారా మదీయ శాసనమున కనురక్తిగా వర్తించుచు సకలకార్యముల సంతృప్తిగా నెరవేర్చుచున్నారా?
అందరు—రేరేరేరేరే (నిదానించి) దేవా! భవదీయ నాజ్ఞానుసారము సకలకార్యముల సక్రమముగా నెరవేర్చుచున్నాము.
సైతాను—సేవకులారా నేడుమనకొక దుర్ఘటమైన కార్యము పైబడును అందులో జయము లభింపగలదాయని సందియము గలుగుచున్నది.

బెల్జ — ప్రభువరేణ్యా [illegible] సాధ్యమై దుర్ఘటమైన కార్యమేమున్నది. తావకనామమును దలచినంత మాత్రమున [illegible] జగంబు నల్లలాడును గదా! [illegible] ధిపత్యము [illegible] మేమున్నది.

అజజల్ — మహానుభావా! [illegible] శరీర సౌఖ్యంబు [illegible] సంచరించు [illegible] నేమ [illegible] గలుగు [illegible] మున్నది?

బెలిషాల్ — [illegible] జన్వెరీ! [illegible] దర్పణమున గన్పించు [illegible] గ్రహించి [illegible] మున్నది?

స్టైతాన్ — [illegible] మూయం [illegible]!

స్టైతాన్ —

సీ॥ నేను [illegible]
[illegible]
[illegible]
[illegible]
భక్తియం [illegible]
[illegible]
సంతానమందును [illegible]
వైభవమందును [illegible] ములందు

గీ॥ హానుమండలపతియైన రాజుకోటి
సాటి యెరులెందుగలరని సంతసముగ

బాగడుచుండిరి నేమందు [illegible] ఖ్యలార!
సుజనహితులార ప్రాభిజ్ఞ [illegible] లార॥

ఈ సభలో [illegible] కనపాట్లు తోచెను. ఇందుకు [illegible] హానివృద్ధియు నున్నది. కేవలను మన [illegible] బాగతులు నెట్లు సహింతును? ఒకవేళ నేను [illegible] ? పైగా [illegible] సము [illegible] నా మొగము [illegible] చేసెరి. అది [illegible] నాకిది [illegible] ప్రశ్న [illegible] మొగక్షము ఇక నా నామము [illegible] కేమి [illegible] ? [illegible] సభలు కేమొగము బెట్టుకొని [illegible] ? ఛీఛీ [illegible] నే [illegible] చెద. (అందరు [illegible]) స్నేహితులారా! ప్రత్యుత్తర మీయగరేమి?

బెల్జిబూబు—(దోసిలొగ్గి, మహారాజా [illegible] నా శోకము [illegible] వంటిందు టక్కై యనేక పర్యాయములు ప్ర[illegible]. అవియన్నియు బూ[illegible] బోసిన పన్నీరు చందంబున [illegible] ఫలముల కర్రలు చూపనట్లగును.

గీ॥ వేయవచ్చును [illegible] చేత హేమ [illegible]
ద్రాగవచ్చును గజపాద గ్రామనూనె
జేరవచ్చును గృహమున శ్వేతకాక
మిలను శోభను [illegible] వియగునె?

సైతాను—అజజల్ సెయ్యభిప్రాయమేమి?

అజజల్—మహారాజా! సైన్యమంతో [illegible] సైన్య [illegible] నెరుగని వారెవరు? అతను శ్వేతకీర్తి పందు విన్నా [illegible] ముల్లోకంబుల నల్లుకొని పల్లవింపుచున్నదిగదా!

గీ॥ నిజము దానంబు నీతియు సిరియు శోభ
నలుముకొని యుండెన నెరిగినంతమటుకు

నతని దాకొనుట దీపంబునంత మిగ్రింగు
దలచు మిడతకుబోలును ధర్మచరిత॥

బెలియల్—మానవవైరీ! కఠించిన కార్యమునకు వగచుట గతజలసేతు బంధనమువంటిది చెడుకాలము వచ్చినప్పుడు రసాలవృక్షమునకు గుకరమూతిపిందెలు పుట్టినట్లు మనకు వినాశకాలము దాపరించినట్లు దోచుచున్నది. అయినను కానున్నది కాకమానదు దేవసభయందు మీరు ప్రత్యుత్తర మేమిచ్చితిరి.

సైతాను—చ॥ జలనిధులింకుగాక (యనుపద్యమును చదువుట) అని సమాధానమొసంగి పంతము జేసితిని, మదీయ స్వాభావికంబు నెట్లు గోలుపోవుదును ?

బెలియల్—అకటకటా యెంతికష్టమెంతకష్టము. ఇంత దారుణమైన పంతంబు నెట్లు నెగ్గింపగలము.

సీ॥ జపము దానంబు నిత్యంబుజరుపునట్టి
సత్యసంధుండు జోబుండు సర్వలోక
యశుడు నాతడు పరమాత్మయంశమందు
జననమొందెను వంచింపశక్యమగునె॥

అజజల్—మహాత్మా మీరు షరతులజేసినప్పు డతనిచూర్చి యేమైన వరముల బడసితిరా?

సైతాను—బడయుటేమి?

ఉ॥ ఆతనిరాజ్యసంపదల నాతని పుత్రులమిత్రబృందముల్
నాతనిపుత్రికామణుల నాతనిగోష్ఠల నుష్ట్రజాతులన్
నాతని దారమానసము నంతయు సస్యసమూలములెవడిన్
హేతువులేక నాశనము యేనునొనర్చగ నాజ్ఞనొందితిన్॥

అందరు—రేరేరేరేరేరేరేరే. ఓచక్రవర్తీ పవిత్రమూర్తీ॥

## కీర్తన.

(1) పొగడజాలము మా పుణ్యభూషణా
దిగులుదీరేమాకునింక దేవదూషణా॥ పొగ॥

(2) ఎన్నజాలము మా యన్ననిన్న మా
కన్నతండ్రి మిన్ననిన్ను ఘనతలెంతుము॥ పొగడ॥

సైతాను— మహాసంతోషము. శిష్యులారా! మీరందరప్రమత్తులై జోబుని సర్వవైభవముల నాశనము గావించుటయేగాక యతనిసంతానమునంతయు నంతమొందింపవలెను. అతనినిదాసోహమనిపించవలెను.

అందరు— చిత్తము.

సైతాను— ఆ॥ వె॥ జోబుయాఖ్యపైన జోక్యమేమియు లేదు

బెల్జిబూబు— లేకపోతె మనకు లేతియేమి?

అజజల్— అతని పుత్రులిప్పుడె నంతమొందించెద

బెలియల్— నంతకైన వశుడునగునుచూడ॥

సైతాను— శిష్యులారా ఈ కరణము లవశ్యకరణీయము కాని యింత మాత్రముచేత నతడు లొంగునని నాయభిప్రాయముగాదు.

బెల్జిబూబు— ఇకజూడు మాదెబ్బ. జోబుడెంతస్థిరచిత్తుండైనను ఈపిడుగువంటి కరణంబులకు తప్పకలొంగి మనదాసకోటిలో జేరగలడు.

బెలియల్— రాజశేఖరా! ఆజోబుడీ సంభవములకు లొంగనిచో యతని భార్యకు నావేశముకలిగించి యతనిని శోధింపజేసెద. ఆదమంతటి వారు హేవకులోబడలేదా? ఇతడంతకుమిన్నయా? అగ్నినిదాకిన వెన్న కరుగకుండునా? స్త్రీనిజూచిన పురుషుని హృదయము నీరుగాకుండునా?

అజజల్— "స్త్రీబుద్ధిః ప్రళయాంతక" మనునట్లు స్త్రీలమూలముననగాని కార్యము లేముండును?

గీ॥ "పడతి విభ్రమములకు లోబడినవాని
గొమ్మలాడింత్రు రొయిక కొయ్యబొమ్మలట్లు"

యనుశాస్త్రవాక్యములు వ్యర్థము లగునా? అతని శాశ్వతయూతమున దప్ప
క నతని వంచింపవచ్చును. మీరు సందేహింప నవసరము లేదు.

సైతాను— మంచిది మంచిది. మీ ప్రభావము నేయు నిప్పుడు జూపింప
వలెను. మీశక్తినంతయు నతనిపై ధారవోయవలెను.

(అందరు కోలాహలధ్వనులతో వెళ్లుట)

గద్య॥ ఇది శ్రీ జేసునాథస్వామి వరప్రసాద లబ్ధకవితావిభ్రమ రేచర్లగోత్ర
పవిత్ర గంజి యన్నారెడ్డిపుత్ర శాంతౌరరెడ్డినామధేయ ప్రణీతం
బైన శ్రీ జోబుని విజయవిలాసనాటకమున ద్వితీయాంకము
సంపూర్ణము.




# తృతీయాంకము.

(జోబునిదర్బారు, మంత్రులు సేవకసముదాయము.)

సంగీతగాయకులు. కవిరాజవిరాజితం, గేయం.

శ్రీగ రాగము - ఏకతాళము

జయము సుధీరవరేణ్యమణీ - మిత్రజనావిక్రమశౌర్యధనీ
జయము విరోధభయంకరణీ - సువిశాలమినోదకళాఖనీ
జయము సనీతిపరేశమణీ - భవనములందుంచిన దివ్యాగ్రణీ
జయముగు దానధరేశవిధీ - మనసారగ గ్రోవుము మోక్షనిధీ॥

మంత్రోక్తం.

రాజు — మంత్రివర్య సుధీర్య రాష్ట్రంబంతటను విలసిల్లు నా
మంత్రులెల్లను న్యాయమందాసక్తులై వర్తింతురే॥ మం॥

మంత్రి — సత్యపాలకనీతియుతులై సరసముగ సామంతులుల్
నిత్యసత్యము లూర ప్రజలను నేలుచుండిరి దేవరా॥

రాజు — సకలమనుజులు నీతిరతులై సత్యవేదమునంతటన్
ప్రకటనంబును జేయుచుండిరి ప్రాజ్ఞులై దయయంతటన్

మంత్రి — సంశయింపను మంతలేకనె సత్యవేదమునంతటన్
అంశములు వివరించిప్రకటన మాచరింతుసుధీవరా॥

రాజు — జనులు తమపతియాజ్ఞ మీరక సంచరింతురెనిత్యముల్
పనులుచేయుచు దైవభక్తితో బ్రబలుచుండిరెసచివరా॥

మంత్రి — మనుజులెల్లరు మీయనుజ్ఞను మానసంబున మెచ్చుచుం
వినయముగ సర్వోపకరుణము వేడుచుండిరి దేవరా॥

రాజు — మనసామ్రాజ్యంబునందుగల పశుసముదాయంబు దమ యిష్టానుసారము పచ్చికసవును మేయుచు స్వేచ్ఛగా విహరించుచు త్రికాలములందును క్షీరము నొసగి ప్రజలసంతృప్తి జేయుచున్నవిగదా?

మంత్రి — రాజశేఖరా! మనపశువుల యదృష్టము వర్ణింప నలవిగాదు. మనశాసనమున నెట్టి యాటంకములు లేక స్వేచ్ఛగా సంచరించుచు ప్రజల కమందానందము గలుగజేయుచున్నవి.

రాజు — మంత్రిశేఖరా మనరాష్ట్రమునగల ప్రజలు యితరకష్టంబులు లేక, సుఖసౌఖ్యంబున గడుపుతు దానమం దాసక్తులై యున్నారా?

మంత్రి — రాజశేఖరా!

సీ॥ ధర్మంబు నాల్గుపాదంబుల నడిపెడి
దాతవీవుండంగ తక్కువేమి?
దేశద్రోహులబట్టి ధీరత్వముల ద్రుంచు
పాలకుడీవుండ భయమ దేమి?
అన్యాయులను బట్టి నణగద్రొక్కుచునుండు
నధిపుడవీవుండ నడలు లేమి?
గజదొంగలను బట్టి కఠినత్వమున ద్రొక్కు
పతివినీవుండంగ భయమ దేమి?
గీ॥ సత్యపాలన జేయుచు జనుల నేలు
దానశీలుడవీవుండ దగవు లేమి?
కలువు సామ్రాజ్యమందున గాన జేయు
శోబురాజేంద్ర సుజనపయోజచంద్ర॥

ధర్మస్వరూపులగు దేవరవారు సత్యపాలన జేయుచుండ ప్రజలకు నేకొరంతగల్గు?

శోబు — (ఆలకించి) మంత్రివర్యా! ఆయార్తనాదంబెవరిది?

గొల్ల —(పసుగత్తి) త్రిభంగివృత్తము.

గేయంఫరజు రాగం - ఏకతాళము.

మనవిని వినుమిదె కనికరమునమము
    మునుకొనియేలెడివారా నయశీలాదాన సుధీర
మనపొలమున పులులరిమెకములునిల
    తనియగనీనినయట్టుల్ గనుపట్టెగ్ గొఱియలమెక్కెగ్
కనిమనగొఱియలగతియు వివరము
    లనుపనివానినిదెల్పెగ్ యిదెవస్త్రీగ్ ప్రోవుమువేగగ్
మనుపుము పసుపములొలుకకమదిని
    తనువుంగావగదయ్యా వినుమయ్యా యీకథనయ్యా॥

ఓరాజేంద్రా ! ఈపాపమేమో దోచలేదు. మన యరణ్యమంతయు బుడమి యీవిధమ్ముల భయంకరమైనపులులు మెకములు చెలరేగి నిమిషమాత్రంబున మనగొఱ్ఱెమందల మ్రింగివైచినవి. ఎట్టకేలకు దప్పించుకుంటిని. ఓ దేవుడో! ఇట్టి భయంకర విపత్తుల నాజీవితమునజూచి యెరగను విని యెరుగను. అబ్బబ్బో ఎన్ని వ్యాఘ్రములు! ఎన్ని మెకములు! ఎంతయార్భాటములు? ఓనాయనో నా గుండెలు పగిలిపోవుచున్నవి.

గీ॥ రాజరాజేంద్ర యీపాపరట్టులేమొ
    దుంపద్రెంచెనుమందల దుష్టవ్యాఘ్ర
    మెకములాదిగ చెలరేగి మెసలకుండ
    నార్యసన్మాన జూదవంశాభిధాన॥

జోబు —సేవకా భయపడకుము. ఇచ్చినవారు పుచ్చుకొనునపుడు చింతించుట సమంజసముగాదు.

గీ॥ అడవి జెలరేగి మిమ్ముల నడలజేసి
    గొఱియమందల మ్రింగిన క్రూరపులులు
    మెకములన్నియు సర్వేశు మేధావిధాన
    నుద్భవించెను చింతింప వద్దునుమ్మి॥

జీతగాడు—(పరుగెత్తి గుండెలు బాదుకొనుచు) ఓదొరో! ఓదొరో! యింకేమున్నది.

సీ॥ పెండారులేతెంచి భీకరంబుగ బెంచి
కమతగాండ్లను జంపి కదలినారు
ఖరసమూహంబును గాంచి విజృంభించి
గుంపుపై గుంపును గూర్చినారు
అశ్వతండంబుల నందరు బైనెక్కి
హింసమై క్రొవ్వు సాగినారు
వృషభసమూహంబు విరిచి చావగమొత్తి
దుష్టులై పాపమూటలు దోచినారు
గీ॥ ఏమిచెప్పుదు కటకటనిట్టి క్రూర
మైనదొంగలు వసుమతియందు కనుల
జూచియెరుగము యీకాలమొదటనైన
సూరి జనవినుత శ్రీజోబుదాతృ చరిత॥

నాయనా! ఇంకేమున్నది. మనజీతగాండ్లందరు పెండారులచేజిక్కి మృతులైరి. హతశేషుండనే నొక్కడనే భవదీయ సన్నిధికేతెంచితిని. దేవరా! అపరిమితముగా ... ఘోరకృత్యంబులు దలంప నాగుండె యవియుచున్నది.

జోబు—సేవకా భయపడకుము. సర్వశక్తిగల సర్వేశ్వరుడు యీ సామ్రాజ్యము వారి యనంతశక్తిమహిమచే నింతకాలము యభివృద్ధికి దెచ్చిరి. ఇప్పుడు శ్రీవారి చిత్తమీలాగు బరిణమింప మనమేమిచేయగలము.

కమతగాడు—(పరుగెత్తి) ఓదేవరా! ఇంకేమున్నది యింకేమున్నది. ఉత్తరాదిక్రోవదోపరులు దినీలువ మాపైబడిరి. మేమందర మతిసాహసముతో పోరితిమిగాని వారిధాటికి వెఱచితిమి. అంతట మనకమతగాండ్ల నందరిని తమకత్తులచే నఱకి యమసదనమున కనిపిరి. మన ఒంటెలమందల నిర్భయముగ దోలుకొనిపోయిరి. నేనొక్కనిని

మాత్రము దైవానుగ్రహమున నా చోరులహింసనుండి దప్పించుకొని గలిగితిని. ఓదేవుడా! ఆరూపము లెంతవికరములు. ఎంతవికారములు పగవానికైనా యట్టిరూపసందర్శనములు వద్దునాయనా, పిశాచుల కును యాచోరులరూపములకు నింతేనియు వ్యత్యాసముగన్పింపదు. నాగుండెలు పగిలిపోయినవి. ఇక బ్రతుకను. నా దాసానుతాపము గాపాడుము తండ్రీ.

సేవకుడు—(పరువెత్తి) ఓనాయనా యింకేమున్నదిం

సీ॥ మీపెద్దపుత్రుండు మీకుగల్గిననాట

పండుగ జరిగెను బ్రాభవముగ

భోజనశాలలో భుజియించువేళన

సుడిగాలి విసవిస జుట్టుకొనియె

గృహము గడగడవణకి పిమ్మటపైన గూలెంగ

మీపుత్రులందరు మృతులునైరి

పరిచారజనులంత మరణమొందిరినేడు

వంటగృహంబున నంట బ్రతుక

గీ॥ గలిగినాడను యీవార్త గడగిమీకు

దెలుపగలిగితి సిపాయముకు హేతు

వొకటి గన్పడదాయెను యుర్వియందు

పుడమిపరిపాల జాదయు పుణ్యశీల.

ఇంతకంటె నింకేమి చెప్పుదును నాయనా (యని వణుకును.)

జోబు— జోబు—కీర్తన.

దేవదేవ కోపమేటికె - యీదీనుపైన - దేవదేవ కోపమేటికె ॥దేవ॥

దేవదేవ కోపమేల - దీనజనుని బ్రోవవేల

భావమందునిన్నుగోరి - ప్రణమిల్లితి నీకృపకును - పాత్రుడను

గానుమిక ॥దేవ॥

2. శరణుగోర మరువనేటికె - యీభక్తనరుని - పరుసగాదలంపనేటికె

కరుణొకింత లేకసుతుల - మరణమొందజేయనేల

శిరుల్బరుంచి హారులనెంచి - దురితము లొడిగట్టితిరి
తరుణము ననుజూడుము దయ ॥దేవ॥

హా దైవమా! ఇంకేమున్నది. నాకుగలిగిన సకలైశ్వర్యముల జేకొనుటయేగాక నాసంతానమునంతను నాచుకొంటిరి. తల్లిగర్భము నుంచి యెట్లువచ్చితినో యాగతి నేటికి ప్రాప్తించె భవదీయ యాధారంబు నాపై దొలిగినప్పుడు నేనేమిచేయగలను తండ్రి. ఇందు విషయములో నేనేమియు మొరవశటలేదు, కాని,

సీ॥ సతతము దానంబు సల్పి యాజగమందు
పేరునొందితినీదు కారణమున
నీతిమంతుడనంచు నిజప్రజలు కొనియాడ
ఘనతగాంచితినీదు కారణమున
పరివారలెల్ల వేసారక భూషింప
ధీరుండనైతి నీ కారణమున
భవదీయ భక్తిచే పరగ యాగము జేసి
కీర్తినొందితి నీదుకారణమున
గీ॥ నంతకాలము ప్రేమతో నాదరించి
యిప్పుడీరీతి చేయుట కేమికతము
భక్తజనభూష శ్రీజూద వంశపోష
పరమసర్వేశ మానవపాపనాశ॥

తోదక వృత్తము.
కాఫీరాగము - చతురశ్రగతి.

వినుతులుగొనుమా - వినయుని గనుమా
తనయునిపై నింతటి చలమగునా
కనలితిసదిగో - కపటముదగునా!
మనవిని విని నా మరణముగనుమా.

అయినను మీచిత్తము నాపై నెఱవేరుగాక. నాడు దిగంబరుడనై భూలోకమున కేతెంచితిని. తిరిగి యిప్పుడు దిగంబరుడనైతిని. ఇందులో యాశ్చర్యమేమున్నది తండ్రి.

(అని నమస్కరించును)

సైతాను—ఆహా! ఏమీ జోబుని మనోనిశ్చయము? ఈమహాను భావుని సహనశక్తి నేమని పొగడగలను? ఆతని సత్యనిరూఢత నేమని శ్లాఘించగలను? నాచేగలిగిన కష్టములకు నాతడు రవ్వంత యైన చలించినవాడు కాడు. నాపంతము నెగ్గునటుల కలలోనివార (నిదానించి) ఇందుకుదగిన విధాన మాలోచింపవలయును. (నిదానించి) భేషు. దివ్యతరమైన యాలోచన నామనస్సు కవగాహనమైనది. తత్క్షణం సర్వేశ్వరు సన్నిధానమున కరిగి ప్రణమిల్లి జోబుని శరీరమునకు హాని దెచ్చిపెట్టెదను. అప్పుడైనను దేవుని దూషింపడా? నాపంతము నెగ్గింపడా! ఈపర్యాయము నేనే జయింపగలను?

(అని నిష్క్రమించును)

గద్య॥ ఇది శ్రీ జేసునాధస్వామి వరప్రసాద లబ్ధ కవితా విచిత్ర
గంజి యిన్నారెడ్డి పుత్ర శౌలశౌరిరెడ్డి నామధేయ
ప్రణీతంబైన శ్రీజోబుని విజయవిలాసనాటకమున
తృతీయాంకము
సంపూర్ణము.

శ్రీ

# జోబుని విజయవిలాస నాటకము

## చతుర్థాంకము

(ప్రాంతము పరలోకము.)

సర్వేశ్వరుడు మిఖయేలు, గాబ్రియేలు, సన్మనస్కులు.

సన్మనస్కుల కీర్తన.

1 పరమసర్వేశ్వరా - భక్తహృదయేశ్వరా
దురితము లణచెడు - పరమేశ బ్రోవవే॥ పర॥

2 పాపులపాలిటి - పరమకృపాళో
దాపక జోబుని - తాపము బాపవె॥ పర॥

3 భువనపరిపాలక - పుణ్యచారిత్రకా
సవినయ భక్తు నీ - సమయము గావవే॥ పర॥

మిఖయేలు—యేలినవారా! సైతానుని క్రూరకృత్యంబుల నవలోకించితిరా? ఇచ్చట మీయాజ్ఞగైకొని హూజుమండలమున బ్రవేశించి నీతివిశారదుడైన జోబుని సకలైశ్వర్యముల నాశనము గావించుటయు గాక నతని సంతానమునంతయు సంహారించెను. జోబుని చింతాసాగరమున ముంచివైచెను.

గీ॥ ఆపిశాచి తాను యాత్మబంధుండైన
జోబురాష్ట్రమందు జొచ్చి యతని

పుత్రపుత్రికాది పుణ్యులందరి జంపి
సర్వనాశనంబు సలిపె దేవ॥
అయినను జోబుని మనస్సు చలించినదికాదు.

గాబ్రియేలు—యేలినవారా!

గీ॥ అట్టివాని మీరు నాదరింపకపోక
ఆపిశాచి కివ్వనగునె చూడ
కల్పభూరుహంబు గడగి బొగ్గులకొనగు
సామ్యమయ్యెనయ్య జగతియందు.

అయ్యరో! పరమభక్తుండైన జోబుండు దుష్టమతియైన సైతానునిహస్తగతుండై పడరానిపాట్లు పడుచున్నవాడు. తావక మహిమా ప్రభావమును పొగడుచున్నవాడు.

సర్వేశ్వరుడు—
ఆ॥ వె॥ దూతలార జోబుదొరను బోలినవారు
గలడె పుడమియందు గనసేయ
నతడు స్వర్గపురము నందుటయేగాక
శ్వేతకీర్తిగాంచు క్షితినిమందు.

సైతాను—ప్రవేశించుట.

సర్వేశ్వరుడు—సైతానుడా! నీవెప్పుడేతెంచితివి?

సైతాను—దేవరవారా! భవదీయ సందర్శన కుతూహలంబున పరుగు పరుగున వచ్చుచున్నాను.

సర్వే—సైతానుడా! భూలోకమంతయు సంచారము జేసితివా? అందలి విశేషములెవ్వి?

సైతాను—దేవరవారా! ప్రపంచమన్నిదిశల సంచారము జేసితిని. నాకేమియు విశేషములు కన్పింపలేదు.

సర్వేశ్వరుడు —

ఉ॥ చూచితివా? సుధీరుడగు జోబుని న్యాయవిమర్శనంబులన్
జూచితివా? మనోదృఢము సొంపుదొరంగెడు యాత్మశుద్ధియున్
జూచితివా? వివేకమును చోద్యతదీరిన దానధర్మముల్
జూచితివా? సబంధువుల శూరతపూరని భక్తిశ్రద్ధలన్.

సైతాను— దేవరవారా! మీరానవధరించిన విషయము లన్నియు బరీక్షించితిని. నాశక్తిసంపదయు నతనికి ధారవోసి శోధించితిని గాని యింత వరకు లోబడియుండలేదు. అతనియొద్ద యింకొకవిశేషమున్నందున నిర్వహింపగలిగెను. లేనిచో యింతవరకే దాసోహమనిపించియుండుదురు. అందువిషయమై తమతో మనవిజేసుకొనుటకై మీయాస్థానమున కరుదెంచితిని.

సర్వే— సైతానుడా సందియమేటికి? యతనియొద్దనున్న విశేషములెవ్వియో నెరింగించుము.

సైతానుడు—

గీ॥ ఆయురారోగ్య సంపదయందు యతని
నేమికొరతయు లేదు సీనామజపము
చేయుచున్నాడు కాన నా చెనటి దేహ
మివ్వగోరితి స్త్రీప్రొద్దు నెంచిచూడ.

ఇంతమాత్రము తమరి కృపారసము నాపై నుంచితిరేని యాజోబుని భక్తిశ్రద్ధలన్నియు మీకు నేడే జూపింపగలను. ఇంతకంటె వేరే మియు మిమ్ము మనవిజేయ సాహసింపను.

మిఖయేలు— తన్వీన్వ్రత్తము - హిందూస్థాని కాఫి - ఆదితాళము.

చాలునుపోరా పలుకులు జడుడా - సాధుడు జోబుడు సరసుడు
జూడన్॥ చా॥
పోలెను నీచే ఖలుడ యతడుబల్ - గ్రనుకై-ను దేహము దిగులును
జెందెన్॥ చా॥

చతుర్ధాంకము

(౫)

జేల విచారా కసువసిచవరా-(పేయుచులాటి [illegible]
బొలున నీకేతులువ పనులు బా-పోకు నిచ్చల [illegible]

ఓరి దుర్మార్గుడా! ఇంకను నీకసిదీర లేదుగా? ఇదివరకే పరమభక్తు నిర్భంగము చేసితివి. పైగా యాతని దేహమునకు హానిరప్పింప గోరు చున్నావా? ఛీఛీ నోరుమూయుము. నీకుసిగ్గిలలేదుగా చండాలుడా!

గాబ్రి—సర్వేశ్వరా!

మ॥ అపరాధంబొనరించెనా? పరులకుఁ యాపావనాత్ముండు యీ
యపవాదిఁ జొరనిచ్చెనా? సకలసంపాద్యంబు బోగొట్టినఁ
యపకారంబుల జేసెనా? మిగుల నాయాసంబు జేకూడినఁ
ఉపకారంబుల జేయసాగె ప్రజకుఁ యోదార్చి నేకాలముఁ.

కావున దేవరవారు యాజోబునియందు కనికరించి సైతానుని ప్రార్థనమంగీకరింపక యాదరింపవలెనని ప్రార్థించుచున్నాను.

మిఖాయేలు— కీర్తన.

1 అకటా! సర్వేశ్వరా! యాజోబువరునిఁ
సకటాక్షమున బ్రోచు సమయా మేతెంచె॥ అకట॥
2 సంతానమంతయు సమసిపోయినను
వింతైన మీసేవవిడిపింపడయ్యె॥ అకట॥
3 సకలైశ్వర్యములెల్ల - చనిదూరమైనఁ
ప్రకటించెమీకీర్తి ప్రస్తుతింపుచును॥ అకట॥

దేవరవారా! ఈ సైతానుని మూలమున పరమభక్త శిరోమణి యైన జోబునికెంతయాపద సంభవించెనో యోచింపుము. ఈ పంద యీ పండ యీ దుర్మార్గుడింకను, కసిపోక యతని కాయంబున గాయంబులు గావింపనెంచి మీయాజ్ఞను ప్రార్థించుచున్నాడు. ఇంక నైన యాపుణ్యపురుషునిపై భవదీయ కృపారసమునుజిమ్మి రక్షించు టకై మనవిజేయుచున్నాను.

సర్వేశ్వరుడు— సన్మనస్కులారా ! యాతని యాశ్రితమును దీర్చుటకై నామనసానందము నొందుచున్నదియది. జోబుని శరీరమునకు హాని సంభవించునేగాని ప్రాణంబున కణుమాత్రము నాపదగలుగనేరదు. కావున యతని దేహంబుపై నాజ్ఞనిచ్చుటయేడ క్రమపద్ధతి. సైతానా నాథ క్షుండైన జోబుని దేహంబుపై నీకధికారమిచ్చితిని. అతని నీయిష్టప్రకారము హింసింపుము. అతనిప్రాణంబుపై నీకావంతయు నధికారము నిచ్చియుండలేదు. జాగ్రత.

సైతాను— దేవరవారా ! నేను పరమానందము నొందితిని. సన్మనస్కులారా ! ఇక జూడుము నాదెబ్బ. కికికికికికి (అనివెళ్లుట)

సన్మనస్కులు.

జయము సర్వేశ్వరా - జగమున కాధార
జయము సత్ప్రభా - మనయసుభూష
జయము దుర్జనశిక్ష - జయము సజ్జనరక్ష
జయము సత్యపాల - జయవిశాల॥

---

(పెంటదిబ్బమీద బొబ్బలవ్యాధితో జోబునిప్రవేశము)

రెండవరంగము

సీ॥ ఆపాదమస్తక మంతట చెలరేగి
వర్ణింపజాలని వ్రణములయ్యె
అర్ధాంగినను రోసి యాదరించుట మానె
మంత్రులు రోసియు మానుకైరి
ఉపచారముల జేయు నువిదలు రోసిరి
పరిచారకులురోసి పరుగులిడిరి
బంధువులేమిసిరి ప్రజలంత రోసిరి
యాదరించెడివారు యదరిజనిరి

గీ॥ ఒంటగాడను నేను యీపెంటదిబ్బ
మందిరంబుగ నెంచి యానంద మొంది
నాడ దేవుని మహిమఁగొనియాడ
పౌరవరులార జూదయవంశులార॥

దైవచిత్తమిట్లాగు బరిణమించినది నేనేమిసేయఁగలను? ఈ వ్రణ
బాధ నెట్లుసహింపఁగలను ? ఎవరిమూలమున యీ దుష్టవ్యాధి
సంభవించినదో వారివల్ల సాధ్యము కావలసినదేకాని తదితరభిషగ్వ్రం
డలి కలవిగాదు.

అకటా యీ వ్రణములు కుదురు సదుపాయమున్నా దురద
నణుఁగు వివేచనయు నాకంత జూపట్టినదిగాదు. యీ పెంకులు అరిగి
పోవుచున్నవిగాని చీముకారుట మానినదిగాదు. శునకములు నాపా
లిట వైద్యములై నాచీమును నాకిశుద్ధిచేయుచున్నవి.

సీ॥ ఉరుతరంబైన యీ పూసుమండలమేలి
భూపతియన పేరు నొందెనెవరు
తనయశశ్చంద్రికల్ దవిలె దిక్కులయందు
ధర్మవ్రతంబున దనరెనెవరు ?
అణుమాత్రమైన బొంకనుమాటనెరుఁగక
సత్యంబునిలిపిన సరసుడెవరు ?
పరమాత్మననుదినము ప్రస్తుతింపుచుజాల
ప్రజలకు మాత్రుకై ప్రబలెనెవరు ?

గీ॥ ఎల్లజనులను సమదృష్టి నేలెనెవరు ?
ప్రజలస్తోత్రంబులందిన ప్రభువునెవరు ?
యట్టి జోబునికీవ్యాధి నంటెనకట
విబుధవరులార ! జూదయవీరులార॥

అయ్యయ్యో ! నాస్థితినిదలంచిన నాగుండియ లవియుచున్నవి.
నాకడుపు మండిపోవుచున్నది. ఈ వ్యాధిని బరిహరించుకొనుమార్గ

సర్వేశ్వరుడు —

ఉ॥ చూచితివా? సుధీరుడగు జోబుని న్యాయవిమర్శనంబులన్
జూచితివా? మనోదృఢము సొంపుదొరంగెడు యాత్మశుద్ధియున్
జూచితివా? వివేకమును చోద్యతదీరిన దానధర్మముల్
జూచితివా? సబంధువుల శూరతమూరని భక్తిశ్రద్ధలన్.

సైతాను — దేవరవారా! మీరవధరించిన విషయము లన్నియు బరీక్షించితిని. నాశక్తిసంశయము నతనికి ధారవోసి శోధించితిని గాని యింత వరకు లోబడియుండలేదు. అతనియొద్ద యింకొకవిశేషమున్నందున నిర్వహింపగలిగెను. లేనిచో యింతవరకే దాసోహమనిపించియుండురు. అందువిషయమై తమతో మనవిజేసుకొనుటకై మీయాస్థానమున కరుదెంచితిని.

సర్వే — సైతానుడా సంశయమేటికి? యతనియొద్దనున్న విశేషములెవ్వియో నెరింగించుము.

సైతానుడు —

గీ॥ ఆయురారోగ్య సంపదయందు యతని
నేమికొరతయు లేదు నీనామజపము
చేయుచున్నాడు కాన నాచెనటి దేహ
మివ్వగోరితి నీశ్రద్ధ నెంచిచూడ.

ఇంతమాత్రము తమరి కృపారసము నాపైనుంచితిరేని యాజోబుని భక్తిశ్రద్ధలన్నియు మీకు నేడేజూపింపగలను. ఇంతకంటె వేరే మియు మిమ్ము మనవిజేయ సాహసింపను.

మిఖయేలు — తన్వ్యావృత్తము - హిందూస్థానికాఫి - ఆదితాళము.
చాలునుపోరా పలుకీలు జడుడా - సాధుడు జోబుడు సరసుడు
జూడన్॥ చా॥
సోలెను నీచే ఖలుడ యతడుబల్ - గ్రసుకెక్కెను దేహము దిగులును
జెందెన్॥ చా॥

జేల విచారా కడువడిచన రా-ప్రేమనుజూపర సుజనునిగావగ॥ చా॥
బోలున నీకీతులువ పనులు వా-సోకు నిచ్చుట కులుకునడంగుగ ॥చా॥

ఓరి దుర్మార్గుడా! ఇంకను నీకసిదీరలేదుగా? ఇదివరకే పరమభక్తు నిభంగము చేసితివి. పైగా యాతని దేహమునకు హానిరప్పింప గోరు చున్నావా? ఛీఛీ నోరుమూయుము. నీకుసిగ్గేలేదుగా చండాలుడా?

గాబ్రి—సర్వేశ్వరా!

మ॥ అపరాధంబొనరించెనా? పరులకుగ యాపావనాత్ముండు యా
యపవాదిగ జోరనిచ్చెనా? సకలసంపాద్యంబు జొగొట్టెనగ
యుపకారంబుల జేసెనా? మిగుల నాయాసంబు జేకూడినగ
ఉపకారంబుల జేయుసాగె ప్రజలగ యోదార్చి నేకాలముగ.

కావున దేవరవారు యాజోబునియందు కనికరించి సైతానుని ప్రార్థనమంగీకరింపక యాదరింపవలెనని ప్రార్థించుచున్నాను.

మిఖయేలు— కీర్తన.

1 అకటా! సర్వేశ్వరా! యాజోబువరునిగ
సకటాక్షమున బ్రోచు సమయామే తెంచె॥ అకట॥
2 సంతానమంతయు సమసిపోయినను
వింతైన మీసేవవిడిపింపడయ్యె॥ అకట॥
3 సకలైశ్వర్యములెల్ల - చనిదూరమైనగ
ప్రకటించెమీకీర్తి బ్రస్తుతింపుచును॥ అకట॥

దేవరవారా! ఈ సైతానుని మూలమున పరమభక్త శిరోమణి యైన జోబునికెంతయాపద సంభవించెనో యోచింపుము. ఈ పంద యీ మంద యీ దుర్మార్గుడింకను, కసిపోక యతని కాయంబుగ గాయంబులు గావింపనెంచి మీయాజ్ఞను ప్రార్థించుచున్నాడు. ఇంక నైన యాపుణ్యపురుషునిపై భవదీయ కృపారసమునుజిమ్మి రక్షించు టకై మనవి జేయుచున్నాను.

సర్వేశ్వరుడు— సన్మనస్కులారా ! యీతని యీప్సితమును దీర్చుటకై నామనసానందము నొందుచున్నదియది. జోబుని శరీరమునకు హాని సంభవించునేగాని ప్రాణంబున కణుమాత్రము నాపదగలుగనేరదు. కావున యతనిదేహంబుపై నాజ్ఞనిచ్చుటయేఉత్తమపద్ధతి. సైతానా నాభక్తుండైన జోబునిదేహంబుపై నీకధికారమిచ్చితిని. అతని నీయిష్టప్రకారము హింసింపుము. అతనిప్రాణంబుపై నీకావంతయు నధికారము నిచ్చియుండలేదు. జాగ్రత.

సైతాను— దేవరవారా ! నేడు పరమానందము నొందితిని. సన్మనస్కులారా ! ఇకజూడుము నాదెబ్బ. రేరేరేరేరేరే (అనివెళ్లుట)

సన్మనస్కులు.

జయముసర్వేశ్వరా - జగమునకాధార
జయము సత్యభా - మనయసుభూష
జయము దుర్జనశిక్ష - జయముసజ్జనరక్ష
జయము సత్యపాల - జయవిశాల॥

---

(పెంటదిబ్బమీద బొబ్బలవ్యాధితో జోబునిప్రవేశము)

రెండవరంగము

సీ॥ ఆపాదమస్తక మంతటచెలరేగి
వర్ణింపజాలని వ్రణములయ్యె
అర్ధాంగిననురోసి యాదరించుటమానె
మంత్రులు రోసియు మానుకైరి
ఉపచారములజేయు నువిదలురోసిరి
పరిచారకులురోసి పరుగులిడిరి
బంధువులీమిసిరి ప్రజలంతరోసిరి
యాదరించెడివారు యదరిజనిరి

గీ॥ ఒంటరగాడను నేను యీ పెంటదిబ్బ
మందిరంబుగ నెంచి యానంద మొంది
నాడ దేవుని మహిమ గొనియాడ
పౌరవరులార జూదయవంశులార॥

దైవచిత్తమీలాగు బరిణమించినది నేనేమిసేయగలను? ఈ వ్రణబాధ నెట్లు సహింపగలను? ఎవరిమూలమున యీ దుష్టవ్యాధి సంభవించినదో వారివల్ల సాధ్యము కావలసినదేకాని తదితరభిషగ్మండలి కలవిగాదు.

అకటా యీ వ్రణములు కుదురు సదుపాయమున్నూ దురదవలుగు వివేచనయూ నాకంత జూపట్టినదిగాదు. యీ పెంకులు అరిగిపోవుచున్నవిగాని చీము కారుట మానినదిగాదు. శునకములు నాపాలిట దైవములై నాచీమును నాకిశుద్ధి చేయుచున్నవి.

సీ॥ ఉరుతరంబైన యీ హూసుమండలమేలి
భూపతియన పేరు నొందెనెవరు
తనయశశ్చంద్రికల్ దవిలి దిక్కులయందు
ధర్మవ్రతంబున దనరెనెవరు?
అణుమాత్రమైన బొంకను మాట నెరుగక
సత్యంబునిలిపిన సరసుడెవరు?
పరమాత్మననుదినము ప్రస్తుతింపుచుజాల
ప్రజలకు మాత్రుకై ప్రబలెనెవరు?

గీ॥ ఎల్లజనులను సమదృష్టి నేలెనెవరు?
ప్రజలస్తోత్రంబులందిన ప్రభువునెవరు?
యట్టి జోబునికీవ్యాధి నంటెనకట
విబుధవరులార! జూదయవీరులార॥

అయ్యయ్యో! నాస్థితినిదలంచిన నాగుండియ లవియుచున్నవి. నాకడుపు మండిపోవుచున్నది. ఈ వ్యాధిని బరిహరించుకొనుమార్గ

ముగన్నింపలేదు. నన్ను సృజించి యష్టైశ్వర్యములొసగి యుత్తరించు కొనిన యాసర్వేశ్వరుని కలవిగావలసినదేగాని తదితరుల శక్యంబు గాదు. నాకు వారియందు పరిపూర్ణ విశ్వాసమున్నది. వారినే ప్రార్థించెద. యేలినవారా!

శా॥ పాపాత్ముండను దుష్టబుద్ధుడను నాపాపంబులెక్కింపకే
కాపాడకదగనా ? దురాగతుడనా ? కారుణ్యదూరుండనా?
నీపాదంబులనమ్మి భక్తియుతముల్ నీసేవనేజేయుగా
నీప్రజ్ఞాదులు నావయిల్ బనుపగా నేనెట్లు భాషించెదన్॥

సర్వేశ్వరా ! నీకృపారసమేమయ్యె ? నీభక్తుడనైన నన్నేల యాదరింపవు ? ఇంతకాల ముపేక్షజేయుటచే నాదేహము కుళ్ళికంపు విజృంభించె, దురద యఘోరకష్టము నన్ను హింసించుచున్నది. ఇంకట నైన రక్షింపగూడదా ? ... లెన్నియొందరనో రక్షించితివిగదా?

సీ॥ చెఱసాలలోపల మొరబెట్టరక్షింప
జోసేపునీకేమి సొమ్ములిచ్చె ?
చేపగర్భములోన జేరిన జోనాను
రక్షింపనీకేమి రాజ్యమిచ్చె ?
అగ్నిగుండములోన నాదరింపగ మెచ్చి
దానియేలునీకేమి ధర్మమిచ్చె
క్రూరులచేజిక్కి గొనియాడ ప్రాణంగ
అలసుజానమ్మ యేయరుణమిచ్చె
గీ. కనులుపోవగ తోబ్యుని కారుణించి
మనిపినందుకు నీకేమి మాన్యమిచ్చె ?
అట్టినుగుణుండ నేగాన వరసిజాడ
సకల భువనైకస్తుతిపాత్ర చారునేత్ర॥

ఓ దైవమా ! నిన్నునమ్మి నీయందు విశ్వాసమునిల్పి నిన్ను ప్రార్థించిన ప్రతిభక్తుని రక్షించితివిగదా ? నామనవి మాచెవికేల

నెక్కడు ? నామొర లేల నాలింపవు ? పరిహరింపగూడని పాదిత్యము నేనేమి యొనర్చితిని? ఒకవేళ నేనెరుగక జేసియున్న మన్నింపగూడదా ? నన్ను రక్షింపరాదా ? తండ్రీ యీ వ్రణబాధ లెట్లు సహింపగలను ?

కీర్తన.

ఎచటదాగి యున్నావో - యిభ్రజయేలు దైవమా॥ యెచట॥
అచలమెల్ల నీమహిమ - లల్లుకొనివల్లవింప॥ నెచట॥
1 అందుయిందనిసందియములు - నెందు లేక నిండియుండె
సుందరాసర్వేశ నిన్నె - డెందమలర నమ్మియుంటి॥ నెచట॥
2 ఎంత వేడుకున్నను తా - సింతయైనా కరుణ లేదా
పంతమేలా శిష్యజనుని - పాలనంబు చేయ లేక॥ నెచట॥

సర్వేశ్వరా ! సహింపరాని యీవ్రణబాధలచే కుంగియున్న నన్నేల వీక్షింపరు? నామొర లేల నాలింపరు? మీదృష్టి నెటుపాఱజేసితిరి? అనుదినమునంత సేవ కాని కరములతో నూడిగములు గైకొను నన్నీస్థితికి దెచ్చితిరిగదా! ఇంకను తావక హృదయమున దయారసము జనింపలేదా ?

రాణి—(ప్రవేశించి తనలో) అయ్యయ్యో ! ఇది యేమిపాపము. ఈ మూఢుని కెంతబోధించినను క్రూరుండైన భగవంతుని దూషింపకపోవడమేగాక భూషించుచున్నారుగదా? (సమీపించి) ప్రాణనాయకా! నాప్రార్థన మీకు కర్ణకఠోరముగా బరిణమించుచున్నదా? నాహితోపదేశము మీకు విషతుల్యమయ్యెనా?

సీ॥ మనపుత్రిపుత్రుల మరిమ్రింగియున్నట్టి
పరమాత్మున్స్మరణంబు మరువవేల?
వృషభజాతులనెల్ల విరిచిజంపినయట్టి
సర్వేశుపై భక్తి నమపవేల?

ఉష్ట్రమందలనెల్ల నుర్విపై త్రోలిన
భగవంతుపై భక్తి బనుపవేల?
అశ్వసమూహంబు నడవిజేర్చినయట్టి
దైవవిశ్వాసంబు దరుమవేల?

గీ॥ సకలసంపదలన్నియు సమసిపోయె
నిడుమలన్నియు నినుగూడె నిటులజేసి
నిలచియున్నట్టిదేవుని నీవుమెచ్చి
బాగడచిత్రంబు మానుము పుణ్యశీల॥

ఇంకనైనా బుద్ధిదెచ్చుకొనుము. భగవంతుని నామస్మరణమానుము. నీకు సంపూర్ణాయురారోగ్యము గలుగగలదు. లేనిచో నీవు బ్రతుకుట దుర్లభము. అబ్బా! యీకంపుకు నేభరింపజాల.

జోబు—జీవితేశ్వరి! ఇట్టి దేవదూషణములాడుటకు నీనోరెట్లాడుచున్నది. నీకీ సాహసమెవరిచ్చిరి? సైతాను నీకుబోధించెనా ? నామాట వినుము.

సీ॥ తల్లిగర్భమునుంచి తరలివచ్చినవేళ
దెచ్చితిమా యొక్క తెల్లగవ్వ
శిశువులమైయుండి చెరలాడునప్పుడు
పొందితిమాయింత భూరియశము
బాల్యప్రాయమునందు బలగమంతటజేరి
కూర్చితిమాబహుళ కోట్లధనము
యౌవనమందున స్వంతమైనట్టి శక్తిలో
గాంచితిమాసుతుల గణనజేయ

గీ॥ నన్ని సౌభాగ్య తతులెల్ల నవనిసృష్టి
జేసినిలిపిన పరమాత్మ శేషకరుణ
వలనగలిగెను యిప్పుడు వాంఛదీరి
దీసికొనియెదుతప్పేమి ? తెలుపజూడ॥

ఇందుకై మనము చింతించుట శ్రేయోదాయకముగాదు. తొల్లి హైవాను గ్రహముస సకలవిభవములు సమకూడెను. ఇప్పుడు వారిచిత్తము వలన దిరిగి తీసుకొనిరి. వారిసొమ్మువారుతీసుకుంటే మనసణుగుడేమి? మనమువచ్చినప్పుడు తెచ్చిన దేదియులేదు. పొయ్యేటప్పుడు తీసుక పొయ్యేదేదియు లేదు. కాని మనక్రియలు మనవెంటవచ్చును.

రాణి — అహా! ఏ మీాన్యాయములు? మీాపుణ్యములు పండినట్లున్నదే?

సీ॥ నీతివర్తనచేత నీవు కొనియాడంగ
పరమాత్ముడేపాటి వరములిచ్చె
పరిశుద్ధతనమందు పటిమగాంచుటచేత
భగవంతుడేపాటి పదవులిచ్చె
కనికరమున ప్రజల గాపాడగా మెచ్చి
దేవాదిదేవుడే తేజమిచ్చె
దానధర్మము జేసి ధరణిపేరొందగా
సర్వేశుడేపాటి సిరులొసంగె

గీ॥ చెప్పదలచిన తనమాట చెప్పలేడు
పాపరహితునినిన్ను గాపాడలేదు
క్రూర సర్వేశునీవిట్లు గొలువతగునె
దానగుణభూష సంపూర్ణ ధర్మభామ॥

ఓజీవితేశ్వరా! మన సకలైశ్వర్యముల నకారణముగ నాచుకొని మత్సరమున మనముద్దుసంతానము నంతమొందించిన యాభగవంతుని భూషింప నీమన సెట్లొప్పుచున్నది? భూలోకమున నీసాటి పుణ్యపురుషులెవరు? నీవర్తన మంచిదికాదందుమా! యిందరిలో నీయుత్క్రమముల బుజువుచేయుము. అట్లుగానిపక్షమున పరమాత్ముడు నీతిమాలి నీకీయన్యాయములు కలిగించెనుగదా? అందువలన మనయుల్లములు తల్లడించుచున్నవిగదా? అట్టి పరమేశ్వరుని దూషింపక భూషించుట సమంజసముగాదు.

జోబు—ప్రాణనాయకీ! నీవు కేవలము ప్రమాదము నొందుచున్నావు. నీవచనములు విశ్వాసార్హములు కావు. నాకు కర్ణకఠోరముగానున్నవి. ఇదిగో వినుము.

సీ॥ న్యాయవర్తనచేత నలరింపప్రజలను
భగవంతునకు నేమి ఫలముగలదు?
దానధర్మము జేసి ధర్మచరితుడనై తి
భగవంతునకు నేమి ఫలముగలదు!
ప్రజలు మెచ్చగ రాజ్య పాలనమొనరింప
భగవంతునకు నేమి ఫలముగలదు?
సదయహృదయుండనుచు జనులంతగొనియాడ
భగవంతునకు నేమి ఫలముగలదు?
గీ॥ తెలిసియుండియు సత్యంబు తెరువనీవు
తెలియనట్టుల భాషింప దెలివియగునె?
దైవశాపంబు వచ్చును తగదు పొమ్ము
బదులుమాటాడవలదింక పద్మగంధి.

నీవు కేవలము వివేకశూన్యురాలవై నందులకు జింతించుచున్నాము. మనమంచిక్రియవలనసర్వేశునికావంతయినను లాభముకలుగనేరదు. మనమీప్రపంచమున పుణ్యముల నపారముగ సంపాదించితిమేని పరలోకమున దగిన సంభావననొంది యానందింప గలము. అట్లు కాదేని నరకసాగరములోజేరి కలంతకాలము యాతనల నొందగలము. ఇంతమాత్రము నీకు దెలియకపోలేదు. కాని యీపుణత్రయములకు లోబడి యిట్లు భాషించుచున్నావు. కాని వేరుకాదు. ఇందుమూలమున నీకు శాపము రాగలదు. ఇక మాటలాడకు. త్వరగా నీగృహంబున కేగుము.

రాణి—ప్రాణేశ్వరా!

సీ॥ నీతిదప్పినవాని నిందింపవలెగాని
న్యాయవంతుని నిన్ను నణచుటేల?

భక్తిహీనునిబట్టి బాధింపవలెగాని
పుణ్యవంతుని నిన్ను పొడువనేలః?
దానవిరోధులను దండింపవలెగాని
దానశీలుని నిన్ను దరుముటేలః?
కొండెమాడెడివాని గూల్చుటసరిగాని
సత్యవంతుని నిన్ను జంపుటేలః?

సీ॥ దుష్టజనులను శిక్షింపదొడవుగాని
దీనుడగు నిన్ను హింసించి ధీనుడగుట
పరమశత్రుని కదియేటి బడవతనము
ఆర్యసన్మాన జూడవంశాభిధాన.

జాబు — సతీమణీ! ఎన్నిసారులు తెలియజెప్పినను నీవు గ్రహింపజాలక ప్రమాదంబు నొందుచున్నావు.

ఆ॥ వె॥ దుర్జనుండనైతె ద్రోహినై నరకంబు
జేరి కష్టములను జెందువాడ
సజ్జనుండనైతె స్వర్గరాజ్యము జేరి
ఒడయువాడ సుఖము వణతిజూడ.

రాణి — ప్రాణేశ్వరా! ఈలాటి మూర్ఖచిత్తమెట్లు సంపాదించితివి. నీకట్లు భయంకరవ్యాధిపాలొర్చిన భగవంతుని దూషింపక నింకను భూషించెద వనెదవు! నీబుద్ధి చెడెనా? ఏమి?

జాబు —

ఆ॥ వె॥ ఓసి పిచ్చిదాన యొక్కింత గొరగాని
వాదమేల యిట్టి వైరమేల?
సర్వసృష్టికర్త సర్వేశు చిత్తంబు
తెలియువశమె నీకు దెరువజాడ.

రాణి — ఛీ ఛీ నోరుమూయుము. నీ మొగము చూడరాదు. నీయిష్టప్రకారగ మాపరమాత్మని భూషించి యీ పెంటదిబ్బల నేలుకొమ్ము. (అని చుర్రున వెళ్లుట)

జోబు—

సీ॥ ఏవంకచూచినా నెటుదోచదాయెను
ఈవంకదుర్జన నికృతతోడ
యీవంకజూచితె యింతితోపోరాట
మావంకసరివారి కతిశయంబు
యావంకజూచితే యాత్మబంధులఘోష
మీవంకమిత్రులు మిణుకరివమ్ము
నావంకజూచితె నవమైన వ్రణబాధ
నీవంక కృపలేమి నిబ్బరంబు

గీ॥ గలిగియున్నట్టి నాపైన గరుణబూని
యిడుము లెడబాపి నీవుడమి కంపురవర
వడిగ బ్రోవుము నీప్రొద్దువచ్చి నన్ను
ఆ రజనపోష సుజనయానందభావ.

తండ్రీ! ఎంతకాలము ప్రార్థింతును? ఎన్ని యాపదలకు సైరింతును. ఈభయంకర వ్రణవ్యాధి నాకేల గలిగితివి? ఇంకెంత నెట్లు భరింతును? ఈదుర్వాసన కేమందును? ఈ కష్టమును నాకు గలిగించితివి గాక ఇకనైనా నోర్వగూడదా? కృపచూపగూడదా? ఈ రుధము లేమిజేసితివి? నీచర్మ మేమందును?

కీర్తన.

1 దేవ సర్వేశ్వరా దీనోపకారా
గావవె నేవేళ కరుణకుపాత్రుడ॥ దేవ॥

2 యాదుకొద యోర్వనము లేదాయెను నాకు
బాధలుబాపుము ప్రస్తుతిజేసెద॥ దేవ॥

తండ్రీ! నాభార్య యవివేకురాలై నిన్నుదూషించెను. కాని నేను నిన్ను సదాభాషించుచున్నాను. నాకతి సత్యమార్గ మలవడుట

[illegible] నాయందు [illegible] [illegible] (ప్రకా [illegible] మూర్ఛ [illegible] [illegible] [illegible])

చతుర్థాంకము సమాప్తము.

శ్రీ సర్వేశ్వరాయనమః

# శ్రీ జోబుని విజయవిలాసనాటకము

## పంచమాంకము

### సైతాను ప్రవేశము.

సైతాను—అరెరే! యీజోబుని మనోనిశ్చయ మేమనగలను? ఇటువంటి మహానుభావులు ముజ్జగంబులు గాలించినను గన్పింపరు. ఇంతకు మించిన భయంకరవ్యాధు లేమున్నవి? ఆజిల ఆదురద ఆభయంకరవ్యాధిని యతడు సహించినందుల కత్యాశ్చర్యముగ నున్నది. పరమాత్ముని సముఖమున కే మొగము బెట్టుకొని పోగలను? సత్యసంధుండైన జోబుని కెనలేని సంక్షోభ దెచ్చి పెట్టితిని నిరంతర విరోధుడైన మిఖయేలు నెదుట దలవంపు దెచ్చిపెట్టుకొంటిని. ఓ పరమ శాంతిమూర్తీ! జోబుచక్రవర్తీ! నాకు క్షమాపణము నొసగుము. అకటా! నాకేమి క్షమాపణ? ఆతడు జన్మించినదాది నెరుగనికష్టంబుల దెచ్చిపెట్టితిని. దుర్మతినై నాబుద్ధిబలమునునమ్మి అసమానభక్తుని వంచింపనెంచిన దుష్టమతిని సర్వేశ్వరునితో పంతంబువాడిన మందుని నాప్రయత్నములన్నియు నిప్పునుచూచిగరగెడు వెన్నచందంబయ్యె. ఏ మొగము బెట్టుకొని భగవంతుని సన్నిధికి పోవలెను ? ఏమిప్రత్యుత్తర మివ్వవలెను? (ఇదివిష్కంభము)

## ప్రాంతము పరలోకము.

### దేవసభ

(సర్వేశ్వరుడు సన్మనస్కులు సైతాను ప్రవేశించుట)

సర్వేశ్వరుడు—సన్మనస్కులారా! జోబుస్థితిని జూచితిరా?

సీ॥ అపవాదిజోబునియదరించి వ్రణవ్యాధి
గలిగించి హింసించి కఠినుడయ్యె
పుట్టిన దేహంబు పురుగులుద్భవమొంద
దుష్కరతరమైన దురదబుట్టె
కంపువిజృంభించె కడుదస్సె యాహార
మిచ్చువారలు లేక మిణుకసాగె
పరిచారకతతులెల్ల పారిపోవగజూచి
శునకంబు లతనికి సుఖముగూర్చె

గీ॥ నంతయపవాది మదిలోన నడలి కనలి
చింతనొందెను పంతంబు చెడెనటంచు
జోబుసత్కీర్తి నలుదశల జొచ్చెయతని
పరమభాగ్యంబు వర్ణింపవలనుపడునె॥

భక్తాగ్రేసరుండైన యాజోబుని మనోనిశ్చయమున కానందించుచున్నాను. అతనిసత్యసంధత ప్రపంచమందంతట ప్రకాశించి యాచంద్రతారార్క స్థాయిగాంచగలదు.

మిఖయేలు—ఆ॥ వె॥ దైవభక్తియందు దానధర్మమునందు
మాతృభక్తియందు మహిమలందు
సత్యమందు వేదచారిత్రములయందు
నతనుబోలువారు నవనిగలడె॥

అటువంటిమహాత్ముని దుశ్చరితుండైన సైతానుండు కావించిన దుశ్చేష్టితమ్ములైన బాధలకోర్వజాలక బరితపించుచున్నాడు. భవ

దీ [illegible] హీనహా [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible]

గా(బియేలు — [illegible]
నొసగిన సర్వేశ్వరుని [illegible]
[illegible] మావమునా?

ఆ॥ వె॥ హీను [illegible]
[illegible]
[illegible]
[illegible]

[illegible]

[illegible]

సీ॥ నిజము [illegible]
[illegible]
[illegible]
[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible] — [illegible]
[illegible] తోబుని [illegible]

[illegible] — [illegible] !

సీ॥ [illegible]
[illegible] వదిమినాను

పొరుగులు ఉలుకులుకబుద్ధి [illegible] విహరింప
[illegible]
చెడుకంపు వ్యాపింప చేసి కోరిక దీర
పరిచారకుల దూర [illegible]
కులసతినంపించి కమతుల బోధింప
జేసి యుక్తోధించి [illegible]

గీ॥ చేయనైనన్ని పనులెన్న జేసినాను
అతని [illegible] లన్నిటి [illegible] నాను
యెరయునా [illegible] న్నియు [illegible] విగాయు
[illegible]

[illegible] అనంతమైన అనవు
యందు [illegible] లేదు. [illegible]
[illegible]. అది [illegible] అతడు
[illegible] కేసి.
[illegible]

[illegible]
[illegible]

[illegible]
[illegible]
[illegible]

[illegible] నేమి ప్రయోజనము.
[illegible] నా? లేనా?

[illegible] వెన్న చందమున
[illegible]. అతనితో [illegible]
[illegible] యొద్ద.

సర్వేశ్వరు—మంచి [illegible] వెళ్ళుము. (అందరు నిష్క్రమింతురు)

## రెండవరంగము

(జోబుని ప్రవేశం)

జోబు: —

సీ॥ శ్రీసర్వలోకేశ చెడుపాపనాశన
కరుణజూపింపుము మరువకయ్య
యీపాపవ్యాధి నాకేల తెచ్చితివయ్య
చెడితిజేకొనుము నీ శిష్యునయ్య
దేహంబుపై దుర్గంధ తీరక చెలరేగ
నిట్లు శిక్షించుట నేలనయ్య
చీముపురుగులు విలవిలలాడంగ
జూచుచుండుట యేమి రోచనయ్య

గీ॥ నిన్ను మదినమ్మి నీసేవ నెఱపుచుండు
నన్ను బ్రోచెడి భారము లున్న నీవు
కరుణబూనక యుండుట కర్మ మేమి?
పరమపావన యజ్ఞాన పరిహారణ॥

అకటా! నే నెంతమందభాగ్యుడను. అనుదినమనంత సేవకానీకరముతో నూడిగములు గైకొని యష్టభోగంబుల ననుభవింపజేసిన దైవమా; తుదకీ నీచదశకు దెచ్చితివా? ఇకట నన్ను స్మరియింపకుండిన నెంత బాగుండును? జీవచ్ఛవమునై యున్న నాపై గరుణ బూనకయుండుట కేమి కారణము? ఇంకా యెంతకాలము నన్ను బరిశోధింప సంకల్పించుకొంటివి! లేకపోతే యింకా యూపేక్ష ఏల?

కీర్తన.

నన్ను బ్రోవజాలవా? నన్ను తాంగుజా దేవా॥ నన్ను॥

1 కన్నతండ్రి నిన్ను నమ్మి యున్న నన్ను జూడకున్నా
అన్యులెవరు బ్రోతురు? హానిమాన్పు మీవేళ॥ నన్ను॥

2 కరుణఁజూపింపవా? శరణార్థి నేలవా?
దురుదనణపాలేవా? దొరనోపజాలరా॥ నన్ను॥

3 మనసేనీమీద నా మనవిచేకుంటివా?
తనయరక్షింపవా? దయను ప్రార్థించితి॥ నన్ను॥

సర్వేశ్వరుడు సాక్షాత్కరించుట.

సర్వే—భక్తాగ్రేసరా! నీ మనోనిశ్చయమున కానందించుచున్నాము.

సీ॥ నీవైభవములెల్ల నిర్మూలమైనను
స్థిరముగానన్నె భూషించినావు
నీపుత్రపుత్రికల్ నిర్మూలమైనను
పాదములోనాకీర్తి బాగడినావు
నీ దేహమంత దుర్వ్యాధివిజృంభింప
దీనవైనన్ను ప్రార్థించినావు
నీభార్యదుర్బోధ నిశ్చయింపకసదా
పట్టుగావనుమహిమను పఠించినావు

గీ॥ మేలుకీడుల నొకరీతి మెలగినావు
దుష్టసైతానునినుండి దోలినావు
ఇలనునీపాటిభక్తుండు గలడెచూడ
జోబుగుణవర్య సుగుణాఢ్య శూరవర్య॥

జోబు—యేలినవారా! చిత్తగింతురుగాక.

శా॥ పాపాత్ముండను నీచమానవుని యేపాపంబు స్వచ్ఛంబుగా
నాపాదించితో దైవమా! యికను నా యన్యాయమూహింపక
కాపాడంగల నేతవీవెయని నేగాంక్షించి యెప్పొద్దు నీ
దాపుంజేరితి గావుమయ్య ధరలో దండింపకే కాలముల్॥

కావున దేవరివారి శరణుజొచ్చితిని. మీచిత్తము నాపై నుంచ
వేలయుగాక.

ఆ. వె. సకలక్రియలుసల్ప శక్తిమంతుడవనియు
భువనసృష్టిజేయ ప్రోడవనియు
నీతలంపు లెల్ల నిష్ఫలము కావనియు
దెలిసికొంటి నిపుడు దేవదేవ॥

అదియేగాక.

ఆ॥ వె॥ తొల్లి వింటినేను దృఢమైనమీచరిత
నిపుడుగంటినిన్ను యింపుగనర
పుణ్యసార్థకంబు భువిని ప్రజ్వరిల్లెనన్
గరుణజూడుమయ్య పరమపురుష.

ఇకనాకు గావలసినదేమున్నది. నాకు నీ సంతానము లందితిని. పుణ్యలోకంబును జేర్చుకొనుము.

పర్వే—భక్తాగ్రేసరా ! పుణ్యలోకమునకు నిన్నుగూర్చు కాలమింకను సంభవింపలేదు. త్వరపడకుము. నీకునాయుర్వృద్ధి గైకొనుము.

కం॥ మెచ్చితి నీ సుగుణంబులు
మెచ్చితి నీ దైవభక్తి మేదినిలోనన్
యిచ్చితి నీ సంతానము
స్వచ్ఛంబుగ సకలమైన సంపదలెల్లన్॥

సంతోషింపుము. నీదేహమునకు పరిపూర్ణ మారోగ్యముతో పాలించితిమి. నీ సంతానము నీకొసగితిమి. నీసామ్రాజ్యము సత్య పరిపాలన జేయుము.

గీ॥ కువలయంబున వర్షంబుగురియుగాక
పాడిపంటలు పుడమిపై ప్రబలుగాక
పాతివ్రత్యము స్త్రీల కలవడునుగాక
కవులు ప్రజలందు ఘనతను గాంత్రుగాక॥

శాంబు—మంగళనృత్తము (తెరవేయుట రాజభూషణములు ధరించుట)

జయము సర్వేశ్వర జగమునకాధార
జయము సత్యభాషణయవిభూష
జయము దుర్జనశిక్ష జయముసజ్జనరక్ష
జయము సత్యపాల జనవిశాల॥

అందరు—మంగళహారతి.

1 జయమంగళమనరే దేవుని జయజయధ్వనులతో గూడుకొని
న్యాయమార్గ జేసినట్టి - మహిమలైన పుణ్యాత్ములమర జేయు
తండ్రికిపుడు॥ జయ॥

2 జాడజనులను బ్రోచినయట్టి శూరునకును సర్వేశునకును బీద
వారలు వేగముగా - బాధలుమాసిపరమపదవి బడయజేయు తండ్రి
కిపుడు॥ జయ॥

గద్యము:—ఇది శ్రీజేసునాథస్వామి వరప్రసాద లబ్ధకవితావిచిత్ర రేచర్ల
గోత్ర పవిత్ర గంజాం ప్రాన్తోద్భవ (?) బాలశౌరిరెడ్డి నామధేయ
ప్రణీతంబైన శ్రీశాంబునివిజయవిలాస నాటకము సర్వము

సంపూర్ణము.